గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023
మార్చి 3-4, విశాఖపట్నం..
www.advantageap.in

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ
fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
19-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 19, పేజీలు : 10+4 వెల : 8.00

ఎడ్వాంటేజ్ ఆంధ్రప్రదేశ్
వనరులు విస్తారం..
అవకాశాలు అపారం...
మార్చి 3-4, విశాఖపట్నం..
www.advantageap.in

విశాఖపట్నంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ కు ప్రతి ఒక్కరిని సాదరంగా ఆహ్వానిస్తున్నాను.
మా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, వ్యాపార నిర్వహణ ఎంత సులభతరమో, సరళతరమో స్వయంగా వచ్చి చూడండి..
- మీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి
శ్రీ వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి



## గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్ 2023

మార్చి 3-4, విశాఖపట్నం..

www.advantageap.in

## ఎడ్వాంటేజ్ ఆంధ్రప్రదేశ్

## వనరులు విస్తారం.. అవకాశాలు అపారం...

### ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో నెంబర్ వన్ ర్యాంక్

ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్‌లో వరుసగా గత మూడేళ్లు దేశంలోనే మొదటి స్థానం.. స్టేక్ హోల్డర్స్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా నిర్వహించిన సర్వే ద్వారా ఇది సాధించడం గమనార్హం..

### రెండంకెల వృద్ధి రేటు

రాష్ట్ర స్థూల జాతీయోత్పత్తిలో 2021-22లో దేశంలోనే అత్యధికంగా 11.43 % వృద్ధిరేటు నమోదు..

### పటిష్టమైన మారిటైమ్ మౌలిక సదుపాయాలు

974 కి.మీల తీరంతో దేశంలోనే 2వ అతిపెద్ద సముద్ర తీరం గల రాష్ట్రం.. ఇప్పటికే ఉన్న 6 పోర్టులు, రాబోయే 4 పోర్టులతో ఆగ్నేయాసియాకు ముఖ ద్వారంగా మన రాష్ట్రం..

### పారిశ్రామిక అనుకూల వాతావరణం

పరిశ్రమ అనుకూల విధానాలు.. సమర్థ నాయకత్వంతో కూడిన ప్రభుత్వం.. దేశంలో రాబోతున్న 11 ఇండస్ట్రియల్ కారిడార్లలో 3 ఆంధ్రప్రదేశ్ లోనే..

### అవార్డులు

- లీడ్స్ (లాజిస్టిక్స్) అవార్డు 2022
- ఎనర్షియా (విద్యుత్) అవార్డు 2022
- పోర్టులెడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్ట్‌లో ఈటీ అవార్డు 2022

### ఇవీ మా బలాలు

- విస్తారంగా భూమి లభ్యత
- అపారమైన ఖనిజ సంపద
- పుష్కలంగా నీటి వనరులు
- నిరంతర విద్యుత్ సరఫరా
- నైపుణ్యం కలిగిన యువత
- ఆరు విమానాశ్రయాలు
- రాబోయే 4 పోర్టులతో కలిపి మొత్తం 10 పోర్టులు..



ఏరోస్పేస్ & డిఫెన్స్ | అగ్రి & ఫుడ్ ప్రాసెసింగ్ | ఆటోమోటివ్ & ఎలక్ట్రికల్ వాహనాలు | ఎలక్ట్రానిక్స్ & ఐటీ | ఆరోగ్య భద్రత & వైద్య పరికరాలు | పరిశ్రమలు & లాజిస్టిక్స్ మౌలిక వసతులు | MSME లు, స్టార్టప్‌లు & నూతన ఆవిష్కరణలు | పెట్రోలియం & పెట్రో కెమికల్స్ | ఫార్మాస్యూటికల్స్ & లైఫ్ సైన్సెస్ | పునరుత్పాదక శక్తి | విద్య & నైపుణ్యాభివృద్ధి | వస్త్రాలు & దుస్తులు | పర్యాటకం & ఆతిథ్యం

శ్రీ గుడివాడ అమర్‌నాథ్, పరిశ్రమలు, మౌలిక వసతులు, పెట్టుబడులు, వాణిజ్యం మరియు ఐటీ శాఖా మాత్యులు

జారీచేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



శనివారం నోయిడాలో హస్తకళల ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న కేంద్రమంత్రి గిరిరాజ్ సింగ్, తదితరులు

# తారక రత్న మరణం పట్ల సిఎం కెసిఆర్, మాజీ సిఎం చంద్రబాబు సంతాపం

## పాదయాత్రను నిలిపివేసిన నారా లోకేష్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి18:** ప్రముఖ నటుడు నందమూరి తారకరత్న మరణం పట్ల తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం వ్యక్తం చేశారు. వారి కుటుంబ సభ్యులకు సిఎం తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఇదిలా ఉండగా, నందమూరి తారకరత్న మృతితో టిడిపి యువనేత నారా లోకేశ్ యువగళం పాదయాత్రకు బ్రేక్ పడింది.

తారకరత్నకు నివాళులు అర్పించేందుకు లోకేశ్ ఆదివారంనాడు ఉదయం హైదరాబాద్‌కు బయలుదేరుతున్నారు. బావా అంటూ అప్యాయంగా పిలిచే ఆగొంతు ఇక నాకు వినిపించదని, నేనున్నా నంటూ నా వెంట నడిచిన ఆ అడుగులు చప్పుడు ఆగిపోయిం దన్నారు. మాజీ సిఎం నారా చంద్రబాబు నాయుడు సంతాపం తెలిపారు. నందమూరి తారకరత్న మరణ వార్త తీవ్రమైన దిగ్భ్రాంతిని బాధను కలిగించిందని పేర్కొన్నారు.

### తారకరత్న మృతి బాధాకారం: కాసాని జ్ఞానేశ్వర్

సినీ హీరో,తెలుగుదేశం పార్టీ నేత నందమూరి తారకరత్న మృతి పట్ల తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు.ఉజ్వల రాజకీయ భవిష్యత్తు ఉన్న ఆయన చిన్న వయస్సులోనే మరణించడం బాధాకరమన్నారు.

### తారకరత్న మరణం దిగ్బ్రాంతికి గురి చేసింది: అచ్చెన్నాయుడు

టిడిపి యువకెరట నందమూరి తారకరత్న ఇక లేరన్న వార్త తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని టిడిపి ఏపీ రాష్ట్ర అధ్యక్షుడు కింజారపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. తిరిగి వస్తారనుకున్న తారకరత్న తిరిగి రాని లోకాలకు వెళ్లాడన్నది నమ్మలేకపోతున్నామని పేర్కొన్నారు.

# తారకరత్న అకాల మరణం అత్యంత బాధాకరం: ఎంపి విజయసాయిరెడ్డి

**విశాఖపట్నం, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని కోరుకున్నాం. కాని విధి మరోలా తలచింది. నందమూరి తారకరత్న అకాల మరణం అత్యంత బాధాకరం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని శ్రీ వేంకటేశ్వరస్వామి వారిని ప్రార్థిస్తున్నాను. అభిమానులకు నా ప్రగాఢ సానుభూతి.

# ఆదాయ వృద్ధిలో ఎపి నం.1

≫ణంగా 8పిషింగ్ హార్బర్లు నిర్మిస్తోందన్నారు. టెస్టింగ్ ల్యాబ్‌లు కోల్డ్‌చైన్లు ఏర్పాటు చేస్తామన్నారు.ఈ విధమైన నిర్దిష్ట చర్యలు ప్రక్రియల ద్వారా ఓడరేవులు,పోర్టులపై ఆధారపడిన పరిశ్రమలను ప్రోత్సహించడం,తద్వారా ఆర్థిక పురోగతి సాధించడంతో పాటు,సువిశాల తీర ప్రాంతం ఉన్న రాష్ట్రంలో నూతన ఆర్థిక నగరాల నిర్మాణం జరిగే విధంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. దేశంలో ఆదాయ వృద్ధిలో ఏపీ ముందంజ ఉందన్నారు. 11.43శాతంగా వృద్ధి రేటు ఉందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు తమ వంతు సహకారం అందిస్తామన్నారు. ప్రపంచ వేదికపై ఏపీని నిలబెట్టడానికి మీ సహకారం మాకు అవసరమన్నారు.ఈ విషయంలో ప్రధాన మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈజ్ ఆఫ్ డూయింగ్‌లో ఏపీ వరసగా మూడేళ్ళ నుంచి నంబర్‌వన్‌గా ఉంటోందని తెలిపారు.ఏపీలో పెట్టుబడులుకు ఉన్న అనుకూల పరిస్థితులను వివరించారు.పారిశ్రామిక వేత్తలు ఇస్తున్న ఫీడ బ్యాక్ కారణంగానే తమ రాష్ట్రం ఈ ప్రగతిని సాధించిందన్నారు.రాష్ట్రంలో ఖనిజ సంపద పుష్కలరీతిలో ఉందన్నారు.48 రకాల ఖనిజాలు ఇక్కడ వున్నాయన్నారు.దేశంలో ప్రధాన నరేంద్రమోడీ 11 ఇండస్ట్రీయల్ కారిడార్‌ల ఏర్పాటుకు అనుమతినిస్తే, వాటిలో మూడు రాష్ట్రానికి రావడం శుభ పరిణామంగా తెలిపారు. పరిశ్రమలకు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి సింగిల్ డెస్క్ సిస్టమ్ ద్వారా 21 రోజుల్లోనే ఇండస్ట్రీయల్ ఫర్మిట్స్ అందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే ఆరు విమనాశ్రయాలున్నాయన్నారు.మూడు అంతర్జాతీయ స్థాయిలో ఉన్నాయన్నారు.త్వరలోనే కొన్ని అందుబాటులోకి వస్తాయని వివరించారు. ఆరు పోర్టులు ఉన్నాయన్నారు.అదనంగా మరి కొన్ని పోర్టులు అందుబాటులోకి వస్తాయన్నారు. రాష్ట్రంలోని 9 ఫిషింగ్ హార్బర్లలో తొలిదశలో నిర్మాణం చేపడుతున్న 4 ఫిషింగ్ హార్బర్లను త్వరలో పూర్తి చేస్తామని సిఎం జగన్‌కు అధికారులు వివరించారు. తొలిదశలో ఉప్పాడ (తూర్పు గోదావరి), నిజాంపట్నం (గుంటూరు), మచిలీపట్నం (కృష్ణా), జువ్వలదిన్నె (నెల్లూరు) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం, రెండో విడతలో చేపడుతున్న మిగిలిన 5 హార్బర్ల నిర్మాణాన్ని నిర్దిష్ట కాలపరిమితిలోగా నిర్మిస్తామని సిఎంకు అధికారులు తెలిపారు. ఈ 5 ఫిషింగ్ హార్బర్లకు త్వరలోనే టెండర్లు ఖరారు చేస్తామని అధికారులు తెలిపారు. ఫేజ్-2లో బుడగట్లపాలెం (శ్రీకాకుళం), పూడిమడక (విశాఖపట్నం), బియ్యపుతిప్ప (పశ్చిమ గోదావరి), ఓడరేవు (ప్రకాశం), కొత్తపట్నం (ప్రకాశం) జిల్లాల్లో ఫిషింగ్ హార్బర్లు నిర్మాణం కానున్నాయని అధికారులు సిఎం వైఎస్ జగన్‌కు వివరించారు. నౌకాశ్రయాలరోడ్లును బాగుచేయడానికి ఇప్పటి వరకు టెండర్లు పిలిచారన్నారు. మిగిలిన చోట్ల కుడా ఎక్కడైనా టెండర్లు పిలవకపోతే వెంటనే పిలవాలన్నారు. విజయవాడ- బెంగుళూరు, విశాఖ షీలానగర్-సబ్బవరం, అనకాపల్లి నుంచి ఆనందపురం రోడులో ఫ్లైవోవర్లురోడ్లు,వంతెనలు పూర్తయిన చోట అప్రోచు రోడ్లు నిర్మాణం జరుగుతుందన్నారు. ప్రభుత్వ సులభతర వ్యాపారరంగంలో అత్యంత పురోగతిని సాధించిందని తెలిపారు.ఈ క్రమంలోనే రాష్ట్రంలో రామాయపట్టణం, మచిలీపట్టణం, భావనపాడు వద్ద పర్యావరణానికి ఏమాత్రం విఘాతం కలిగించకుండా మూడు గ్రీన్‌ఫీల్డ్(హరిత నౌకాశ్రయాలు) పోర్టులను ఏర్పాటు చేస్తున్నామన్నారు. వివిధ ఉత్పత్తులకు సంబంధించి తయారీ రంగంలో క్లస్టర్లు ఉన్నాయన్నారు.రాష్ట్రంలో ఇండస్ట్రియల్,ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు ఉన్నాయన్నారు.వీటిలో ప్రధానంగా టాయ్ క్లస్టరు, ఫుడ్ ప్రాసెసింగ్ టెక్స్‌టైల్స్, సిమెంట్ క్లస్టరు, మెడికల్ డివైసెస్ మాన్యు ప్యాక్చరింగ్ క్లస్టర్, ఫార్మా, ఆటో మొబైల్ క్లస్టర్స్ ఉన్నాయన్నారు.

# క్రియేటివ్ హెడ్‌గా జోగినాయుడు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ క్రియెటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియెటివ్ హెడ్‌గా ఏల్.జోగినాయుడుని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె. రజత్‌భార్గవ్ ఉత్తర్వులు జారీ చేసారు.జీవో నెంబరు46 పేరిట ఈ ఉత్తర్వులు విడుదలయ్యాయి. జోగి నియామకానికి సంబంధించి తదుపరి చర్యలు తీసుకోవాలని ఏపీ క్రియెటివిటీ అండ్ కల్చర్ కమిషన్ క్రియెటివ్ హెడ్‌గా ఎల్.జోగినాయుడు సీఈవోకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె.రజత్‌భార్గవ్ ఆదేశాలు జారీ చేసారు. చలన



చిత్రాల్లో జోగి బ్రదర్స్ జంట హాస్య నటులు. యాంకర్లుల్లో జోగినాయుడు ఒకరుగా ఉన్నారు. గుణ చిత్ర నటుని గాను గుర్తింపు పొందారు.గత ఎన్నికల్లో ఆయన సీఎం జగన్‌కు ఎన్నికల ప్రచారంలో చోదేడువాదోడుగా నిలిచారు. తరువాత కాలంలోను పార్టీ కార్యక్రమాల్లో ఆయన క్రియాశీలకంగానే వ్యవహరిస్తున్నారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:18/02/23

DAY - SINGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 785791
2nd Prize Rs.7000/- 39213
3rd Prize Rs.3500/-
07133 09966 20780 29147 37535
64157 80287 83778 87069 94834
4th Prize Rs.200/-
1045 2008 2753 4297 4754 5790 8728
8729 8893 9098
5th Prize Rs.100/-
0204 0763 2077 3620 5235 6023 6384
8802 8843 9576
6th Prize Rs.50/-
0054 1221 2912 4946 6150 7650 8691
0072 1419 3003 5201 6173 7806 9226
0237 1551 3034 5367 6286 7807 9361
0275 1612 3120 5451 6300 7949 9455
0285 1744 3187 5556 6644 7993 9523
0304 1854 3189 5636 6696 8034 9531
0395 1973 3631 5639 6785 8179 9582
0517 2067 4204 5691 6909 8185 9604
0614 2254 4257 5769 6988 8214 9645
0731 2307 4268 5794 7172 8245 9816
0772 2508 4392 5814 7254 8272
0813 2575 4430 5825 7266 8478
0838 2606 4537 5855 7300 8567
0913 2634 4812 5864 7412 8583
0959 2834 4917 5879 7464 8621

DAY - KUIL SERIES Dr No:174
1st Prize Rs.100000/- 256476
2nd Prize Rs.7000/- 22826
3rd Prize Rs.3500/-
08046 15383 18584 39060 40397
40943 53977 61483 73099 87533
4th Prize Rs.200/-
1196 2779 2823 2839 6929 7485 7774
8999 9448 9815
5th Prize Rs.100/-
1239 1510 1543 2761 3472 4887 5467
6262 7987 8968
6th Prize Rs.50/-
0086 1600 3171 4715 6465 7819 9237
0287 1702 3188 4826 6608 7831 9254
0415 1709 3424 5306 6960 7877 9458
0530 1728 3490 5330 6983 7934 9461
0578 1819 3654 5441 7023 7981 9528
0769 1857 3720 5453 7059 8026 9695
0860 1943 3727 5536 7135 8483 9703
0896 2010 4047 5544 7139 8527 9795
1063 2306 4051 5816 7306 8659 9896
1082 2348 4055 5861 7315 8708 9968
1158 2707 4131 5943 7337 8972
1243 2841 4390 5990 7399 9000
1302 2863 4495 6297 7493 9047
1409 2912 4524 6418 7535 9139
1546 3078 4708 6438 7796 9177

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:18/02/23

DAY - ROSA SERIES Dr No:174
1st Prize Rs.100000/- 617842
2nd Prize Rs.7000/- 91281
3rd Prize Rs.3500/-
33829 40135 43156 44136 58110
59510 62893 63545 80962 93987
4th Prize Rs.200/-
0729 1226 1514 2324 3267 7011 7351
7441 8058 8291
5th Prize Rs.100/-
0463 1359 1531 1912 3782 5118 6661
8297 9162 9263
6th Prize Rs.50/-
0122 1780 3129 5078 6625 7495 8894
0125 2020 3359 5143 6638 7516 8943
0257 2028 3612 5226 6657 7699 9002
0325 2039 3625 5425 6742 7896 9021
0348 2153 3704 5463 6775 7944 9204
0795 2244 3751 5574 6905 7982 9455
0829 2343 3918 5625 6916 7986 9537
0939 2524 3993 5950 6929 8158 9634
1097 2653 4338 6018 7126 8234 9685
1248 2913 4401 6100 7134 8307 9944
1276 2916 4534 6148 7150 8366
1446 2958 4572 6216 7192 8523
1551 3064 4760 6312 7257 8611
1593 3067 4860 6408 7391 8640
1665 3125 4932 6410 7443 8755

DAY - DEAR SERIES Dr No:174
1st Prize Rs.100000/- 479123
2nd Prize Rs.7000/- 39061
3rd Prize Rs.3500/-
03599 13653 30729 33567 33610
64221 66444 69758 94346 99058
4th Prize Rs.200/-
1104 1228 1416 1631 2818 3261 3461
5317 6298 9985
5th Prize Rs.100/-
1639 2144 2858 3777 4229 4260 5337
7609 7751 8971
6th Prize Rs.50/-
0241 1321 2443 4424 6253 7910 9207
0363 1387 2597 4481 6270 7989 9224
0477 1452 3059 5035 6357 8055 9252
0510 1498 3117 5158 6446 8087 9507
0514 1560 3132 5166 6523 8234 9523
0515 1677 3310 5258 6695 8282 9590
0642 1765 3319 5278 6901 8617 9617
0716 1821 3404 5470 6930 8626 9801
0807 1855 3422 5489 7130 8717 9816
0961 1876 3470 5520 7520 8935 9861
1028 1970 3594 5692 7546 9029
1047 1996 3829 5772 7594 9035
1107 2229 3947 5788 7617 9089
1197 2312 4040 6052 7846 9155
1257 2408 4361 6178 7896 9186

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:18/02/23

DAY - THANGAM SERIES Dr No:174
1st Prize Rs.100000/- 577618
2nd Prize Rs.7000/- 69269
3rd Prize Rs.3500/-
08583 15239 31161 42323 59261
68517 79785 80566 89572 94370
4th Prize Rs.200/-
2175 2496 3659 4028 4346 4895 5423
6398 9132 9861
5th Prize Rs.100/-
0157 5227 5429 6573 6845 7928 8596
9088 9112 9307
6th Prize Rs.50/-
0005 1595 2884 3682 5437 7256 8441
0264 1684 2886 3754 5466 7314 8696
0266 1702 2895 3878 5600 7315 8700
0530 1892 3074 3952 5921 7371 8772
0773 1923 3165 4268 5934 7505 9205
0902 2135 3232 4688 6201 7525 9250
0940 2151 3327 4864 6220 7715 9291
1153 2202 3403 4889 6232 7852 9466
1200 2354 3414 4897 6560 7901 9719
1235 2463 3417 4933 6693 7906 9915
1258 2612 3439 5024 6813 7939
1369 2756 3440 5035 6946 8102
1487 2804 3601 5286 7047 8254
1493 2808 3624 5294 7082 8366
1573 2849 3634 5374 7185 8392

DAY - VAIRAM SERIES Dr No:33
1st Prize Rs.50000/- 156135
2nd Prize Rs.7000/- 74119
3rd Prize Rs.3500/-
00093 19772 23784 28244 50158
61875 73601 78509 83004 90867
4th Prize Rs.200/-
0244 0373 0509 0871 1438 1933 4887
5009 6136 7793
5th Prize Rs.100/-
0639 3812 5760 6000 6156 7828 8512
9078 9780 9992
6th Prize Rs.50/-
0056 1115 2280 4376 6143 7522 9092
0131 1173 2326 4728 6201 7575 9180
0139 1211 2351 4731 6255 7611 9401
0169 1275 2390 4969 6310 7770 9616
0232 1449 2567 5001 6517 7855 9633
0253 1505 2601 5098 6570 7963 9653
0300 1576 2658 5121 6662 7985 9833
0415 1731 2730 5291 6733 8109 9893
0616 1744 3024 5310 6893 8267 9951
0729 1952 3276 5335 6919 8669 9981
0777 2071 3510 5767 6968 8712
0935 2100 3799 5818 7009 8849
0974 2134 3918 5926 7035 8893
1068 2169 4116 6044 7320 8917
1099 2278 4188 6126 7469 9004

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:18/02/23

DAY - NALLANERAM SERIES Dr No:174
1st Prize Rs.50000/- 423967
2nd Prize Rs.7000/- 33330
3rd Prize Rs.3500/-
10110 11146 32872 42350 46480
52168 59688 71818 75983 99173
4th Prize Rs.200/-
2403 2525 3779 4035 5202 6074 6189
9550 9924 9962
5th Prize Rs.100/-
0407 0527 4069 4283 4325 4591 4747
4976 6269 8912
6th Prize Rs.50/-
0027 1268 2771 3975 5512 7400 8868
0140 1364 2851 4028 5523 7645 9036
0217 1686 2895 4217 5537 7678 9044
0231 1767 2924 4419 5546 7721 9085
0320 1835 2944 4488 5673 7733 9226
0359 1848 2966 4820 5729 7760 9251
0507 1900 3092 4836 5812 7791 9286
0588 1974 3172 4984 5990 7840 9589
0817 2179 3230 5132 6145 7849 9682
0848 2245 3288 5177 6205 8156 9711
0905 2250 3492 5272 6584 8227
1010 2271 3677 5310 6665 8451
1206 2273 3762 5323 6758 8547
1209 2622 3819 5400 6791 8572
1267 2677 3925 5463 6849 8782

DAY - MANI SERIES Dr No:33
1st Prize Rs.50000/- 689767
2nd Prize Rs.7000/- 62828
3rd Prize Rs.3500/-
11527 19553 39314 43495 53881
65173 71978 86834 87051 89724
4th Prize Rs.200/-
0411 0695 1888 2751 3164 4052 4177
5452 7236 9425
5th Prize Rs.100/-
1233 1675 1804 2049 3426 5398 6343
6904 7646 8133
6th Prize Rs.50/-
0306 1783 3076 4894 5884 7456 9023
0334 1934 3088 4930 5985 7814 9037
0544 1977 3224 4980 6094 7909 9240
0615 2255 3329 5032 6228 8061 9252
0830 2301 3413 5079 6320 8070 9506
0930 2338 3477 5187 6481 8219 9562
1043 2387 3536 5220 6522 8226 9568
1091 2439 3769 5264 6607 8318 9758
1115 2549 3880 5268 6624 8450 9789
1188 2629 3918 5291 6818 8500 9869
1502 2632 4007 5294 6831 8618
1574 2671 4203 5404 7014 8832
1586 2898 4396 5631 7220 8910
1634 2910 4425 5697 7304 8931
1764 3054 4435 5708 7388 9017

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:18/02/23

DAY - KUMARAN SERIES Dr No:174
1st Prize Rs.50000/- 772104
2nd Prize Rs.7000/- 48542
3rd Prize Rs.3500/-
00124 04383 12903 31343 47789
61324 69068 71804 86668 96647
4th Prize Rs.200/-
0168 1291 2256 2273 3488 5566 6015
6941 7071 7364
5th Prize Rs.100/-
0644 0997 1004 2911 3695 3726 4933
5640 6692 9768
6th Prize Rs.50/-
0208 1749 3242 5116 6466 7385 8740
0302 1760 3252 5281 6483 7442 9099
0588 1898 3348 5403 6724 7519 9106
0956 2120 3648 5473 6792 7738 9115
0998 2222 3847 5649 6889 7779 9166
1123 2562 4001 5797 7020 7825 9204
1239 2589 4162 5842 7038 7896 9283
1245 2607 4400 5856 7102 8198 9514
1311 2705 4455 5996 7120 8207 9536
1424 2774 4477 6143 7123 8232 9600
1430 2801 4490 6228 7200 8343
1608 2947 4555 6275 7240 8364
1678 3067 4776 6394 7264 8376
1722 3141 4897 6415 7294 8408
1738 3236 4946 6426 7380 8682

DAY - VISHNU SERIES Dr No:174
1st Prize Rs.50000/- 934531
2nd Prize Rs.7000/- 53805
3rd Prize Rs.3500/-
03207 18752 27293 33908 54146
63478 72928 75722 81989 84101
4th Prize Rs.200/-
0212 0934 1151 1749 2970 3817 4719
8405 9161 9341
5th Prize Rs.100/-
1764 2734 3187 4540 5881 6215 6752
7046 7456 8027
6th Prize Rs.50/-
0059 1273 3137 4816 6793 8269 9555
0092 1397 3293 4993 6802 8493 9730
0103 1561 3585 5331 7057 8569 9801
0153 1627 3703 5416 7084 8659 9816
0381 1784 3815 5533 7128 8680 9827
0424 1867 3856 5534 7206 8838 9835
0583 1872 3925 5900 7295 9040 9843
0660 1945 3976 5903 7476 9125 9870
0733 2323 4150 5977 7489 9149 9881
0856 2569 4204 6062 7494 9312 9885
1008 2616 4232 6364 7660 9328
1051 2623 4311 6402 7714 9357
1121 2777 4316 6490 7765 9368
1197 2947 4577 6528 8234 9370
1254 3081 4734 6680 8241 9490

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:18/02/23

SWARNALAXMI SERIES Dr No:174
1st Prize Rs.50000/- 893542
2nd Prize Rs.7000/- 58700
3rd Prize Rs.3500/-
14152 14729 25663 36135 36425
47513 47952 69446 71778 82740
4th Prize Rs.200/-
0036 0647 0745 1278 2958 3031 4556
4921 5792 8750
5th Prize Rs.100/-
0794 1215 1479 1972 2530 5138 5564
6919 7394 7445
6th Prize Rs.50/-
0043 1426 3410 5039 6533 7515 9166
0080 1777 3413 5041 6557 7552 9243
0095 2062 3802 5198 6601 7678 9467
0131 2090 3856 5338 6747 7763 9609
0141 2422 3914 5371 6764 7802 9667
0327 2496 3958 5406 6876 7846 9739
0656 2526 3987 5454 6891 7900 9760
0678 2635 4348 5481 6955 7936 9795
0743 2787 4393 5625 7065 8060 9842
0789 2882 4464 5636 7162 8084 9911
0971 3072 4711 6257 7269 8232
1014 3086 4847 6274 7306 8254
1056 3150 4903 6283 7349 8672
1148 3236 4977 6356 7361 8767
1246 3254 5006 6519 7384 8914

DAY - LION SERIES Dr No:33
1st Prize Rs.50000/- 135444
2nd Prize Rs.7000/- 46970
3rd Prize Rs.3500/-
13264 24901 35945 46521 57611
57955 68619 79841 81227 92174
4th Prize Rs.200/-
0209 1700 3486 4322 5102 5596 5776
5859 7660 8279
5th Prize Rs.100/-
1329 1816 3770 5076 5446 5937 6125
6381 6425 8559
6th Prize Rs.50/-
0048 2220 4146 5845 6727 8077 9089
0112 2302 4341 5872 6775 8106 9353
0187 2790 4377 5874 6841 8123 9368
0385 3015 4674 5915 7073 8160 9521
0671 3143 4733 5999 7263 8204 9644
0715 3272 4759 6083 7281 8208 9655
0841 3274 4765 6142 7296 8264 9674
0957 3295 5094 6192 7415 8576 9767
1015 3525 5124 6330 7430 8674 9790
1038 3681 5424 6382 7558 8735 9929
1057 3728 5495 6451 7581 8820
1269 3815 5512 6520 7587 8833
1568 3926 5627 6529 7596 8889
1579 4114 5669 6554 7752 8915
1618 4122 5788 6562 7829 9026



మహాశివరాత్రి సందర్భంగా విజయవాడలోని కృష్ణానదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

≫ జామునే పుణ్యస్నానాలు చేసారు.పూర్వీకులకు తర్పణాలు విడిచారు.సముద్ర తీరాల్లో భక్తులు శివరాత్రి పర్వదినం సందర్భంగా పుణ్యస్నానాలు చేసారు. శనివారం తెల్లవారుజాము నుంచే శైవక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడాయి.ఆలయాల్లో శివుడికి రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. ఇంద్రకీలాద్రిపై కొలువైయున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను కూడా దర్శించుకోవడానికి భక్తజనం సముద్రంలా పోటెత్తారు. ఆలయంలో శ్రీ మల్లేశ్వర స్వామి వారికి నేటి ఉదయం నుండి నమక చమకములతో మహాన్యాస పూర్వకముగా శివాభిషేకములు నిర్వహించారు.వేద పండితులు మంత్ర పఠనంతో, సూర్య నమస్కారాలతో ప్రత్యేక సూర్యోపాసన సేవలు నిర్వహించారు. అదేక్రమంలో రాత్రి 8.30 నుండి 10 గంటల వరకు మహాన్యాసం, రాత్రి 10.30 నుండి 12గంటలు వరకు లింగోద్భవ కాల అభిషేకం, అనంతరం 12.30నుండి ఉదయం 3.30గంటల వరకు శ్రీ గంగా పార్వతి సమేత మల్లేశ్వర స్వామి వార్ల దివ్య లీలా కళ్యాణ మహోత్సవం నిర్వహించబడుతుందని ఆలయ ఇవో దర్భముళ్ల భ్రమరాంబ తెలిపారు. ఎపిలోని శ్రీశైలం మల్లన్న ఆలయానికి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. దీంతో క్యూలైన్లు నిండిపోయాయి. ఉచిత దర్శనానికి ఆరు గంటలు, ప్రత్యేక దర్శనానికి రెండు గంటల సమయం పడుతోంది.ఉదయం నుంచి దర్శనాలు రాత్రవుతున్నా కొనసాగాయి. పాతాళగంగ వద్ద భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. పాతాళగంగలో నీటిమట్టం తగ్గడంతో జల్లు స్నానానికి ఏర్పాట్లు చేశారు. మరోవైపు మల్లనకు ఎనిమిదో రోజు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి. శ్రీకాళహస్తీశ్వర ఆలయంలోను భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. స్వామి, అమ్మవార్ల దర్శనానికి భక్తులు బారులు దీరారు. మహాశివరాత్రి సందర్భంగా ఇక్కడ రాహు, కేతు, సర్పదోష నివారణ పూజలు రద్దు చేశారు. మరో ప్రముఖ క్షేత్రం కోటప్పకొండలో మహాశివరాత్రి తిరునాళ్ల మహోత్సవం వైభవంగా జరుగుతోంది. త్రికోటేశ్వరుడికి తొలిపూజలో తిరునాళ్ల ప్రారంభమైంది. స్వామివారి దర్శనానికి భక్తులు బారులు దీరారు. అమరావతి అమరలింగేశ్వరస్వామి ఆలయంలోను భక్తుల రద్దీ నెలకొంది.శ్రీకళహస్తిలో ప్రత్యేక పూజలు అభిషేకాలు జరిగాయి. కృష్ణాజిల్లా పెద్ద కల్లెపల్లిలో దుర్గా నాగేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ఇక్కడ కృష్ణానది ఉత్తర వాహినిగా ప్రవహించే ముక్త్యాల వద్ద నది ఒడ్డున భక్తులు పుణ్యస్నానాలు చేస్తున్నారు.ముక్తేశ్వరస్వామి వారికి ప్రతు అనంతపురంలోని కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో వైభవంగా పూజలు నిర్వహించారు. గుంటూరు జిల్లా పొన్నూరు,కృష్ణా జిల్లాలోని ముక్త్యాల కోటి లింగాల క్షేత్రం భక్తులు ప్రత్యేక పూజలు చేసారు.తూర్పు చాళుక్యుల కాలం నాటికే ప్రతిష్టమైన కృష్ణా జిల్లా,గుడిమెట్ల,గుంటూరు జిల్లా దమ్మిగూడెం,పశ్చిమ గోదావరి జిల్లాలోని భీమవరం భీమేశ్వర,సోమేశ్వరరావు స్వామి ఆలయంలో తెలంగాణా,ఆంధ్ర సరిహద్దులో దాములూరు కూడలి సంగమం వద్ద సంగమేశ్వరస్వామి ఆలయంలోను,సహస్ర వత్సరాల నందిగామ శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయంలోను.మున్నలూరు,మొగులూరు ఆలయాల్లోను స్వామి వారికి శివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.విజయవాడ యనమలకుదురు శివాలయం భక్తులతో పోటేత్తింది,హంసలదివిలో శివరాత్రి సందర్భంగా శివాలయాల్లో పూజలు జరిగాయికడప,ప్రకాశం,ఉభయగోదావరి జిల్లాలు,శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ జిల్లాల్లోని ప్రసిద్ద శివాలయాల్లో శివరాత్రి ఉత్సవాలు జరిగాయి.తూర్పుగోదావరి జిల్లాలో ద్రాక్షరామంలోను ప్రత్యేక పూజలు జరిగాయి.ఆయా ఆలయాల వద్ద.పుణ్యక్షేత్రాల్లో శివరాత్రి సందర్భంగా తీర్థాలు,తిరునాళ్ళు ఘనంగా జరుగుతున్నాయి.దాదాపు అన్ని శివాలయాల్లోను నేటి రాత్రి శివ పార్వతుల కల్యాణం ఘనంగా నిర్వహించారు.



శ్రీశైలంలో శివయ్య దర్శనానికి బారులు తీరిన భక్తులు

# 27 నుంచి అసెంబ్లీ

≫ పరిశ్రమలకు సంబంధించి పెట్టుబడుల అంశాలు,ఇతరంశాలపై చర్చించడంతో పాటుగా,మూడు రాజధానులకు సంబంధించి సంచలనాత్మక బిల్లులను ప్రవేశపెడతారని చెబుతున్నారు.నూతన గవర్నర్‌గా నియమితులైన జస్టిస్ నశీర్ రెండు మూడురోజుల్లో బాధ్యతలు స్వీకరిస్తారంటున్నారు. అదే ఆయన రెండు సభలను ఉద్దేశించి చేసే తొలి ప్రసంగం అవుతుంది.అప్పటి వరకు గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్‌కొనసాగితే ఆయన చివరి ప్రసంగం అవుతుంది.

# మాజీ సిఎం చంద్రబాబుపై కేసు నమోదు

≫షరతులతో కూడిన అనుమతిచ్చామని, షరతులను అతిక్రమంచి ప్రధాన రహదారిపై మీటింగు పెట్టండంతో అడ్డుకున్నామని డీఎస్పీ ఫిర్యాదులో పేర్కొన్నారు.నిబంధనలు అతిక్రమించిన చంద్రబాబు ప్రోత్సాహంతో మాజీమంత్రి ఆర్.ఎస్.జవహర్, ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎమ్మెల్యేలు వనమాడి కొండబాబు,అయితాబత్తుల ఆనందరావు, గొల్లపల్లి సూర్యారావు, నాయకులు అల్లాడి స్వామినాయుడు, జ్యోతుల నవీన్‌కుమార్‌లతో పాటు వెయ్యి మంది టీడీపీ శ్రేణులు మమ్మల్ను త్రోసి మా విధులకు భంగం కలిగించినట్లు ఫిర్యాదు చేసారు.41/13 అండర్ సెక్షన్,143,353 ఆర్/డబ్ల్యు 149 ఐపీసీ క్రింద కేసు నమోదు చేసినట్లు ఎస్సై బుచ్చిబాబు తెలిపారు.

# కోటంరెడ్డిని అరెస్టు చేయరా?

≫ చడం జరిగిందన్నారు. మూడున్నరేళ్ళలో కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి టీడీపీ నాయకులపై ఎన్నో దాడులు, అరాచకాలు, దోపిడీలు, దౌర్జన్యాలకు పాల్పడ్డారని వెల్లడించారు. 105 రోజులు పూర్తయిన నిందితులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అబ్దుల్‌అజీజ్ మీడియా సమావేశం పెట్టి పోలీసులను ప్రశ్నిస్తే ఆయన దిష్టిబొమ్మను దగ్ధం చేయించారని విమర్శించారు. పోలీసులు 11 మంది నిందితులని చెపుతున్నారని, 11 మంది కాదని ఇంకా పదిమంది నిందితులు ఉన్నారన్నారు. తాటి.వెంకటేశ్వర్లును అరెస్టు చేసి హైవేపై తిప్పుతున్నారని రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేస్తున్నాడని, దారికాచి నాపై దాడి చేసి నన్ను కారులో ఎక్కించుకుని దారి పొడవునా కొట్టుకుంటూ తీసుకెళ్ళినప్పుడు నీకు జాలి కలగలేదా శ్రీధర్‌రెడ్డి అని వారు ప్రశ్నించారు. మాపై దాడి చేసినందుకు వరిపై కేసు నమోదు చేశారని, దానిని శ్రీధర్‌రెడ్డి పార్టీని వీడినందుకు సజ్జల కేసులు బనాయిస్తున్నారని ప్రజలను నమ్మించాలని చూస్తున్నాడన్నారు. కేవలం రూరల్ నియోజకవర్గంలోనే కాదని, జిల్లాలో అందరకి శ్రీధర్‌రెడ్డి చేస్తున్న అరాచకాలు గురించి అందరికీ తెలుసన్నారు. టీడీపీ నాయకులే అజెండాగా చేసుకుని కోటంరెడ్డి దాడులు చేశారని మండిపడ్డారు. టీడీపీ నాయ కులపై దాడి, హత్యలకు పాల్పడి టీడీపీలోకప వస్తానని చెబుతున్నాడని, ఆయనని టీడీపీలోకి తీసుకునే ప్రసక్తే లేదన్నారు. శ్రీధర్‌రెడ్డి టీడీపీలోకి వస్తే మా భార్యబిడ్డలు రోడ్డుపైన పడే పరిస్థితి వస్తుందని వివరించారు. అబ్దుల్ పోరాటంతోనే ఇప్పుడు అరెస్టులు కొనసాగుతున్నాయన్నారు. తమపై దాడి జరిగి నాలుగు నెలలైందని ఇప్పటి వరకు పోలీసులు ఎందుకు కిమ్మనకుండా ఉన్నారో, అర్థం కాలేదని అంటే ఆయన అప్పుట్లో అధికార పార్టీలో కొనసాగుతున్నారని ఊరుకున్నారాని పోలీసు అధికారులను ప్రశ్నించారు, ఇప్పుడు కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి పార్టీ నుంచి బయటకు వచ్చారని ఇప్పుడు అరెస్టులు కొనసాగించడం పోలీసులు అధికార పార్టీకి అండగా ఉన్నారని అర్థం చేసుకోవచ్చున్నారు. అసలు ముద్దాయిలను పక్కనపెట్టి మిగతా వారిని అరెస్టు చేస్తున్నారని, ప్రధాన ముద్దాయిలైన ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి, ఆయన తమ్ముడు గిరిధర్‌రెడ్డిలతోపాటు, మిగతా కార్పొరేటర్లను కూడా తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా మైనార్టీ సెల్ అధికార ప్రతినిధి సాభిర్‌ఖాన్, దత్తాత్రేయ, కప్పిర.రేవతి, అస్లామ్, వెంకటశేషు, ఇజ్రాయెల్, మారుతి, జహీర్ తదితరులు పాల్గొన్నారు.

# నందమూరి తారకరత్న కన్నుమూత

≫ యువగళం పాదయాత్ర ప్రారంభం సందర్భంగా నందమూరి తారకరత్న తీవ్ర గుండెపోటుకు గురైన విషయం విదితమే. కుప్పం పిఇఎస్ వైద్య కళాశాలలో చికిత్స అనంతరం అదేరోజు అర్ధరాత్రి తారకరత్నను బెంగళూరు నారాయణ హృదయాలయకు తరలించారు. అప్పటినుంచి తారకరత్న అక్కడే చికిత్స పొందారు.గుండె,నరాలు, మెదడుకు సంబంధించిన వైద్య చికిత్సలను తారకరత్నకు వైద్యులు అందించారు. నటుడు నందమూరి బాలకృష్ణ దగ్గరుండి తారకరత్నకు వైద్యం అందేలాచూశారు. విదేశాలనుంచి సైతం వైద్య నిపుణులు వచ్చి తారకరత్నకు చికిత్సలు అందించారు. అయితే ఫలితం లేకపోయింది. తారకరత్న 1983 సం॥ఫిబ్రవరి 22న నందమూరి మోహనకృష్ణ, నందమూరి శాంతిమోహన్ దంపతులకు జన్మించారు. తారకరత్నకు భార్య అలేఖ్యరెడ్డి, కుమార్తె ఉన్నారు. 2003వ సంవత్సరంలో నందమూరి తారకరత్న ఒకటో నెంబర్ కుర్రాడు సినిమాతో తెలుగు సినీ పరిశ్రమలో నటుడిగా పరిచయమయ్యారు. అనంతరం దాదాపు 22 చిత్రాల్లో తారకరత్న నటుడిగా తనదైన శైలిలో ముందుకు సాగారు. ఒకేసారి 9 సినిమా చిత్రాల షూటింగ్‌ను ప్రారంభించి ప్రపంచరికార్డును సైతం తారకరత్న స్థాపించారు. 2002లో తారక్, 2009లో వెంకటాద్రి, అమరావతి తదితర సినిమాలు చేశారు. అమరావతి సినిమాలో ఉత్తమ నటనకుగాను నంది అవార్డు పొందారు. అలాగే అలెగ్జాండర్, మహాభక్త సిరియాళ,మైక్ టెస్టింగ్ 123, విజేత,దయా, నందీశ్వరుడు, రాజా చెయ్యివేస్తే, ఖయూ ్యంభాయ్, ప్రాణంఖరీదు, కాకతీయుడు తదితర చిత్రాల్లో నటించారు. తారకరత్న మృతితో నందమూరి కుటుంబం విషాదంలో నిండిపోయింది. తెలుగుచలనచిత్ర పరిశ్రమలో మంచి నటుడిగా పేరు తెచ్చుకున్న తారకరత్న మృతి పట్ల సినీ ప్రముఖులు దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

19-2-2023 ఆదివారం
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం
మాఘ మాసం, కృష్ణ పక్షం, కార్తె ధనిష్ఠ
చతుర్దశి మ.03-47; శ్రవణం మ.02-22
వర్జ్యం సా.05-59 ల 07-26
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్మహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** క్రయ-విక్రయాలు సామాన్యం. దేశాంతర ప్రయాణం చేయాల్సి వస్తుంది.

**వృషభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. విలువైన వస్తువులు కొనుగోలు.

**మిథునం:** పెట్టుబడులు లాభిస్తాయి. వృత్తి వ్యాపారులకు లాభదాయకం.

**కర్కాటకం:** కుటుంబ ఖర్చులు అధికం. అన్ని వ్యవహారాల్లో మీదే విజయం.

**సింహం:** సొంతింటి స్వప్నం సాకారం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కన్య:** స్త్రీలకు ఆరోగ్య సమస్యలుంటాయి. హోల్ సేల్ వ్యాపారులకు లాభదాయకం.

**తుల:** సేవా కార్యక్రమాలు నిర్వహిస్తారు. స్థిరాస్తులు కొనుగోలు చేసే సూచన.

**వృశ్చికం:** చిరు వ్యాపారులకు సామాన్యం. ముఖ్యమైన నిర్ణయాలు అమలు చేస్తారు.

**ధనుస్సు:** ఉద్యోగులకు స్థాన చలనం. దేవాలయాలు సందర్శిస్తారు. గృహ ప్రాప్తి.

**మకరం:** ఉత్సాహంగా గడుస్తుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు. వాహన యోగం.

**కుంభం:** తీర్థ యాత్రలు చేయాలన్న కోరిక తీరుతుంది. స్థిరాస్తి లభిస్తుంది.

**మీనం:** సాహస నిర్ణయాలు అమలు. ఉద్యోగంలో ఒడుదుడుకులుంటాయి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-2-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 19, పేజీలు : 10+4 వెల : 8.00



ఢిల్లీ డిప్యూటీ సిఎం సిసోడియాకు సిబిఐ సమన్లు 5లో

గ్వాలియర్‌కు చేరిన దక్షిణాఫ్రికా చిరుతలు




మహాశివరాత్రి సందర్భంగా శ్రీకాళహస్తిలో భక్తుల రద్దీ

# శివనామ స్మరణతో మార్మోగిన ఆలయాలు

## పలు క్షేత్రాలకు పోటెత్తిన భక్తులు

**విజయవాడ, ఫిబ్రవరి18 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో శివరాత్రి పర్వదినం సందర్భంగా శైవాలయాలన్నీ భక్తులతో పోటెత్తాయి. శివాలయాలన్నింటా శివనామస్మరణ ప్రతిధ్వనించింది. శంభో, శివశంభో, హరహర మహాదేవఅనే నినాదాలతో మారుమ్రోగాయి. కృష్ణా, గోదావరితో సహా పలునదులు, ఉపనదుల్లో భక్తులు వేకువ ≫2



మహాశివరాత్రి సందర్భంగా శ్రీశైలంలోని కృష్ణానదిలో పెద్దసంఖ్యలో పుణ్యస్నానాలు ఆచరిస్తున్న భక్తులు

## నందమూరి తారకరత్న

# కన్నుమూత

### 23 రోజులుగా మృత్యువుతో పోరాడుతూ బెంగుళూరు ఆసుపత్రిలో మృతి

### 23 చిత్రాలలో నటించిన ఎన్టీఆర్ మనుమడు

### జనవరి 26న కుప్పంలో హార్ట్ అటాక్‌తో కుప్పకూలిన తారకరత్న

### రేపు హైదరాబాద్‌లో అంత్యక్రియలు



**కుప్పం, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** ప్రముఖ సినీ నటుడు నందమూరి తారకరత్న (39) శనివారం రాత్రి కన్నుమూశారు. బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రిలో గత 23రోజులుగా ఆయన మృత్యువుతో పోరాడి శనివారం రాత్రి తుదిశ్వాస విడిచారు. తారకరత్న ఆరోగ్య పరిస్థితి విషమించడంతో సినీనటుడు నందమూరి బాలకృష్ణ, కుటుంబసభ్యులు శనివారం సాయంత్రమే హుటాహుటిన బెంగళూరు నారాయణ హృదయాలయ ఆస్పత్రికి చేరుకుని వైద్యులతో తారకరత్న ఆరోగ్యస్థితిపై చర్చించారు. అయితే శనివారం రాత్రి తారకరత్న మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. తారకరత్న మృతదేహాన్ని శనివారం రాత్రే ప్రత్యేక విమానంలో హైదరాబాదుకు తరలించేందుకు కుటుంబీకులు చర్యలు చేపట్టారు. కాగా జనవరి 27వతేదీ కుప్పంలో టిడిపి జాతీయ ప్రధానకార్యదర్శి నారాలోకేష్ చేపట్టిన ≫2

# ఆదాయ వృద్ధిలో ఎపి నం.1

## రాష్ట్రంలో వృద్ధిరేటు 11.43%

### విదేశీ పెట్టుబడిదారులకు 21 రోజుల్లోనే పారిశ్రామిక అనుమతులు

### మార్చి 3, 4న జరిగే విశాఖ గ్లోబల్ సమ్మిట్‌ను జయప్రదం చేయాలని సిఎం జగన్ పిలుపు



**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధి లక్ష్యంగా ఏపీ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా మార్చి 3,4తేదీల్లో విశాఖలో ఇన్వెస్ట్‌మెంట్ సమ్మిట్‌ను నిర్వహిస్తుంది.ఈ సదస్సు విస్తృత పూర్వ సన్నాహక ప్రచారం చేస్తోంది. కేంద్ర మంత్రులను, పొరుగు రాష్ట్ర పాలకులను రాష్ట్రం సదస్సుకు ఆహ్వానిస్తోంది.ఇందుకు అనుగుణంగా ఆయా రాష్ట్రాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టింది. ఈ సదస్సును విజయవంతం చేసే దిశలో సీఎం జగన్ స్వయంగా పర్యవేక్షణ సాగిస్తున్నారు. సదస్సుకు నేరుగా ప్రధానిని ఆహ్వానించే దశలో సీఎం జగన్ యత్నిస్తున్నారు.ఇందుకు అవసరమైన కార్యచరణ సిద్ధమగుతుంది. పారిశ్రామిక వేత్తలకు గణనీయ ఆదాయాన్ని అభివృద్ధి చేసే దిశలో తమ రాష్ట్రం ఉందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు.రాష్ట్రంలో పరిశ్రమలకు అవసరమైన కీలక రోడ్డు, సముద్ర,విమాన రవాణా సేవలు ఏపీలో విస్తృతంగా ఉన్నాయని సీఎం జగన్ తెలిపారు.కీలకంగా కోస్తా తీరం అధిక విస్తీర్ణంలో ఉందని వివరించారు.ఏపీకి 974కిలో మీటర్లు సుదీర్ఘమైన తీర ప్రాంతం ఉందని తెలిపారు.పోర్టులను అనుసంధానం చేస్తూ పటిష్టమైన రహదారి వ్యవస్థ అందుబాటులో ఉందన్నారు. రాష్ట్రానికి సువిశాలమైన తీర ప్రాంతం ఉండటమే కాకుండా దేశంలోనే రెండో పెద్దతీర ప్రాంతమన్నారు.భారత తూర్పు తీరంలో అత్యంత పొడవైన తీర ప్రాంతమన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో విశాఖలో అతి పెద్ద నౌకాశ్రయంతో పాటు అయిదు చోట్ల పోర్టులు,మరో పది గుర్తించిన ఒడ రేవులు ఉన్నాయన్నారు.వాటన్నింటిలో ప్రపంచస్థాయి సదుపాయం కల్పించడం ద్వారా ఏటా 170 మిలియన్ టన్నులకు పైగా సరుకులు( కార్గో) రవాణాజరుగుతోందన్నారు. కార్గో రవాణాలో గుజరాత్ అగ్రస్థానంలో ఉండగా,ఆంధ్రప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచిందన్నారు. మొత్తం దేశీయ దిగుమతుల్లో రాష్ట్ర నౌకాశ్రయాలు,ఒడ రేవుల ద్వారా నాలుగు శాతం వరకు కొనసాగుతుందన్నారు. 2030 నాటికి కనీసం 10శాతం దిగుమతులు రాష్ట్రం మీదుగా జరగాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. గ్రీన్‌పోర్టుల నిర్వాహణ విషయంలో ప్రభుత్వం ప్రత్యేకచర్యలను తీసుకుంటుందన్నారు. ప్రైవేటు రంగంలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోర్టుల నిర్వహణను అప్పగిస్తామన్నారు.ఈ ఒడరేవుల నిర్మాణం పూర్తయిన తరువాత ప్రభుత్వానికి అత్యంత ఆధాయం వచ్చే దిశలో వీటిని అభివృద్ధి చేస్తామన్నారు.పోటీ పద్దతిలో వాటి నిర్వహణను బిడ్డరులకు అప్పగించడం జరుగుతుందన్నారు. సరుకుల రవాణాకు పూర్తి అనుకూలరీతిలో ఈ పోర్టులు ఉంటాయన్నారు. వీటి ద్వారా యేటా 100మిలియన్ టన్నుల కార్గో రవాణాకు వీలుచిక్కుతుందన్నారు. రాష్ట్రంలో ఆక్వావర్సిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతేకాకుండా ఆక్వా రంగాభివృద్ధికి అనుగు ≫2




## 27 నుంచి

# అసెంబ్లీ

### రెండు విడతలుగా సమావేశాలు

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ అసెంబ్లీ సమావేశాలు ఈ నెల 27 నుంచి ప్రారంభం కానున్నాయి.ఈ నెల చివరి వారంలో ఇందుకు అనుగుణంగా షెడ్యూల్‌ను ప్రభుత్వం ఖరారు చేసినట్లు సమాచారం.అయితే ఈ సమావేశాలు రెండు విడుతలుగా నిర్వహించాలని నిర్ణయించారు.తొలుత రెండు రోజులు పాటు అసెంబ్లీ సమావేశాలు ఉంటాయి.మొదటి రోజున గవర్నర్ ప్రసంగం, బీఏసీ సమావేశం ఉంటాయి.రెండో రోజున సంతాప తీర్మానాలు, వాయిదా ప్రకటన ఉంటాయి. రెండో విడుత సమావేశాలు మార్చి 6న ప్రారంభం అవుతాయి.13 రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించారు.విశాఖలో మార్చి3,4 తేదీల్లో ప్రపంచ పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న నేపథ్యంలోనే అసెంబ్లీ సమావేశాలు రెండు విడుతల్లో జరపనున్నట్లు తెలిసింది.ఈ సమావేశాల్లో ఇటీవల వివిధ ≫2

# ఎస్‌ఐ ఉద్యోగాలకు నేడు రాత పరీక్ష

**విజయవాడ,ఫిబ్రవరి18,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఎస్‌ఐ ఉద్యోగాలకు ఈనెల 19 ఆదివారం రాత పరీక్ష జరగనుంది.ఇందు కోసం 291 కేంద్రాలనుఏర్పాటు చేసారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు పేపర్-1పరీక్షజరుగుతుంది.మధ్యాహ్నం 2.30 గంటలనుంచి సాయంత్రం 5.30గంటల వరకు పేపర్-2 పరీక్షజరుగనుంది. ఈ రెండు పరీక్షలకు నిమిషం ఆలస్యమైన అభ్యర్థులను అనుమతించారు.అభ్యర్థులంతా పరీక్షా కేంద్రాన్ని ముందుగానే సందర్శించి ధృవీకరించుకోవాల్సి ఉంటుంది.ఆధార్‌కార్డు,ఫాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, ఓటరు గుర్తింపు కార్డు, రేషన్ కార్డు ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డుల్లో ఏదో ఒకటి తీసుకుని రావాలని పోలీసు నియామకమండలి స్పష్టం చేసింది. మొత్తం 411 పోస్టులను భర్తీ చేయనుండగా ఒక్కో పోస్టుకు 418 మంది పోటీ పడుతున్నారు.ఇప్పటి వరకు 1,71,936 మంది హాల్ టిక్కెట్లును డౌన్‌లోడ్ చేసుకున్నారు.

# జిఎస్టీ బకాయిలు పూర్తిగా చెల్లిస్తాం




శనివారం న్యూఢిల్లీలో జరిగిన జిఎస్టి సమావేశంలో అభివాదం చేస్తున్న కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్

● కౌన్సిల్ సమావేశం అనంతరం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల ● పలు వస్తువులపై పన్ను తగ్గింపు ● ద్రవరూప బెల్లంపై జీరో జిఎస్టీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** వస్తుసేవలపన్ను సందర్భంగా రాష్ట్రాలకు ఉన్న బకాయిలు మొత్తం క్లియర్ చేస్తామని కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ స్పష్టంచేసారు. 2022 జూన్‌నాటికి ఉన్న మొత్తం 16,982 కోట్ల రూపాయలను త్వరలోనే సర్దుబాటు అవుతాయన్నారు. 49వ జిఎస్టీ మండలి సమావేశం తర్వాత ఆమె మాట్లాడుతూ ఆరు రాష్ట్రాలకు సం బంధించి 16,524 కోట్లు రావాలని ఎజి సర్టిఫి కేట్‌ను కూడా అందించాయని వాటిని కూడా క్లియర్ చేస్తున్నట్లు తెలిపారు. ఢిల్లీ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలు ఈ ఆరు రాష్ట్రాల్లో ఉన్నాయి. ఈరాష్ట్రాలు ఎజి సర్టిఫికేట్లు అందచేసినట్లు తేలింది. జిఎస్‌టి పరిహారం కోరేందుకు ఎజి సర్టిఫికేట్‌కూడా అవసరం అవుతున్నది. అయితే ఇదేమి తప్పనిసరి విధానం కాదని 90శాతం నిధులు ఇప్పటికే రాష్ట్రాలకు విడుదలచేసామని తెలిపారు. మిగిలిన మొత్తం ఎజిసర్టిఫికేట్లు వచ్చినతర్వాత పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విజ్ఞాన్‌భవన్‌లోజరిగిన జిఎస్టీ మండలి సమావేశంలో అప్పిలేట్ ట్రిబ్యునళ్ల ఏర్పాటుపైనా, పాన్ మసాలా, గుట్కా వ్యాపారుల పన్నుల ఎగవేతను కట్టడిచేయాలన్న అంశంపైనే ఎక్కువ చర్చలు జరిగాయి. పాన్ మసాలాలపై జిఎస్టీమదింపునకు సంబంధించి మంత్రుల బృందం ఇచ్చిన నివేదికను మండలి ఏకగ్రీవంగా ఆమో దించింది. ఇక పెన్సిల్ షార్పనర్లు, కొన్ని ట్రాకింగ్ పరికరాలపై జిఎస్టీని తగ్గించాలని నిర్ణయించింది. ద్రవరూప బెల్లంపైనా ప్రస్తుతం ఉన్న జిఎస్‌టి 18శాతాన్ని పూర్తిగా తొలగించింది. ఆ ద్రవరూప బెల్లం ముందుగానే ప్యాకింగ్‌చేసి లేబుల్ వేసి ఉంటే పన్నురేటు ఐదుశాతంగా ఉంటుంది. ఇక జీఎస్టీ వార్షిక రిటర్నుల దాఖలులో జాప్యం జరిగితే విధించే అపరాథ రుసుంను కూడా క్రమబద్దీ కరించాలని నిర్ణయించింది. ఇక ఎస్‌యువిలు, ఎంయువిలపై పన్నువిధానం తగ్గింపు లేదా పెంపు వంటి అంశాలపై ఇప్పటికీ ఒక నిర్ణయానికి రాలేదు. పన్నులసేవలను కోర్టులు, ట్రిబ్యునళ్లద్వారా అందినవాటికి రివర్స్ ఛార్జ్ యంత్రాంగం అమలుకు మండలి నిర్ణయించింది. అలాగే జిఎస్టీ అప్పిలేట్ ట్రిబ్యునల్ ఏర్పాటుకు మండలి పూర్తిగా ఏకీభవించింది. అయితే భాషను మార్చాలని ప్రతిపాదనలు వచ్చాయని, ఇందుకు సంబంధించిన ముసాయిదాను జిఎస్‌టి మండలి సభ్యులందరికీ వారంరోజుల్లోపు పంపిణీచేస్తామని సీతారామన్ చెప్పారు. జిఎస్‌టి ట్రిబ్యునళ్ల స్వల్పంగా సవరణలతో మార్చి ఒకటవ తేదీనాటికి సిద్ధం అవుతాయని, వాటిని ఆర్థికబిల్లుల్లో చేరుస్తామని ఆర్థిక మంత్రి వివరించారు. ఆన్‌లైన్ గేమింగ్‌పై మంత్రుల కమిటీఇచ్చిన నివేదికను ఈ సమావేశంలో చర్చించలేదు. ఈ కమిటీ ఛైర్మన్ మేఘాలయ ముఖ్యమంత్రి కోన్రాడ్ సంగ్మా ఈ సమావేశానికి రాలేదు. ఆరాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్నందున హాజ రుకాలేదని అందువల్ల ఈ నివేదికపై చర్చించలేదని ఆర్థిక మంత్రి వివరించారు.

## కడప ఎంపి అవినాష్, తండ్రికి

# సిబిఐ తాఖీదులు

### వివేకా హత్య కేసు విచారణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఉమ్మడి ఎపి దివంగత సిఎం వై.ఎస్ రాజశేఖర్ రెడ్డి సోదరుడు వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి సిబిఐ మరోసారి తాఖీదులు జారీ చేసింది. ఈ నెల 24వ తేదీన హైదరాబాద్‌లో జరిగే విచారణకు హాజరు కావాలని ఈ కేసును విచారిస్తున్న హైదరాబాద్ సిబిఐ అధికారులు ఆదేశాలు జారీచేశారు. అవినాష్ రెడ్డికి వాట్సాప్ ద్వారా సిబిఐ అధికారులు నోటీసులు జారీ చేశారు. దీంతో పాటు అవినాష్ తండ్రి భాస్కర్ రెడ్డికి కూడా సిబిఐ అధికారులు తాఖీదులు జారీ చేశారు. భాస్కర్ రెడ్డిని ఈ నెల 23వ తేదీన విచారణకు రావాలని ఆదేశించారు. కాగా వివేకానంద రెడ్డి హత్య కేసులో ఇ ంతకు ముందు ఓసారి అవినాష్ రెడ్డిని సిబిఐ అధికారులు హైదరాబాద్‌లో నాలుగు గంటలకు పైగా విచారించడం తెలిసిందే. అ ప్పట్లో మరోసారి విచారణకు పిలుస్తామని చెప్పిన సిబిఐ అధికారులు అందుకు అనుగుణంగా తాజాగా తాఖీదులు జారీ చేశారని తెలిసింది.

# కోటంరెడ్డిని అరెస్టు చేయరా?

### పోలీసులకు ఇంత నిర్లక్ష్యమెందుకన్న టిడిపి నేతలు మాతంగి కృష్ణ, అల్లాబక్ష్




శనివారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న మాతంగి కృష్ణ

**నెల్లూరు ఫిబ్రవరి 18, ప్రభాతవార్త-వైద్యం:** నా మీద దాడి చేసింది వారిలో ప్రధమ, ద్వితీయ వ్యక్తులు నెల్లూరురూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఆయన తమ్ముడు గిరిధర్‌రెడ్డిలని అప్పుడే వారి అరెస్టు చేయాల్సి ఉండిపోయి నాలుగు నెలల తరువాత ఇప్పుడు కూడా ఆయనను అరెస్టు చేయకుండా, ఇతరులను అరెస్టు చేయడం ఏమిటని తక్షణమే శ్రీధర్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డిలని అరెస్టు చేయాలని తెలుగుదేశంపార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి మాతంగి కృష్ణ, నెల్లూరు పార్లమెంటు ఉపాధ్యక్షుడు అల్లాబక్షులు డిమాండ్ చేశారు. శనివారం నగరంలోని తెలుగుదేశంపార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో మాతంగి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో తమపై దాడి అక్టోబర్ 17న అల్లాబక్షుపై రూరల్ ఎమ్మెల్యే అనుచరులు దాడికి యత్నించారని, ఆ సమయంలో అల్లాబక్షుకు అండగా ఉన్నానని అర్టోబర్ 18 ఉదయం తొమ్మిది గంటల సమయంలో రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి.శ్రీధర్‌రెడ్డి అనుచరులు తనపై దాడి చేసి చంపబోయారని మాతంగి అన్నారు. పురుషోత్తం, మురారి, తాటి వెంకటేశ్వర్లుతోపాటు దాదాపు 25 మంది తనపై దాడి చేశారని కృష్ణ ఆరోపించారు. దానికోసం వారిపై అట్రాసిటీ కేసు నమోదు చేశారని, అయితే ఆ సమయంలో పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, దానితో తాను నేషనల్ ఎస్సీ కమిషన్‌ను ఆశ్రయించడం జరిగిందన్నారు. కమిషన్ నుంచి నోటీసులు వచ్చాకే పోలీసులు స్పందిం ≫2


# వచ్చేనెల 25 నుంచి కేదార్‌నాథ్ దర్శనం 5లో




శనివారం అనపర్తిలో టిడిపి నాయకులతో సమాలోచన చేస్తున్న చంద్రబాబు

## మాజీ సిఎం చంద్రబాబుపై

# కేసు నమోదు

**బిక్కవోలు,ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** ఏపీ మాజీ సీఎం చంద్రబాబునాయుడుపై బిక్కవోలు పోలీస్ స్టేషన్‌లో కేసునమోదు అయ్యింది.తూర్పుగోదావరి జిల్లా బిక్కవోలు మండలంలో ఈ నెల 17న చంద్రబాబు అనపర్తిలో నిర్వహిస్తున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొనేందుకు బిక్కవోలు మీదుగా వస్తుండగా ఆర్.ఎస్.పేట, బలభద్రపురంలలో పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా టీడీపీ శ్రేణులకు, పోలీసులకు మధ్యవాగ్వివాదం జరిగింది.పోలీసుల అడ్డును తొలగించుకుని చంద్రబాబు కాన్వాయ్‌ను ముందుకు తీసుకెళ్ళడంతో పోలీసు విధులకు భంగం కలిగించారంటూ డీఎస్సీ భక్తవత్సలం బిక్కవోలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, ఎస్సై బుచ్చిబాబు కేసు నమోదు చేసారు.దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. బిక్కవోలు నుండి అనపర్తి వరకు ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి టీడీపీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు వస్తున్నారని, దానికి పర్మిషన్ ఇవ్వాలంటూ స్థానిక మాజీ ఎమ్మె ల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కోరగా ≫2

శ్రీతాకాలంలో చలి తీవ్రత పూర్తిగా తగ్గక ముందే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో విద్యుత్‌వినియోగం రోజురోజుకూ గణనీయంగా పెరుగుతోంది. భానుడి ప్రతాపం, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు తెలుగు రాష్ట్రాల విద్యుత్ శాఖకు ముచ్చెమటలు పట్టిస్తున్నాయి. ఈ యాసంగి (రబీ)తో పాటు, పగటి ఉష్ణోగ్రతలు పెరగడంతో రాష్ట్రవ్యాప్తంగా విద్యుత్ వినియోగ డిమాండ్ పెరిగింది. జనవరి మొదటి నెలనుంచే ఈ వినియోగం ప్రారంభమై ఇప్పటికే పతాక స్థాయికి చేరింది. రబీపంటల సాగు ప్రారంభం కావడంతో విద్యుత్ వినియోగం గరిష్ట స్థాయిని దాటింది. తెలంగాణలో అత్యధికంగా బోరుబావుల అధారంగాను, ఆంధ్రప్రదేశ్‌లోని మెట్ట ప్రాంతాల్లో విద్యుత్ పంప్‌సెట్లపై ఆధారపడి సాగు చేస్తున్నారు. దీనికితోడు నీటిఆధారిత మెట్ట పైర్ల సాగుపై రైతులు మక్కువ చూపించారు. ఇందువల్ల విద్యుత్ వినియోగం రికార్డుస్థాయిలో పెరుగుతుండటంతో సబ్ స్టేషన్లలోని ఫీడర్లు ఒత్తిడికి గురైతట్టుకోలేక పేలిపోతున్నాయి. ఈ విధంగా పెరుగుతున్న విద్యుత్‌వినియోగం తెలుగురాష్ట్రాల్లో కరెంటు కష్టాలు రైతులు వెంటాడుతున్నాయి. నిండు వేసవి రాకముందే అనధికారిక విద్యుత్ కోతలు అమల్లో ఉండగా, రానున్న రోజుల్లో మరిన్ని ఇబ్బందులు తప్పేటట్లు కనిపించడంలేదు. ప్రస్తుతం తెలంగాణలోని దాదాపు అన్నిజిల్లాల్లోనూ వ్యవసాయానికి త్రిఫేస్‌కరెంటు 10నుండి 16గంటలపాటు కోత పెడుతున్నారు. గ్రామాల్లో వ్యవసాయానికి వేళాపాలా లేకుండా కోతలు విధిస్తున్నారు. విద్యుత్ సరఫరాలో లో వోల్టేజీ, తరచూ ట్రిప్ కావడం వంటి వాటితో తరచుగా మోటార్లు కాలిపోతున్నాయి. అధిక లోడుతో ట్రాన్స్‌ఫార్మర్లు మరమ్మతులకు గురవుతున్నాయి. ఈ విధంగా వ్యవసాయానికి విద్యుత్ సరఫరాఅస్తవ్యస్తంగా మారడంతో రైతులు తీవ్ర ఇబ్బందులుఎదుర్కొంటున్నారు. అప్రకటిత కోతలతోవిద్యుత్ ఎప్పుడువస్తుందాని రైతులు బోర్ల వద్ద పడిగాపులు పడుతున్నారు. పంటకు నీరు అందడంలేదు. దీంతో రైతులురోడెక్కి నిరసనలు, రాస్తారోకో, విద్యుత్ కార్యాలయాల ముట్టడి, అధికారులనిర్బంధంవంటివాటికి పాల్పడుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల్లో కరెంటు టెర్రర్

సిహెచ్ వి వి రఘుబాబు

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు, దేశవ్యాప్తంగా విద్యుత్‌కు డిమాండ్ పెరిగింది. రబీ పంటల సాగు సీజన్ అక్టోబరు నుండి మార్చి నెల వరకూ ఉంటుంది. వేసవి ఉష్ణోగ్రతలు పెరగడంతో పాటు, ఈ సీజనులో వరిసాగు భారీగా పెరగడంతో కరెంటుకు డిమాడ్ పెరిగి వినియోగం ఎక్కువైంది. తెలంగాణలో ప్రస్తుత యాసంగి సాధారణ విస్తీర్ణం 47 లక్షల 85 వేల 513 ఎకరాలు కాగా, ఇంత వరకూ 139.67 శాతం చొప్పున 66 లక్షల 84వేల 156 ఎకరాల్లో వివిధ పంటలను వేశారు. గత ఏడాది ఇదే సమయానికి పోల్చిచూస్తే ఈ యాసంగిలో సాగు భారీగా పెరిగింది. ఇదే సమయానికి గత ఏడాది 44 లక్షల 56 వేల 43 ఎకరాల్లో వివిధ పంటలు సాగు కాగా, ఈ సారి 22 లక్షల 28 వేల 113 ఎకరాలు ఎక్కువగా వేయడం జరిగింది. యాసంగిలో వరి పంటదే అగ్రస్థానం. రాష్ట్రంలో వరి సాధారణ విస్తీర్ణం 33 లక్షల 53 వేల 921 ఎకరాలు కాగా, ఇప్పటి వరకూ 153.67 శాతం మేర 51 లక్షల 53 వేల 858 ఎకరాల్లో నాట్లు వేశారు. ప్రస్తుత యాసంగి పైర్లకు సాగు నీరు అందించేందుకు రోజూ 27లక్షలకు పైగా బోర్లను రైతులు నడుపుతున్నారు. తెలంగాణలో రోజూ వినియోగం అవుతున్న 230మిలియన్ యూనిట్ల విద్యుత్‌లో 40శాతానికి పైగా వ్యవసాయానికి వినియోగం అవుతోంది. దీనికి తగినట్లుగా వ్యవసాయ మోటార్లకు ఆటోమేటిక్ స్టార్టర్లను రైతులు ఏర్పాటు చేసుకోవడంతో కరెంటు వినియోగం భారీగా పెరుగుతోంది. దీన్ని నియంత్రించేందుకు గ్రామాల్లో విద్యుత్ అధికారులు ప్రత్యేకడ్రైవ్‌లు నిర్వహిస్తున్నారు. డిసెంబరు 16న అత్యధికంగా 203 మిలియన్ యూనిట్ల కరెంటును వినియోగించారు. డిసెంబరు నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ 47 రోజుల నుండి రోజుకు 205 నుండి 237 మిలియన్ యూనిట్ల కరెంటు వినియోగం జరిగింది. జనవరి 23న గరిష్టంగా 237 మిలియన్ యూనిట్లను రాష్ట్రంలో వినియోగించారు. ఒక్క ఈనెల 17వ తేదీన రికార్డు స్థాయిలో 284.236 మిలియన్ యూనిట్లు ( 14371 మెగా వాట్లు)విద్యుత్‌ను వినియోగించారు. ఈ విధంగానే గత వారం రోజులకు పైగా తెలంగాణలో విద్యుత్ వినియోగం పెరిగింది. ఇందులో 30 మిలియన్ యూనిట్లకు పైగా ఇంధన ఎక్స్ఛేంజ్‌లో యూనిట్‌కు 12 రూపాయల చొప్పున ఖర్చు చేయాల్సి రావడంతో తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థల ఆర్థిక పరిస్థితి దయనీయంగా తయారైంది. ఇందుకుగాను రోజుకు 50కోట్ల రూపాయల వరకూ కరెంటును బహిరంగ మార్కెట్‌లో కొనుగోలు చేస్తున్నారు. ఈనెల 15న అత్యధికంగా 51 కోట్లు రూపాయలు ఖర్చు చేశారు. గత డిసెంబరు 16వ తేదీ నుండి కరెంటు కొనుగోలుకు అదనంగా 1,000 కోట్ల రూపాయల మేర డిస్కంలు ఖర్చు చేస్తున్నాయి. డిమాండ్



పెరుగుతున్నందున వచ్చే మార్చినాటికి 2వేల కోట్ల రూపాయల వరకూ విద్యుత్ కొనుగోలుకు ఖర్చుచేయాల్సిన పరిస్థితి తప్పనిసరి కానుంది. డిస్కంలు ఆర్థిక ఇబ్బందుల నుండి గట్టెక్కేందుకు వ్యవసాయానికి సరఫరా చేసే త్రీఫేజ్ విద్యుత్‌లో రోజూ 12నుండి 16 గంటల పాటు బ్రేక్‌డౌన్స్, లైన్ల మరమ్మతులు, ట్రాన్స్‌ఫార్మర్ల మార్చడం వంటి వాటితో పాటుగా, అనధికార కోతలు విధిస్తున్నారు. ఇక గ్రేటర్ హైదరాబాద్‌లో ఫిబ్రవరి మొదటి వారంలో రోజూ సగటు విద్యుత్ డమాండ్ 52 మిలియన్ యనిట్లు ఉండగా, ప్రస్తుతం 57 మిలియన్ యూనిట్లకు చేరుకుంది. శనివారం అయితే విద్యా సంస్థలతో పాటు, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు, వర్కింగ్ డేస్‌తో పోలిస్తే సెలవు దినాల్లో విద్యుత్ వినియోగం కొంత తగ్గాల్సి ఉన్నా ఇందుకు విరుద్ధంగా రికార్డుస్థాయిలో కరెంటు వాడకం నమోదు కావడం ఆందోళనకు గురిచేస్తోంది. మార్చిచివరినాటికే హైదరాబాద్ నగరంలో 75 నుండి 80మిలియన్ యూనిట్లకు చేరుకునే అవకాశంఉంది. ఇక ఆంధ్రప్రదేశ్‌లో విద్యుత్ డిమాండ్ అనూహ్యంగా పెరిగింది. గతయేడాది ఇదే సమయంలో నమోదైన డిమాండ్ 9994మెగావాట్లతో పోలిస్తే ప్రస్తుతం అదనంగా 1561 మెగావాట్లు వినియోగమయ్యాయి. గ్రిడ్ గరిష్ట డిమాండ్ ఈనెల 16వ తేదీన 11555 మెగావాట్లుగా నమోదైంది. ఉష్ణోగ్రతలు అంతగా లేనప్పుడే డిమాండ్ ఇలా ఉంటే ఇకమార్చి, ఏప్రిల్‌లో భారీగా పెరిగి 13500 మెగావాట్లకు చేరే అవకాశం ఉంది. గత ఏడాది ఏప్రిల్ 8న నమోదైన 2293 మెగావాట్లే ఇప్పటివరకూ రికార్డు స్థాయి వినియోగం. ప్రస్తుత పరిస్థితుల్లో మార్చి మొదటి వారంలోనే ఈ డిమాండ్‌ను అధిగమించే అవకాశం కన్పిస్తోంది. రానున్న రోజుల్లో పెరిగే డిమాండ్‌కు అనుగుణంగా విద్యుత్‌సరఫరా కోసం అధికారులు అష్టకష్టాలుపడాలిన సవస్తోంది. జెన్‌కో థర్మల్ కేంద్రాల్లో ప్రస్తుతం అంతం మాత్రంగానే బొగ్గునిల్వలు ఉన్నాయి. విజయవాడ వీటీపీఎస్, అర్‌పిటీఎస్, కృష్ణపట్నం థర్మల్ కేంద్రాల్లో కలిపి దాదాపు 100 వేల టన్నుల బొగ్గు మాత్రమే ఉంది. జెన్‌కో అధ్వర్యంలోని 5850మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలకు రోజుకు సుమారు 80 వేల టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. దీనికి తగినట్లుగా కృష్ణపట్నం విద్యుత్ కేంద్రంలో ఈ ఏడాది 800మెగావాట్ల కొత్త ప్లాంటు ఉత్పత్తిలోకి వచ్చిది. వీటన్నింటి నిర్వహణకు కనీసం 10 లక్షల టన్నుల బొగ్గు అవసరం ఉంటుంది. గతయేడాది ఇదే సమయానికి 1.60లక్షల టన్నుల బొగ్గు నిల్వలు ఉన్నాయి. ఇప్పటికే రాష్ట్రంలో ఏర్పడిన డిమాండ్ సర్దుబాటుకు రోజూ కనీసం 30 మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను ఆంధ్రప్రదేశ్ విద్యుత్ పంపిణీ సంస్థలు బహిరంగ మార్కెట్ నుండి కొనుగోలు చేస్తున్నాయి. దీంతో విద్యుత్ సర్దుబాటుకు బహిరంగ మార్కెట్లో అధిక ధర చెల్లించాల్సివస్తోంది. రాష్ట్ర జెన్‌కో నుండి రోజూ సుమారు 90 మిలియన్ యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. మరోపక్క కరెంటు వాడకం పెరగడంతో భారత ఇంధన ఎక్స్ఛేంజ్‌లో వాటి ధరలు భగభగ మండుతున్నాయి. దేశంలో వచ్చేకొద్ది రోజుల్లో విద్యుత్‌డిమాండ్ రికార్డుస్థాయిలో పెరుగుతుందని విద్యుత్ మంత్రిత్వశాఖ అంచనా వేస్తోంది.

ఈ వేసవి కాలంలో విద్యుత్ డిమాండ్ దాదాపు 225 గిగావాట్లకు చేరుతుందని లెక్కకట్టింది. వేసవి రాకముందే ఈ ఏడాది జనవరి నెలలోనే విద్యుత్ వినియోగం 13 శాతం వృద్ధితో 126.16 బిలియన్ యూనిట్లకు చేరింది. ఇక ఎండలు తీవ్రతరం అయితే విద్యుత్‌కు మరింత డిమాండ్ పెరిగి బొగ్గు అత్యవసరం కాబోతోంది. దేశంలో కేవలం దిగుమతి చేసుకున్న బొగ్గుద్వారానే 17600 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని అన్ని థర్మల్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాలు పూర్తి స్థాయి సామర్థ్యం మేరకు కరెంటు ఉత్పత్తి చేయాలని ఇటీవల ఆదేశించింది. వేసవిలో విద్యుత్ డిమాండ్ 225 గిగావాట్లకు చేరుకునే వీలుండటంతో, పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు బొగ్గు దిగుమతికి, బ్లెండింగ్‌కు కేంద్రం సిద్ధమైంది. కాగా 2023-24 ఆర్థిక సంవత్సరం ప్రథమార్థంలో బొగ్గు నిల్వల్లో 24 మిలియన్ టన్నుల వరకూ లోటు ఉంటుందనిఅంచనా. వీటన్నింటి దృష్ట్యా దేశీయ బొగ్గుతోపాటు, దిగుమతి చేసుకున్న వాటితో సహా బొగ్గు ఆధారిత (ఐసిబి) పవర్ ప్లాంట్లు పూర్తి సామర్థ్యంతో పనిచేసేందుకు అవసరమైన ఏర్పాట్లు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ చేస్తోంది. అన్ని దిగుమతి చేసుకున్న బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్లు పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు వాటి పూర్తిసామర్థ్యంతో పనిచేసి విద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని నిర్దేశించింది. మరోపక్క బొగ్గు ఉత్పత్తిలో 12.94శాతం పెరుగుదల నమోదైంది. జనవరి నెలాఖరు వరకూ దేశంలోని వివిధసంస్థల ద్వారా 89.96 మిలియన్ టన్నులకు బొగ్గుఉత్పత్తి చేరుకుంది. ఈ ఏడాదిజనవరిలో కోల్ ఇండియా 11.44 శాతం వృద్ధిని నమోదు చేయగా, సింగరేణి, క్యాప్టివ్ మైన్స్ 13.93 శాతం, ఇతరసంస్థలు 22.89శాతం వృద్ధిని నమోదుచేశాయి. దేశంలోని 37బొగ్గు ఉత్పత్తి చేసే గనుల్లో 28 గనులు 100శాతం కంటే ఎక్కువ ఉత్పత్తిచేశాయి. జనవరిలో ప్రారంభించిన మరో మూడుగనుల ఉత్పత్తి 80నుండి 100 శాతం మధ్యలో బొగ్గు ఉత్పత్తి ఉంది. అలాగే బొగ్గు ఆధారిత విద్యుత్ ఉత్పత్తి గత నెలలో 17.79శాతం వృద్ధిని సాధించింది. గత ఏడాది జనవరిలో ఉత్పత్తి చేయబడిన విద్యుత్ కంటే ఈ ఏడాది జనవరిలో మొత్తం విద్యుత్ ఉత్పత్తి 18.33శాతం ఎక్కువగా ఉంది. అదే విధంగామొత్తం విద్యుత్‌ఉత్పత్తి గత ఏడాది డిసెంబరు నెలలో 128 మిలి యన్ యూనిట్ల నుండి ఈ ఏడాది జనవరి నెలాఖరు వరకూ 8.56 శాతం వృద్ధిని నమోదు చేసింది. ●

# అసలు శివుడు?

అసోం

ఎ.వి.వి ప్రసాద్

గిల్లికజ్జాలు పెట్టుకోవడమంటే ఇదే. తమ రాష్ట్రంలో ఉన్న భీమ శంకర క్షేత్రమే అసలైన జ్యోతిర్లింగమని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇటీవల చేసిన ఒక ప్రకటన మహారాష్ట్ర, అసోం మధ్య మరోసారి తగవులు రెచ్చగొట్టింది. మహాశివరాత్రి సందర్భంగా రెండురాష్ట్రాల మధ్య చెలరేగిన ఈ వివాదం భక్తులు, యాత్రికులలో కూడా కొత్త సందేహాలను పెంచింది. ఎందుకంటే ముఖ్యమంత్రే అలా ప్రకటించడంతో అసోంలోని భీమశంకరానికి పర్యాటకుల వరద కూడా పెరిగింది. మహారాష్ట్రలోని భీమశంకరానికి పర్యాటకుల సంఖ్య తగ్గకపోయినా, అసోంలోని భీమశంకరానికి పెరగడంతో ఇప్పుడు అసలు జ్యోతిర్లింగం అదా, ఇదా అనే మీమాంస శివభక్తులందరిలోను పెరిగిపోయింది. ఇంతకాలం లేని సందేహం ఇప్పుడు మొదలవడంతో అసలు జ్యోతిర్లింగం తమదేనంటూ మహారాష్ట్ర ప్రభుత్వం కూడా పత్రికలలో ప్రకటనలు వేయవలసి వచ్చింది. అయితే అసలు జ్యోతిర్లింగం ఏదిఅనే అంశం జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంది. ద్వాదశ (12) జ్యోతిర్లింగాలలో ఆరవదైన భీమశంకర జ్యోతిర్లింగం అసోంలోనిదేననీ, పర్యాటకులు పెద్ద సంఖ్యలో దానిని దర్శించి తమ భక్తి ప్రపత్తులు చాటుకోవాలనీ అసోం సిఎం బిశ్వశర్మ శివరాత్రికి నాలుగు రోజులు ముందు పత్రికలలో పెద్దపెద్ద ప్రకటనలు ఇచ్చారు. కానీ ఆరవ జ్యోతిర్లింగంగా భావిస్తుండడంతో వివాదం పెల్లుబికింది. అసోంలో గువాహతి సమీపంలోని డాకిని కొండ దిగువన ఒక భీమశంకరాలయం ఉంది గాని దానిని జ్యోతిర్లింగంగా ఇంతకాలం ఎవరూ చెప్ప లేదు. పుణేలోని భీమశంకరాలయాన్నే జ్యోతిర్లింగంగా కేంద్ర ప్రభుత్వం కూడా పర్యాటక పటంలో నోటిఫై చేసింది. అసోంలోని భీమశంకరాలయానికి ఇంతకాలం అలాంటి ప్రాముఖ్యత లేకపోవడంతో స్థానికుల వరకే గాని దేశంలోని ఇతర ప్రాంతాల నుండి అక్కడికి వెళ్లే వారు తగినంతగా లేకపోవడంతో, దానికి కూడా తగిన ప్రాముఖ్యత తేవడానికి బిశ్వశర్మ శివరాత్రి సందర్భంగా కొంత ప్రయత్నం చేశారు. అది ఫలించి నట్లే కనిపించింది కూడా. శివరాత్రి (18 ఫిబ్రవరి) సందర్భంగా నాలుగైదు రోజుల ముందు నుంచే అసోంలోని భీమశంకర ఆలయానికి కూడా రద్దీబాగా పెరిగింది. శివరాత్రి రోజున అటు పుణె ఆలయానికి వచ్చినట్లే అసోం ఆలయానికి కూడా భక్తులు తండోపతండాలుగా వచ్చారు. బిశ్వశర్మ వ్యూహంఅలా ఫలించింది గాని శివుడు కేంద్రంగా వివాదం మాత్రం మరింత ముదిరింది. 'మేం కొత్త జ్యోతిర్లింగాన్ని కనుగొన్న లేదు. శివపురాణంలో కామరూపేశ్వర్, డాకిని కొండల ప్రస్తావన ఉంది. ఆ కొండలు మా ప్రాంతంలో ఉన్నాయి గనుక ఇదే అసలైన జ్యోతిర్లింగం కావచ్చు' అని బిశ్వశర్మ అంటున్నారు. గువాహతి సమీపంలో ఉన్నది భీమశంకర ఆలయమేకాని



భీమశంకర ఆలయం

జ్యోతిర్లింగం కాదనీ, పురాణాలలో చెప్పిన ప్రకారం చూసినా అది తమ భీమశంకర ఆలయమేననీ, మహారాష్ట్ర సిఎం షిండే, డిప్యూటీ సిఎం ఫడ్నవీస్ కూడా ఒక ప్రకటన చేశారు. కానీ ప్రతిపక్షాలు మాత్రం వదలకుండా మహారాష్ట్రలోని జ్యోతిర్లింగాన్ని షిండే ప్రభుత్వం వదిలేసుకొంటున్నదనీ, అందుకే బిశ్వశర్మ అంతధైర్యంగా ఆప్రకటన చేయగలిగారంటూ కాంగ్రెస్, ఎన్‌సిపి నేతలు దుమ్మెత్తిపోస్తున్నారు. దానితో ఈ వ్యవహారం భక్తుల వివాదంగానేగాక రాజకీయ వివాదంగా కూడా మారిపోయింది. ఎన్‌సిపి ఎంపి సుప్రియా సూలె ఒక ప్రకటన చేస్తూ రికార్డుల ప్రకారం పుణే వద్దగల భీమశంకరమే అసలైన జ్యోతిర్లింగమనీ, కాదని ఎవరైనా అంటే దానిని నిరూపించడానికి తాము ఎంతకైనా వెళ్తామనీ అన్నారు. ఒకవంక మహాశివరాత్రి వేడుకలు ఎంత ఘనంగా జరిగాయో, మరోవంక ఈ వివాదం వేడి కూడా అంతగానే తగిలింది. ఇంకో విచిత్రమైన విషయం ఇక్కడ గమనించవలసి ఉంది. భీమశంకరం, భీమేశ్వరం వంటి పేర్లతో శివాలయాలు దాదాపు ప్రతిరాష్ట్రంలోను కనిపిస్తాయి. ఒడిశా, జార్ఖండ్, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులో కూడా ఇవే పేర్లతో శివాలయాలు ఉన్నాయి. ముఖ్యంగా ఒడిశా, జార్ఖండ్‌లో 'భీమ శంకర్ ఆలయం' పేరు పాపులర్ అయింది కూడా. అయితే అంత మాత్రాన వాటిని జ్యోతిర్లింగాలుగా ఎవరూ చెప్పరు. అలాగే అసోంలో కూడా ఉంది. దానిని భీమశంకర్ ఆలయంగానే ఇంతవరకు చెప్పారుగాని, జ్యోతిర్లింగం అని ఎవరూ అనలేదు. అయితే పర్యాటకులను ఆకర్షించడానికో, మరో కారణం వల్లనో బిశ్వశర్మ అలా ప్రకటించడంతో శివరాత్రి సందర్భంగా శివుడు కూడా వివాదాస్పదమై కొత్త చర్చకు తెర తీశాడు. అసోం ప్రభుత్వ ఆర్కియాలజీ డైరెక్టర్ అయిన దీపిరేఖాకౌలి చేసిన ఓ ప్రకటన కూడా ఈ వివాదం వేడిని మరింత పెంచింది. పన్నెండు జ్యోతిర్లింగాలలో ఒకటి, అసోంలోని డాకిని కొండల్లో ఉన్నదని శివపురాణంలో స్పష్టంగా ఉన్నదనీ, అందువల్ల ఇక్కడ ఉన్నదే అసలైన జ్యోతిర్లింగమనీ ఆమె అన్నారు. శివరాత్రి వచ్చి వెళ్లిపోయింది గాని, తాజా వివాదం మాత్రం అలాగే ఉంది. దీని మీద ఆర్కియాలజీ విభాగం ఏమంటుందో, కేంద్రం ఎలాంటి తీర్పు చెబుతుందో చూడాలి. వీరిలో ఒకరు సుప్రీం గడప తొక్కినా ఆశ్చర్యపోనక్కరలేదు. ఈ వివాదం మీద శివసేన, కాంగ్రెస్ రంగంలోకి దిగుతున్నాయి. ఇది మరింత ముదరకుండా ఫుల్‌స్టాప్ పెట్టవలసిన అవసరం ఉంది. రెండు రాష్ట్రాలలో ఉన్నది బిజెపి అనుకూల ప్రభుత్వమే గనుక తమ సిఎంలకు నచ్చచెప్పి వివాదం ముదరకుండా చూడాలి. శివభక్తులు కూడా వాస్తవాన్ని గ్రహించి అనవసరమైన ఆవేశాన్ని ప్రదర్శించకుండా నిగ్రహించుకోవాలి. ఏదిఏమైనా మహాశివరాత్రి పెద్ద సంచలనమే సృష్టించిందని చెప్పాలి. ●

# కొత్త చీఫ్ అల్ అదేల్‌పై నిఘానేత్రం!

ఈజిప్టు

గన్ని మోహన్

పాశ్చాత్య దేశాలకు కంటిలో నలుసుగా మారిన ఉగ్రవాదసంస్థ వ్యవస్థాపకుడు, కర్కశవాదానికి మారుపేరుగా నిలిచిన ఒసామా బిన్‌లాడెన్ తర్వాత ఉగ్రవాద సంస్థ అల్‌ఖైదా విస్తరణకు బ్రేకులు పడిన మాట వాస్తవమే. బిన్ లాడెన్ అనంతరం పగ్గాలు చేపట్టిన ఆయ్‌మన్ అల్‌జవహరిని ఉగ్రవాద సంస్థ అధ్యక్షుడుగా ప్రకటించింది. గత యేడాది అమెరికా నిఘా వేగులు జరిపిన క్షిపణి దాడిలో మృతిచెందినట్లుగా పేర్కొంటున్న అల్‌జవహరి తర్వాత ఇపుడు కొత్తగా ఎలాంటి పోటీలేని నాయకుడిగా సైఫ్ అల్‌అదేల్‌ను అల్‌ఖైదా తమ కొత్త చీఫ్‌గా ప్రకటించింది. ఈజిప్టు ప్రత్యేక దళాల ప్రత్యేక కమాండర్‌గా పనిచేసిన అత్యున్నత ర్యాంక్ అధికారి ఇపుడు అల్‌ఖైదాకు పోటీలేని అధ్యక్షుడుగా వచ్చారు. అతనిపై ఇప్పటికే అమెరికా పది మిలియన్ డాలర్ల రివార్డును కూడాప్రకటించింది. గత ఏడాది కాబూల్‌లోనే యుఎస్ ఇంటెలిజెన్స్ వర్గాల నేతృత్వంలో క్షిపణిని ప్రయోగించి అల్‌ఖైదా చీఫ్ అల్‌జవహరిని హతమార్చాయి. సుదీర్ఘకాలంపాటు వేచిచూసి సమగ్ర సమాచారంతో ప్రతినిత్యం తాను ఉంటున్న ఇంట్లోని కారిడార్‌లోకి వచ్చి దినపత్రికలు చదివే అలవాటుందని పూర్తిగా నిర్ధారించుకుని యుఎస్ నిఘా వేగులు క్షిపణిని ప్రయోగించి అల్ జవహరిని హతమార్చినట్లు ప్రకటించాయి. అదే విధంగా పాకిస్థాన్‌లోని అబోట్టాబాద్‌లో తలదాచుకుంటున్న ఒసామా బిన్‌లాడెన్‌ను అమెరికా సీల్స్ దళాలు ప్రత్యేక హెలికాప్టర్లలో హఠాత్తుగా నిర్వహించిన ఆపరేషన్‌లో అక్కడికక్కడే హతమార్చాయి. తర్వాత వచ్చిన అల్‌జవహరి మృతి తర్వాత నాయకత్వం అల్‌ఖైదాలో సందిగ్ధంగానే ఉందని అమెరికా భావిస్తూ వచ్చింది. అగ్రరాజ్యాలు, ఇతర పాశ్చాత్య దేశాల అంచనాలను తల్లకిందులు చేస్తూ ఇపుడు అల్‌ఖైదా సైఫ్ అల్ అదేల్‌ను తెరపైకి తెచ్చింది. ఆయన పేరు ప్రకటించకముందునుంచే అల్ అదేల్ ఉగ్రసంస్థ కార్యకలాపాలను కొనసాగిస్తున్నట్లు కూడా నిఘా వర్గాలు పసిగట్టాయి. ఒకరకంగా చెప్పాలంటే జవహరి తర్వాత అల్‌ఖైదాకు డీఫ్యాక్టో చీఫ్‌గా వ్యవహరిస్తున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా అతడి విడియోలు అతని వివరాలు వెలుగులోకివచ్చాయి. ప్రత్యేకించి అల్‌అదేల్ అమెరికా ఇతర అగ్రరాజ్యాలను హెచ్చరిస్తూనే ఈ ప్రసంగాలు చేసాడు. అంతేకాకుండా అదేల్ ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకరమైన ఉగ్రవాద సంస్థగా అల్‌ఖైదాను తీర్చిదిద్దడంలోనే ఇప్పటి వరకూ తలమునకలయినట్లు తెలుస్తోంది. టాంజానియా, కెన్యాల్లోని అమెరికా రాయబార కార్యాలయాలపై దాడులు జరపడం ద్వారా 224 మంది పౌరులను హతమార్చి, ఐదువేల మందికిపైగా గాయపరిచిన దాడులను అదేల్ వ్యూహరచనలోనే కొనసాగినట్లు ఇప్పటికీ చెపుతారు. అమెరికా ఎఫ్‌బిఐ మోస్ట్‌వాంటెడ్ జాబితాల్లో అదేల్‌ఫోటోలను కూడా ప్రకటించింది. ఆఫ్రికాలో శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నసమయంలోనేఅమెరికా జర్నలిస్టు డేనియల్‌పెర్ల్‌ను 2002లో పాకిస్థాన్‌లో హతమార్చిన అభియోగాలు కూడా ఉన్నాయి. అదేల్ బేస్ మొత్తం ఇరాన్‌లోనే ఉందని ఇప్పటికీ అమెరికా విశ్వసిస్తోంది. అంతేకాకుండా అతనిపై పది మిలియన్ డాలర్ల రివార్డునుకూడా ప్రకటించింది. అల్‌ఖైదా నాయకత్వ మండలిలో అదేల్‌ప్రముఖుడని ఇప్పటికీ ఎఫ్‌బిఐ భావిస్తోంది. హఠాత్తుగా 2003 ఏప్రిల్‌లో అదేల్‌తో పాటు ఇతర అల్‌ఖైదా నాయకులందరినీ ఇరాన్ గృహ నిర్బంధంలోకి పంపించింది. ఇందుకు ప్రతిగా యెమెన్‌లోని ఇరాన్ దౌత్యాధికారిని కిడ్నాప్ చేయడంతో అల్ అదేల్ బయటపడ్డాడు. జీహాది ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే బాధ్యతలు చేపట్టిన అదేల్ తన కెరీర్‌ను 1981లోనే ప్రారంభించాడు. ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ అల్ సాదత్‌ను ఇస్లామిస్ట్ సైనికులు హత్య సంఘటనలో అదేల్ ప్రమేయం ఉందని అప్పటినుంచి ఈజిప్టు నమ్ముతుంది. 9/11 దాడులకుముందునుంచి కూడా సైఫ్ అల్‌అదేల్ మిలిటరీ బ్యాక్‌గ్రౌండ్ అల్‌ఖైదాకు కలిసి వచ్చిందని అగ్రరాజ్యం ఇంటెలిజెన్స్ సమగ్ర సమాచారం సేకరించింది. అల్‌ఖైదా నేతలు అంతం అవుతున్న తరుణంలో పాతతరం గార్డుల్లో ఒకడిగా నిలిచిన అదేల్ సెంట్రల్ కమాండ్ చీఫ్‌గా కొన్నిదశాబ్దాలు పనిచేసాడు. మధ్యప్రాచ్యం, ఆఫ్రికా, ఆసియా దేశాల అల్‌ఖైదా కేడర్‌ను పర్యవేక్షించాడని నిఘావేగుల నివేదికలు చెపుతున్నాయి. ఉగ్రశిబిరాల్లో ఎక్కువగా శిక్షణ, వ్యూహాత్మక కుట్రల్లోనే కొనసాగిన అదేల్ సూడాన్, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్‌లలో కూడా శిక్షణ ఇచ్చాడు. సోమాలియాలోని మొగాదిశులో యుఎస్ హెలికాప్టర్లను మట్టుబెట్టి 18మంది అమెరికా సర్వీస్‌మెన్‌ను చంపిన సంఘటనల్లోకూడా అదేల్‌వ్యూహమే పనిచేసిందని అంచనా. అప్పటినుంచే యుఎస్ యుఎన్ పీస్‌కీపింగ్‌ఫోర్స్ సోమాలియానుంచి వెనుదిరిగింది. చివరకు ఇపుడు అల్‌ఖైదా కొత్తఅధ్యక్షుడిగా వచ్చాడు. ఇందుకోసమే ఇపుడు అల్‌ఖైదా విస్తృతవ్యాప్తి తప్పదన్న భావనతో అమెరికా ఇతర ప్రపంచదేశాలను హెచ్చరించింది. అదేల్ కేవలం అమెరికా జాతీయులను హతమార్చడం, అమెరికా భవనాలను ధ్వంసం చేసేందుకు కుట్రలు చేయవచ్చని ముందుగానే నిఘాసంస్థలు హెచ్చరించాయి. జీహాదీపరంగా అదేల్‌కు ఎంతో అనుభవం ఉంది. పలు ఆపరేషన్లను నిరాఘాటంగా అమలుచేసాడని, అంతేకాకుండా అఫ్ఘనిస్తాన్‌లో సోవియట్ ఆక్రమించిన ప్రాంతాల్లో అరబ్ మిలిటెంట్లతో కలిసి పోరాటం కూడా చేసినట్లు ఎఫ్‌బిఐ నివేదికలు స్పష్టంచేస్తున్నాయి. అందువల్లనే ఉగ్రవిస్తరణ ప్రణాళికల్లో అందెవేసిన చేయిగా మారినందువల్లనే సైఫ్ అల్ అదేల్ ఇపుడు ప్రపంచంలోనే అత్యంత ప్రమాదకర ఉగ్రవాద సంస్థకు చీఫ్‌గా వచ్చినట్లు యుఎస్ అనుమానిస్తోంది. ఏది ఎలా ఉన్నా ఇపుడు అల్‌ఖైదాకు కొత్తచీఫ్ రావడంతో మళ్లీ వ్యూహాలను మార్చి కొత్త పంథాను అనుసరించేందుకు ప్రపంచంలోని అగ్రరాజ్యాలు సిద్ధం అవుతున్నాయని చెప్పకతప్పదు. ●



సైఫ్ అల్ అదేల్

# గ్రామాలకు పట్టుకొమ్మలు సచివాలయాలు!

వి.వి.రమణ

ఆధునిక రాజ్యం సంక్షేమ రాజ్యం, సంక్షేమ రాజ్య భావనను ప్రతిబింబించే ఆర్థిక, సాంఘిక లక్ష్యాలను పేర్కొనడం ఆధునిక రాజ్యాల సంప్రదాయం. ఇదే విషయాన్ని భారత రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలు నొక్కి వక్కాణించాయి. నిర్దేశిక నియమాలు మానవుని 'ఆర్థిక సామాజిక, లక్ష్యాల సముదాయం. వీటి ఉద్దేశం సమాజంలోని అసమానతలను తొలగించి హక్కులను అందరూ అనుభవించడానికి 'నూతన సమాజం రూపకల్పన'కు కృషి చేయడం. ఆ ఆదేశిక సూత్రాల లక్ష్యాలను సాధించడానికి రాష్ట్రంలో గ్రామ, వార్డు సచివాలయాలు ఆ బాధ్యతను తన భుజస్కంధాలపై వేసుకొని ముందుకు స్వారీ చేస్తున్నాయి. గ్రామ, వార్డు సచివాలయాలు సంక్షేమానికి, సేవలకు వారధులుగా పనిచేస్తున్నాయి. ఈ క్రమంలోనే ఈ సచివాలయాలు ముందుగా తమ పరిధిలో ఉన్న అర్హులను గుర్తించడంతో తన బాధ్యతను మొదలు పెడుతుంది. అందుకు రాష్ట్రంలో సుమారుగా 15,004పై సచివాలయాలు ఉన్నాయి. వీటిలో సుమారుగా 1,34,694 మంది ఉద్యోగస్తులు పనిచేస్తున్నారు. అంతేకాకుండా ప్రతి సచివాలయాల కింద ప్రతి 50 ఇళ్లకు సంక్షేమం, సేవలను అందించడానికి 10వ తరగతి చదివిన ఒక వలంటీర్ చొప్పున పనిచేయడానికి రాష్ట్రంలో సుమారుగా 2,53,768 మంది ప్రస్తుతం తమ సేవలను అందిస్తున్నారు. ఏ సచివాలయాల ఉద్దేశ్యం అవినీతి కానీ, వివక్షతకు కానీ అనగా ఏ పార్టీతో కూడా సంబంధం లేకుండా కులం, పలుకుబడి, ధనిక, పేద, లాంటి వివక్షతకు తావులేకుండా పరిపాలనను, సంక్షేమాన్ని, సర్వీసులను ప్రజలందరికీ చేరువ కావాలన్న ఉద్దేశ్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఈ సచివాలయ వ్యవస్థను ప్రజలకు అందుబాటులోకి తీసుకు వచ్చారు. ఈ సచివాలయాలు సుమారు 35 ప్రభుత్వ శాఖలకు సంబంధించిన సుమారుగా 540కు పైగా సేవలను స్థానిక ప్రజలకు అందించగలుగుతున్నాయి. ఇప్పటికే ఈ సచివాలయాల సేవలను పొందని కుటుంబం లేదు అనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా పాలసీ విధానాలను తమకు అనుకూలంగా ఉండేటట్లు, కొన్ని విధానాలను తొక్కిపెడుతూ ఉంటాయి. కానీ ప్రజలకు సేవ చేయడం అనే ఉద్దేశంతోనే సచివాలయాలను ఏర్పాటు చేసి వాటిలో అతి తక్కువ సమయంలోనే లక్షల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగులకు అండగా నిలిచింది జగన్ సర్కార్. అన్ని ఉద్యోగాలను రిక్రూట్మెంట్ చేసి వీళ్ల ద్వారా సంక్షేమానికి, సేవలను ప్రజలకు చేరువ చేసింది ఈ సర్కార్. ఈ సచివాలయాలను రాష్ట్ర ప్రభుత్వానికి మానస పుత్రికలు అని అంటుంటారు. నిజమే ప్రభుత్వం అనగా ప్రజలు, అనగా రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క ప్రజానీకానికి ఇవి మానస పుత్రికలే. ఇది కాదనలేని సత్యం. అందుకనే దేశంలోనే ప్రతి ఒక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సచివాలయాలు ఆదర్శప్రాయంగా నిలిచాయి. అన్నిరకాల డిపార్ట్మెంట్‌లను ఒక్క తాటిపైకి తీసుకొచ్చి ఒక్క ఆఫీసులో కూర్చోబెట్టడం అనగా అన్ని రకాల సేవలను వీటి ద్వారా ప్రజలు స్థానికంగా పొందేందుకు, ఈ గవర్నెన్స్‌ను సులభతరం చేయడం అనేది ఒక గొప్ప విప్లవం అని చెప్పవచ్చు. భావితరాలు మాట్లాడుకునేటప్పుడు సచివాలయ వ్యవస్థ ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత పనితీరు అనే మాట్లాడుకునే సందర్భాలు వస్తాయి. బ్యాంకింగ్ సేవలను కూడా సచివాలయం ద్వారా స్థానిక ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తే వారు సేవింగ్స్‌కు అలవాటుపడడం, దూరంలో ఉన్న బ్యాంకుకు వెళ్లడం వలన ఒకరోజు సమయం వృథా అవ్వకుండా ఉంటుందనే అభిప్రాయం కలుగుతుంది. వెల్ఫేర్‌లో భాగమైన మహిళా కానిస్టేబుళ్లకు ఈ పని అప్పగించవచ్చు. ప్రస్తుతానికి రోజుకు 1 లేదా 2 లక్షల పరిమితితో ఈ పనులను జరిపించవచ్చు. సచివాలయాల పనితీరును అంతర్గతంగా గమనించినట్లయితే ఇవి



మంచి విజయాలు సాధిస్తున్నాయి. సంక్షేమ పథకాల లబ్ధిదారులను గుర్తించగలగడం అనేది కత్తిమీద సాము లాంటిది. అలాంటి పనులను సైతం అవలీలగా చేయగలగడం అనేది ఒక గొప్ప విజయంగా భావించాలి. ఒక సంక్షేమమేకాకుండా సుమారు 540 రకాల ఇతర సర్వీసులను సైతం మండల కేంద్రాలకు ప్రజలు వెళ్లనవసరం లేకుండా సర్వీసులను స్థానికంగా దగ్గర చేయడం అనేది మరో విజయంగా చెప్పవచ్చు. గ్రామీణ ప్రాంతాలలో గ్రామ సచివాలయం, పట్టణాలలో వార్డు సచివాలయం పనిచేస్తున్నాయి. గ్రామ సచివాలయాలలో గ్రామపంచాయతీ కార్యదర్శి ఉంటారు. ఇతను మిగిలిన సిబ్బందిని సమన్వయ పరుస్తూ జనన, మరణ ధ్రువీకరణ, వివాహ ధ్రువీకరణ పత్రాలను ఇచ్చే పనులతోపాటు మిగిలిన అన్నిరకాల పనులపై సమీక్షిస్తూ సమాచారాన్ని మండల, జిల్లా అధికారులకు అందుబాటులో ఉంచుతారు. ఇదే పనిని పట్టణాలలో వార్డు, అడ్మినిస్ట్రేటివ్ సెక్రటరీ నిర్వహిస్తూ ఆస్తిపన్ను, నీటి పన్నులకు ప్రాధాన్యత ఇస్తారు. ఇదే కార్యాలయంలో విఆర్‌ఓ పన్నుల వసూళ్లు, నివాస ధ్రువీకరణ, కుల ధ్రువీకరణ పత్రాలు అందించే బాధ్యతను కలిగి ఉంటారు. వీరితోపాటు విలేజ్ సర్వేయర్ కూడా ఉంటూ గ్రామ సరిహద్దుల పరిరక్షణను ప్రధాన బాధ్యత కలిగి ఉంటారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలను పరిశీలించి ఎప్పటికప్పుడు ఉన్నతాధికారులకు నివేదికలు అందించాలి. ఇదే పనిని వార్డు సచివాలయాలలో వార్డు రెవెన్యూ సెక్రటరీ, ప్లానింగ్ అండ్ రెగ్యులేషన్ సెక్రటరీ నిర్వహిస్తుంటారు. గ్రామ సచివాలయాలలో ఏఎన్‌ఎంలు కూడా అందుబాటులో ఉండి గ్రామ ప్రజలకు, గర్భిణులకు బాలింతలను చూసుకుంటూ ఎప్పటికప్పుడు తమ పర్యవేక్షణ కొనసాగిస్తుంటారు. కరోనా సమయంలో వీరు మరింత బాధ్యతలను తమ భుజాలపై వేసుకొని వ్యాక్సిన్‌లను అందించగలిగారు. ఇదే పనిని వార్డు సచివాలయంలో కూడా ఒక వార్డు హెల్త్ సెక్రటరీ నిర్వహిస్తుంటారు. పుట్టిన బిడ్డలకు వ్యాక్సినేషన్ టీకాలను సైతం వీరు అందిస్తారు. గ్రామంలోని మౌలిక సదుపాయాలైన సిసి రహదారులు, గ్రావెల్ రహదారులు, బిటి రహదారులు, చెరువులు, డ్రైనేజీలు, మంచినీటి సరఫరా పనులను ఇంజినీరింగ్ అసిస్టెంట్లు స్థానికంగా ప్రజలకు అందుబాటులో ఉంటూ నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నాడు-నేడు పనులను కూడా వీరు నిర్వహిస్తుంటారు. ఇదే పనిని వార్డు సచివాలయాలలో వార్డ్ ఎనిమినిటీస్ సెక్రటరీలు నిర్వహిస్తుంటారు. గ్రామాలలో ఉద్యాన పంటల సాగు వివరాలు, రైతుల వివరాలు సేకరించి ఆ పంటలకు సంబంధించి సదుపాయాలను కల్పిస్తుంటారు. విలేజ్ హార్టికల్చర్ అసిస్టెంట్, రైతులకు తగు మార్కెటింగ్ కూడా కల్పించి సబ్సిడీ పథకాలను అర్హులకు అందించగలుగుతున్నారు. గ్రామాలలోని శాంతిభద్రతలు, అలజడుల సమాచారాన్ని ఎప్పటికప్పుడు స్టేషన్‌హౌస్ ఆఫీసర్‌కు తెలియపరుస్తూ తన బాధ్యతలను నిర్వహిస్తుంటారు. మహిళా పోలీసు అండ్ చైల్డ్ వెల్ఫేర్ అసిస్టెంట్ గ్రామంలోని మహిళల సమస్యలను పరిష్కరించి పాఠశాలలో, కళాశాలలో సైబర్ నేరాల నివారణకు చర్యలు చేపడతారు. తప్పిపోయిన ఆడపిల్లల వివరాలను ఐసిడిఎస్ అధికారులకు తెలియ చేస్తుంటారు. ఇదే పనిని వార్డు సచివాలయాలలో ఒక మహిళా కానిస్టేబుల్ ఈ పనిని నిర్వహిస్తుంటారు. గ్రామాల్లో విద్యుత్ సమస్యలను పరిష్కరించడానికి ఎలక్ట్రికల్ అసిస్టెంట్ ఆ సచివాలయాల్లో ఉంటారు. వార్డు సచివాలయాల్లో ఎనర్జీ అసిస్టెంట్ ఉంటారు. కొన్ని సచివాలయాల్లో రైతులకు మల్బరీ తోటల పెంపకంలో సాంకేతిక సలహాలు అందించడానికి విలేజ్ సెరి కల్చర్ అసిస్టెంట్ ఉంటారు. ప్రజల మానస పుత్రికలు ఈ సచివాలయాలు అనుటకు ఇంతకన్నా నిదర్శనం ఉండాలా! అందుకనే వీటిని ఆంధ్రప్రదేశ్‌కు పట్టుకొమ్మలుగా భావించవచ్చు. పరిపాలన నిష్పక్షపాతంగా ఉండాలంటే ఈ వ్యవస్థలో స్థానిక రాజకీయ నాయకుల జోక్యాన్ని తగ్గించాలి. ●

## ఢిల్లీ కార్పొరేషన్ సమావేశం 22వ తేదీకి గవర్నర్ ఆమోదం

### మూడుసార్లు వాయిదాపడి నాలుగోసారి భేటీ అవుతున్న కార్పొరేషన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** మూడుసార్లు వాయిదాలుపడిన ఢిల్లీ మేయర్ ఎన్నికల నిర్వహణకు ఈనెల 22వ తేదీ ప్రత్యేక సమావేశం ఏర్పాటుచేయాలని ఎట్టకేలకు లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సేనా ఆమోదముద్రవేసారు. అదేరోజు మేయర్ డిప్యూటి మేయర్ ఎన్నికతోపాటు ఆరు స్థాయీ సంఘ సభ్యుల ఎన్నికకూడా నిర్వహించేందుకు ఇపుడు అధికారంలోని ఆప్ ప్రభుత్వం నిర్ణయించింది. ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్‌కేజ్రీవాల్ ఈ తేదీలను ప్రతిపాదించారు. సుప్రీంకోర్టు 24 గంటల్లో మొట్టమొదటి మున్సిపల్‌కార్పొరేసన్ సమావేశం నిర్వహించాలని, అందుకు సంబంధించి మేయర్, డిప్యూటిమేయర్‌స్థాయీ సంఘం సభ్యుల ఎన్నికకకు తేదీలు నిర్వహించాలని కూడా ఆదేశాలు జారీచేసింది. ఎన్నికలు జరిగిన తొలిసమావేశంలోనే మేయర్, డిప్యూటి మేయర్‌ల ఎన్నికలు జరగాలి. అయితే మున్సిపల్ ఎన్నికలు జరిగిన రెండునెలలు కావస్తున్నా ఇప్పటికీ జరగలేదు. గత ఏడాది డిసెంబరు నాల్గవ తేదీ ఎన్నికలు జరిగితే రెండునెలలు గడిచినా జరక్కపోవడంతో ఆప్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. గడచిన మూడు సందర్భాల్లోను మున్సిపల్ కార్పొరేషన్‌కు మేయర్, డిప్యూటిమేయర్ ఎన్నికలు జరగలేదు. బిజెపి కౌన్సిలర్లు, ఆప్ కౌన్సిలర్లు పరస్పరం వాగ్వాదాలకు దిగారు. నామినేటెడ్ సభ్యుల ఓటింగ్ హక్కులపై ఇద్దరిమధ్య వాగ్వాదమే నడిచింది. మొదటి సమావేశం జనవరి ఆరవ తేదీ జరిగింది. ఆ తర్వాత మరో రెండుపర్యాయాలు వాయిదా పడింది. 250 మంది సభ్యులున్న మున్సిపల్‌కార్పొరేషన్‌లో ఆప్‌కు 134 మంది కౌన్సిలర్ల మెజార్టీ వచ్చింది. బిజెపి నామినేటెడ్ సభ్యులకు ఓటింగ్ హక్కులు లేకుండాచేస్తే బిజెపి మేయర్‌పీఠంపై రావచ్చన్న వ్యూహంతో వారికి ఓటింగ్ హక్కులుండకూడదని వాదించింది. ఎన్నికల్లో బిజెపికి 104 స్థానాలు లభించాయి.



## జార్జ్ సోరోస్ వ్యాఖ్యలపై విదేశాంగమంత్రి జైశంకర్ ఆగ్రహం

### వయసు మళ్లిన బిలియనీర్ చెప్పినట్లే ఉండాలా? అంటూ జైశంకర్ మండిపాటు



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** ప్రధాని నరేంద్రమోడీని ఉద్దేశించి అమెరికా పెట్టుబడిదారుడు జార్జ్ సోరోస్ చేసిన వ్యాఖ్యలపై భారత విదేశాంగమంత్రి ఎస్. జైశంకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జార్జ్ సోరోస్‌కు వయసు మళ్లింది. బిలియనీర్, మూర్ఖమైన అభిప్రాయాలు కలిగిన వ్యక్తి. న్యూయార్క్‌లో ఉండే ఈ వ్యక్తి..ప్రపంచం మొత్తం ఎలా పని చేయాలో తన అభిప్రాయాలే నిర్ణయించాలని ఇంకా ఆలోచిస్తున్నారు. ఇలాంటివారు తమకు అనుకూల కథనాలు రూపొందించడం కోసం పెట్టుబడులు పెడుతుంటారు. వారు తమకు అనుకూల వ్యక్తి అధికారంలోకి వస్తే.. ఎన్నికలు సక్రమంగా జరిగాయంటారు. లేదంటే అవకతవకలు జరిగాయంటారు. స్వేచ్ఛా సమాజం అనే పేరుతో ఈ వాదనలు చేస్తుంటార్ను అని జైశంకర్ విమర్శించారు. గురువారం జర్మనీలోని మ్యూనిక్ భద్రతా సదస్సులో ప్రసంగించిన జార్జ్ సోరోస్..హిండెన్ బర్గ్ నివేదిక అనంతరం భారత స్టాక్ మార్కెట్‌లో జరిగిన పరిణామాలను ప్రస్తావించారు. ఆ నివేదిక తర్వాత అదానీ గ్రూప్ షేర్లు భారీగా పతనం కావడాన్ని గుర్తు చేస్తూ..ప్రధాని మోడీ మౌనం వీడి సమాధానం చెప్పాలని వ్యాఖ్యానించారు. మోడీ, అదానీ చాలా సన్నిహితులు. వారి భవితవ్యం ఒకరితో ఒకరికి ముడిపడి ఉంది. అదానీ గ్రూప్ స్టాక్ మార్కెట్‌లో అవకతవకలకు పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. ఆయన సంస్థల షేర్లు పేకమేడలా కూలిపోయాయి. ఈ వ్యవహారంలో ప్రధాని మోడీ మౌనంగా ఉన్నారు. ఈ అంశంలో విదేశీ పెట్టుబడిదారులతోపాటు దేశంలోని పార్లమెంట్ నుంచి వస్తున్న ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పాల్సి అని జార్జ్ సోరోస్ అన్నారు. గౌతమ్ అదానీ విషయంలో జరుగుతున్న పరిణామాలు భారత ప్రభుత్వంలో మోడీ పట్టును బలహీనపరిచే అవకాశమున్నదని, దాంతో దేశంలో ప్రజాస్వామ్యం పునరుద్ధరణకు తలుపులు తెరుచుకుంటాయని కూడా జార్జ్ సోరోస్ వ్యాఖ్యానించారు. భారత్ ప్రజాస్వామ్య దేశమైనప్పటికీ మోడీ మాత్రం ప్రజాస్వామ్యవాది కాదని కూడా ఆయన అన్నారు. సోరోస్ వ్యాఖ్యల పట్ల బిజెపివర్గాల్లో ఆగ్రహం వ్యక్తమవుతోంది. ఇప్పటికే మరో కేంద్రమంత్రి స్మృతీ ఇరానీ కూడా జార్జ్ సోరోస్‌ను విమర్శిస్తూ..విదేశీయుల జోక్యాన్ని సహించబోమంటూ హెచ్చరించారు. జార్జ్ సోరోస్ వ్యాఖ్యలపై కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఆర్థికమంత్రి పి.చిదంబరం తనదైన రీతిలో స్పందించారు. సోరోస్ గతంలోనూ, ఇప్పుడూ చెప్పినవాటిలో చాలా అంశాలతో తాను ఏకీభవించనని చిదంబరం అన్నారు. అయితే, ఆయన వ్యాఖ్యలను భారత్‌లో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాన్ని కూల్చే ప్రయత్నం అని బిజెపి ఆపాదించడం తుంటరిగా ఉన్నదని చిదంబరం విమర్శించారు. ప్రభుత్వంలో ఎవరు ఉండాలి, ఎవరు బయటకు పోవాలి అనేది భారత ప్రజలు నిర్ణయిస్తారు. 92 యేళ్ల వృద్ధుడైన ఓ విదేశీ ధనవంతుడు దారితప్పి చేసిన ప్రకటనతో కూలిపోయేంత బలహీనంగా మోడీ ప్రభుత్వం ఉన్నదని తనకు తెలియదంటూ చిదంబరం ఎద్దేవా చేశారు.



## యుపిలో తయారయ్యే ఫిరంగులు గర్జించడం మొదలైతే

### ప్రపంచ పటంలో పాక్ ఉండదు

### యోగి ఆదిత్యనాథ్

**లక్నో, ఫిబ్రవరి 18:** ఉత్తర్‌ప్రదేశ్‌లో రక్షణ కారిడార్ అందుబాటులోకి రానుండటంపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కీలక వ్యాఖ్యలు చేశారు. అక్కడ తయారయ్యే ఫిరంగులు గర్జించడం మొదలు పెడితే..ప్రపంచపటం నుంచి పాకిస్థాన్ దానంతట అదే మాయమవుతుందన్నారు. బుందేల్‌ఖండ్ ప్రాంతం బాందాజిల్లాలో నిర్వహించిన కలింజార్ మహోత్సవ్ ప్రారంభ వేడుకల్లో యోగి ప్రసంగించారు. బుందేల్‌ఖండ్‌ను అభివృద్ధి చేయడానికి బుందేల్‌ఖండ్ ఎక్స్‌ప్రెస్ హైవేను నిర్మించినట్లు ఆయన గుర్తు చేశారు. దాంతో, చిత్రకూట్..ఢిల్లీ మధ్య ప్రయాణ సమయం ఐదున్నర గంటలు తగ్గిందన్నారు. చిత్రకూట్‌లో త్వరలో ఎయిర్‌పోర్టు నిర్మాణం కూడా జరుగుతుందని యోగి తెలిపారు. రక్షణ కారిడార్ నిర్మాణం జరుగుతోందన్న ఆయన అక్కడ తయారైన ఫిరంగులు గర్జించడం ప్రారంభిస్తే..పాక్ గుండెల్లో వణుకు పుట్టడం ఖాయమన్నారు. భారత్ ఏరోస్పేస్ రక్షణ విభాగాల కోసం విదేశీ సరఫరాదారులపై ఆధారపడటాన్ని తగ్గించేందుకు ఉత్తర్‌ప్రదేశ్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్(యుపిడిఐసి)ని ఏర్పాటు చేశారు. రూ.3700 కోట్ల అంచనాతో ఈ ప్రాజెక్టును 2018 ఆగస్టులో ప్రారంభించారు. ఈ కారిడార్ కోసం ఆగ్రా, అలీగఢ్, చిత్రకూట్, ఝాన్సీ, కాన్పూర్,

## మోడీకి బానిసగా మారిన ఎన్నికల సంఘం

### శివసేన నేత ఉద్ధవ్‌థాకరే

**ముంబయి, ఫిబ్రవరి 18:** కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాని మోడీకి బానిసగా మారిందని, గతంలో ఎన్నడూ లేనివిధంగా వ్యవహరించిందని మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్‌థాకరే ఆగ్రహావేశాలు వ్యక్తంచేసారు. పార్టీపేరు, పార్టీ గుర్తును కూడా తన వైరి వర్గానికి కేటాయించి ఘోర తప్పిదంచేసిందని ఆయన మండిపడ్డారు. పార్టీ కార్యకర్తలందరూ సంయమనంతో వ్యవహరించాలని విజ్ఞప్తిచేసారు. ముంబయిలోని మాతోశ్రీ నివాసం వద్ద భారీ ఎత్తున గుమికూడిన పార్టీ కార్యకర్తలు అభిమానులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. తన కారు పైనుంచే ఆయన మాట్లాడుతూ తన తండ్రి బాల్‌థాకరే ప్రసంగించినట్లే ఆయన కూడా నేడు కారు టాప్‌పైనుంచే మాట్లాడారు. పార్టీ గుర్తు చోరీచేసారని, ఆ దొంగకు సరైన గుణపాఠం చెప్పాలని థాకరే



అన్నారు. దేశంలోప్రజాస్వామ్యం క్షీణించిపోతున్నదని, స్వతంత్రంగా వ్యవహరించాల్సిన కేంద్ర ఎన్నికల సంఘం నరేంద్రమోడీకి తొత్తుగాను, బానిసగాను మారిపోయిందని ఆయన ధ్వజమెత్తారు. ముందస్తు వ్యూహంతోనే ఎన్నికల సంఘం తన ప్రత్యర్థులకు మేలుచేయాలని చూసినపుడు ఈ ఫార్సు డ్రామా అంతా దేనికని డాక్యుమెంట్లు, అఫిడవిట్లు ఇవ్వాలని కోరడం దేనికని, విచారణ ఇక ఎందుకని ఆయన మండిపడ్డారు. ఎన్నికలసంఘం ఉత్తర్వులు వెబ్‌సైట్‌లో అప్‌లోడ్‌కావడానికి ముందే మహారాష్ట్ర డిప్యూటి సిఎం ప్రకటించారని, ఎన్నికల సంఘం ఉత్తర్వులు షిండేకు అనుకూలంగా ఉంటాయని చెప్పారని దీన్నిబట్టే ఎన్నికల సంఘం వ్యవహారశైలి తెలుస్తోందన్నారు. ఈసీ నిర్ణయం ప్రకటించకముందే బిజెపి నాయకులకు ఎలా తెలుస్తుందనిఆయన ప్రశ్నించారు. దీన్నిబట్టే అన్ని సంస్థలు, వ్యవస్థలను బిజెపి దుర్వినియోగంచేస్తోందని తెలుస్తోందన్నారు. ఎన్నికల సంఘం వాళ్ల రాజకీయ బాస్‌లు చెప్పినట్లుగా తలాడిస్తోందన్నారు సుప్రీంకోర్టు తుది ఉత్తర్వులు వచ్చేంతవరకూ ఎన్నికల సంఘం తుది ఉత్తర్వులు ఇవ్వవద్దని కోరామని 16 మంది శివసేన ఎమ్మెల్యేల అనర్హత వేటుపై తీర్పు వచ్చేంతవరకూ వేచి చూడాలనికోరామని అయినా కూడా ఈసీ హడావిడిగా ఉత్తర్వులు జారీచేసిందన్నారు. ఉప ఎన్నికలు జరుగుతునానయని, ఎన్నికల నియమావళి అమలులో ఉందని,ఎన్నికలసంఘం హడావిడిగా ఉత్తర్వులు జారీచేసి ప్రకటించిందనిఆరోపించారు. స్వతంత్ర సంస్థలన్నింటినీ బిజెపి తన గుప్పెట్లోకి మార్చుకుని దుర్వినియోగంచేస్తోందన్నారు. 75వ స్వాతంత్ర్యదినోత్సవంలోకి ప్రవేశించిన భారతావనిలో నేడు ఏంజరుగుతుందో చూస్తే సిగ్గుచేటుగా ఉందన్నారు. ఒక్క భారతీయ న్యాయవ్యవస్థపై మాత్రమే ఇపుడు ఎంతోకొంత విశ్వాసం ఉందని ఆ వ్యవస్థను కూడా నిర్వీర్యంచేసే కుట్రలు కొనసాగుతున్నాయన్నారు. అత్యవసరపరిస్థితిని ప్రకటించకుండానే అప్రకటిత వ్యవస్థను నడిపిస్తున్నారని అన్నారు. ప్రజాకోర్టులోకి వెళతామని, ప్రజలమద్దతు పొందుతామని, 1960లో తన తండ్రి రూపొందించిన విధంగానే శివసేనను నిర్మిస్తామని ఆయన అన్నారు. నేడు ఎన్నికల సంఘం ఒక దొంగను రాజుగా గుర్తించిందని, అయితే దొంగ ఎప్పటికీ దొంగగానే ఉంటాడన్నది ఈసీ గుర్తించాలని సూచించారు. అతి త్వరలోనే వృద్ధిలోకి వస్తామని, ఎన్నికలసంఘం ఉత్తర్వులపై మహారాష్ట్రప్రజలు గుణపాఠం చెపుతారన్నారు. దొంగిలించిన గుర్తుతోనే ప్రజలమధ్యకువస్తే తాము మండే జ్వాలతోనే ఎదుర్కొంటామని హెచ్చరించారు. షిండేకు వ్యతిరేకంగా థాకరే వర్గీయులు భారీ సంఖ్యలో మాతోశ్రీకి చేరుకుని షిండేకు వ్యతిరేకంగా నినాదాలు చేసారు.

## ప్రపంచదేశాల్లో 67.85కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 67.90 లక్షలకు చేరుతున్న మరణాలు

**జెనీవా, ఫిబ్రవరి 18:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు పెరుగుతూపోతున్నాయి. చిన్నచిన్నదేశాల్లో అయితే ఈ పెరుగుదల మరింత కలవరం కలిగిస్తోంది. శనివారం నాటికి ప్రపంచ దేశాల్లో మొత్తం 67.85కోట్లమందికికరోనాసోకి వారిలో 67.90 లక్షలమంది చనిపోయారు. మరో 40,878 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.11 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.06 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.58 కోట్లమందికికరోనాసోకి వారిలో 20.14 లక్షలమంది చనిపోయారు. మరో 6443 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.13 కోట్లకుపైగా నమోదుకాగా మరో 24.54 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తోసతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.42 కోట్లకుపైగా కరోనాకేసులునమోదుకాగా వారిలో 16.07 లక్షలమందిచనిపోయారు. మరో 8032 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.93 కోట్లకుపైగా నమోదుకాగా మరో 32.46 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటంచేస్తున్నట్లు తెలుస్తోంది. ఆసియా దేశాల్లో మొత్తం 21.39 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.34 లక్షలమందిచనిపోయారు. మరో 15,573 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.84 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.39 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.79 కోట్లమందికికరోనాసోకి 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,212 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,379 మంది ఇప్పటికీ వైరస్‌తో ఆసుపత్రుల్లో సతమతం అవుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,562 మందిచనిపోయారు. రికవరీలు 1.20 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,61,030 మంది ఇప్పటికీ వైరస్‌తోపోరాడుతున్నట్లు తేలింది. ఇక 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.39 కోట్లకుపైగా కరోనా బాధితులున్నారు. వారిలో 25,943 మందిచనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,19,231 మందిపరిస్థితి ఇప్పటికీ విషమంగా ఉన్నట్లు తేలింది.



## వచ్చేవారం భారత్‌కు యుఎస్ ఆర్థిక మంత్రి రాక

### ప్రపంచ ఆర్థికవృద్ధిపైనే ఫోకస్

**వాషింగ్టన్, ఫిబ్రవరి 18:** అమెరికా ఆర్థిక మంత్రి జన్నెట్ యెల్లెన్ వచ్చే వారం భారత్‌లో పర్యటిస్తున్నారు. జి20 ఆర్థికమంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు ఆమె భారత్‌కు రానున్నారు. భారత్ అధ్యక్షతన జి20 సమావేశాలు జరగనున్న సంగతి తెలిసిందే ఇందులోభాగంగానే జి20 దేశాల ఆర్థికమంత్రులు, కేంద్ర బ్యాంకుల గవర్నర్లతో సమావేశం జరగనున్నది. ఈ భేటీలోనే యెల్లెన్ రష్యా ఉక్రెయిన్‌పై దండయాత్ర అంశాన్ని కూడా ప్రస్తావించనున్నట్లు తేలింది. యుద్ధప్రభావాలను దేశాలు ఎదుర్కొంటాయోకూడా ఆమె వివరించనున్నట్లు తెలుస్తోంది. ప్రపంచ ఆర్థికవ్యవస్థ మరింతగా వృద్ధిలోకి వచ్చేవిధంగా కార్యాచరణ, ఎదురుకానున్న సవాళ్లు, రష్యా ఉక్రెయిన్ యుద్ధంతో ఎదురయ్యే ఆర్థిక విపత్తులపై ఆమె జి20 దేశాల ఆర్థికమంత్రులతో చర్చలు జరుపుతారని తేలింది. ఆర్థిక అంశాలపైనే కాకుండా జన్నెట్ ఎల్లెన్ ఇతర ద్వైపాక్షిక సమావేశాల్లోకూడా పాల్గొంటారు. ఆమెతోపాటు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, యుకె ఆర్తికమంత్రి జెరేమీ హంట్‌లు కూడా వివిధ సమావేశాల్లో పాల్గొంటారు.

## ఎంపాస్‌పోర్టు పోలీస్‌యాప్‌తో ఐదురోజుల్లోనే తనిఖీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** కొత్తపాస్‌పోర్టుల జారీ ప్రక్రియ మరింత సులభతరం అవుతోంది. ఇకపై పాస్‌పోర్టు పరిశీలన కేవలం ఐదురోజుల్లోనే జరుగుతుందని ఇప్పటివరకూ 15 రోజులు ఉండే వ్యవధి ఇకపై ఐదురోజులు మాత్రమే ఉంటుందని విదేశాంగశాఖప్రకటించింది. పాస్‌పోర్టు దరఖాస్తులపై పోలీస్ పరిశీలనను మరింత సులభతరంచేసేందుకు ఎంపాస్‌పోర్టు పోలీస్‌యాప్‌ను ప్రారంభించినట్లు విదేశాంగశాఖప్రకటించింది. మొత్తం ప్రక్రియ ఐదురోజుల్లోనే పూర్తి అవుతుందని విదేశాంగశాఖ అధికారులు వెల్లడించారు. మొత్తం 350 మొబైల్ టాబ్లెట్లు పోలీస్ స్పెషల్‌బ్రాంచ్ ఢిల్లీపోలీసులకు అందించినట్లు తెలిపారు. కాగితరహిత పరిశీలనతోనే పూర్తిచేస్తారని అన్నారు. అయితే ఇది కేవలం ఢిల్లీ నగరానికే పరిమితమా లేక దేశం మొత్తం అమలవుతుందా అన్నది విదేశాంగశాఖ వివరించలేదు. డిజిటల్ పరిశీలనతో మరింత పారదర్శకంగా పరిశీలన విచారణజరుగుతుందని పోలీస్ టెక్నాలజీమిషన్ సాయంతోనే స్మార్ట్‌పోలీసింగ్ వ్యవస్థలో ఇదొక భాగంగా ఉన్నట్లు తెలిపారు. ముందురోజు



హోంమంత్రి అమిత్‌షా 76వ పోలీస్ రైజింగ్‌డే సందర్భంగా స్మార్ట్‌పోలీసింగ్‌కు ప్రాధాన్యతనిస్తున్నట్లు తెలిపారు. పాస్‌పోర్టు పరిశీలనకు పోలీస్ పరిశీలన అనేది తప్పనిసరి అవుతున్నది. డిజిటల్ ఇండియాతో పాస్‌పోర్టుల జారీలో కూడా సులభతర ప్రక్రియ అమలవుతుదందని, విధినిర్వహణ మరింత సులువవుతున్నదని ప్రాంతీయ పాస్‌పోర్టులపై భారం కూడా పడదని విదేశాంగశాఖ వెల్లడించింది. పాస్‌పోర్టు కోసం పోలీస్ క్లియరెన్స్ సర్టిఫికేట్లు కూడా సులువవుతాయన్నారు. ఈ పనిసికోసం వివిధ రకాలుగా విధానాలు అమలయ్యాయి. పోలీస్ అధికారి దరఖాస్తులో చూపించిన ఇంటికి వ్యక్తిగతంగా వెళ్లి సమాచారం మొత్తంసేకరించి తనిఖీ చేసేవారని, ఆతర్వాతనే పోలీస్ స్టేషన్‌నుంచి పాస్‌పోర్టు కార్యాలయానికి నోటిఫికేషన్ వెళ్లేదని అభ్యర్థులకుజారీ అవుతుండేది.



## మార్చి 25నుంచి కేదార్‌నాథ్ దర్శనం

### ఉదయం నుంచి సందర్శకులకు అనుమతి

**డెహ్రాడూన్, ఫిబ్రవరి 18:** ఉత్తరాఖండ్‌లోని ఎగువ గర్హ్వాల్ పర్వతశ్రేణుల్లో ఉన్న కేదార్‌నాథ్ మందిరాన్ని వచ్చేనెల 25వ తేదీ తెరిచేందుకు ఉత్తరాఖండ్‌ప్రభుత్వం నిర్ణయించింది. శీతాకాలం ఆరునెలలపాటు మూసివేసి ఉండే ఈ మందిరాన్ని మరో వేసవి కాలంలో తెరిచి ఉంచుతారు. హిమాలయ పర్వతశ్రేణుల్లో ఉన్న ఈ మందిరం లో దేవుడి దర్శనం ఉదయం ఆరున్నర గంటలనుంచి ప్రారంభం అవుతుందని బద్రినాథ్‌కేదార్‌నాథ్ మందిర్ సమితి వెల్లడించింది. శనివారం ఉఃమఠ్‌లో ఓంకారేశ్వర్ దేవాలయంలోజరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ తేదీలు సమయం ప్రకటించారు. మహాశివరాత్రి పర్వదినాన వెల్లడించాలనినిర్ణయించామని ఆలయకమిటీ వెల్లడించింది. ఈ కార్యక్రమంలో బద్రినాథ్‌కేదార్‌నాథ్‌మందిరమండలి (బికెటిసి') ప్రతినిధులు కూడా హాజరయ్యారు. తీర్థ్‌పురోహిత్‌లు, జిల్లా అధికారులు సైతం పాల్గొన్నారు. ఈ మందిరంలో ఉండే శివుని విగ్రహాన్ని ఆలయం ఆరునెలలపాటు మూసివేసిన సమయంలో దిగువ ప్రాంతంలో ఉన్న ఉఃమఠ్‌లోని ఓంకారేఋశ్వర మందిరాని తీసుకువస్తారు. బద్రినాథ్, గంగోత్రి, యమునోత్రిలను కూడా వచ్చేనెల 22, 27 తేదీల్లో తెరిచేందుకు నిర్ణయించారు. చార్‌ధామ్ మందిరాలుగా పేర్కొనకే కేదార్‌నాథ్‌తోకలిపిన ఈ మందిరాలను ప్రతి ఏటా అక్టోబరు నవంబరుల్లో విపరీతమైన మంచు వాతావరణం కారణంగామూసివేస్తారు. తిరిగి ఏప్రిల్‌నెలలోనే తెరవడం ఆనవాయితీగా వస్తోంది.

## మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి సిసోడియాకు సిబిఐ సమన్లు

### నేటి ఉదయం విచారించనున్న అధికారులు

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** మద్యం కుంభకోణం కేసులో ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాకు సిబిఐ మరోసారి సమన్లు జారీ చేసింది. ఫిబ్రవరి 19న ఉదయం సిబిఐ కేంద్ర కార్యాలయానికి రావాలని నోటీస్ జారీ చేసింది. ఇప్పటివరకు ఈ కేసులో సిబిఐ దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌లో సిసోడియా పేరు లేదు. కాగా, సిబిఐ తాజాగా సేకరించిన ఆధారాలతో ఆయణ్ని ప్రశ్నించేందుకు నోటీస్ జారీ చేశామని ఆ దర్యాప్తు సంస్థ వర్గాలు తెలిపాయి. తనకు సమన్లు జారీ చేయడంతో సిసోడియా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. మద్యం కుంభకోణంలో విచారణకు రావాలని సిబిఐ నన్ను మరోసారి పిలిచింది. నాకు వ్యతిరేకంగా వారు(కేంద్ర ప్రభుత్వం) సిబిఐ, ఇడిలకు ఉన్న పూర్తిస్థాయి అధికారాలను ఉపయోగిస్తున్నారు. సిబిఐ అధికారులు గతంలో నా ఇంట్లో పలుమార్లు సోదాలు చేశారు. నా బ్యాంక్ లాకర్‌నూ తనిఖీ చేశారు. అందులో వారికి ఏమీ దొరకలేదు. ఢిల్లీలోని పిల్లలకు ఉత్తమ విద్యను అందించేందుకు నేను ప్రయత్నిస్తున్నా. నన్ను అడ్డుకోవాలని వారు చూస్తున్నారు. విచారణకు నేను ఎప్పుడూ సహకరిస్తూనే ఉంటాన్ను అని సిసోడియా ట్వీట్ చేశారు. ఈ కేసులో సిసోడియాను సిబిఐ గతంలోనూ విచారించింది. గతేడాది అక్టోబర్‌లో 9 గంటలపాటు ఆయణ్ని అధికారులు ప్రశ్నించారు. ఢిల్లీ మద్యం కుంభకోణంలో సిసోడియా పాత్ర ఉన్నట్లు ఆరోపణలొచ్చాయి. దాంతో, ఆయనపై కేసు నమోదు చేసిన సిబిఐ దర్యాప్తు జరుపుతోంది. సిసోడియా సన్నిహితుడైన విజయ్ నాయర్‌ను ఇప్పటికే అరెస్ట్ చేసింది.

## ఒక్కరోజులో కరోనా కేసులు 117

### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,84,775

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఫిబ్రవరి18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 117 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,84,775 కి చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,151మంది కోలుకోగా 1867మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,757కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,361కి చేరగా,79,88,844 మంది వరకు కోలుకున్నారు.1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,297కి చేరింది.అందులో 67,57,466మంది కోలుకున్నారు.71,580మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,349చేరింది.అందులో 40,32,887మంది కోలుకున్నారు.40,310మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,758కి చేరింది.అందులో 35,56,666 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

## ప్రైవేటీకరణకన్నా ముందే ఎయిరిండియా బెటర్

### ఇక ఆ విమానాల్లో ప్రయాణించను

### ప్రధానమంత్రి ఆర్థిక సలహాదారు వివేక్‌దెబ్రాయ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** ప్రస్తుతం టాటాల ఆధీనంలోకి వెళ్లిపోయిన ఎయిరిండియాపై ప్రధానమంత్రి ఆర్థిక సలహా మండలి ఛైర్మన్ వివేక్ దెబ్రాయ్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఎయిరిండియాతో విసిగిపోయామని, ప్రైవేటీకరణ కంటే ముందే ఆ విమానయాన సంస్థ మెరుగ్గా ఉన్నదన్నారు. ముంబయి నుంచి ఢిల్లీ వెళ్లాల్సిన ఎయిరిండియా విమానం ఆలస్యమవడంతో వివేక్ ట్విట్టర్ వేదికగా ఎయిరిండియాపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇకపై తాను ఎయిరిండియాలో ప్రయాణించబోనన్నారు. ఎయిరిండియాతో విసిగిపోయా..ఈ ఎయిర్‌లైన్‌కు చెందిన విమానంలో ఢిల్లీకి టికెట్ బుక్ చేసుకున్నా..సాయంత్రం 4.35 గంటలకు విమానం బయలుదేరాల్సి ఉంది. కానీ, విమానం ఆలస్యమైంది. దానికి సంబంధించి ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. ప్రైవేటీకరణకు ముందే ఈ సంస్థ సేవలు మెరుగ్గా ఉండేవ్వి అంటూ వివేక్ ప్రస్తుత యాజమాన్యాన్ని విమర్శించారు. ఎక్కువ విమానాలను ఆర్డర్ చేసినంత మాత్రాన విమాన సేవలు వాటంతట అవే మెరుగుపడవని ఆయన మరో ట్వీట్‌లో ఎద్దేవా చేశారు. దీనిపై ఎయిరిండియా సమాధానమిచ్చింది. నిర్వహణ కారణాల వల్ల ఆలస్యమైందని తెలిపింది. ప్రయాణీకులకు సాయం చేయడానికి తమ అధికారులు




నిరంతరం శ్రమిస్తూనే ఉంటారని తెలిపింది. ఎయిర్‌లైన్ సమాధానం పట్ల వివేక్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎయిరిండియా సిబ్బంది ప్రయాణీకులకు ఎలాంటి సాయం చేయలేదని మండిపడ్డారు. సంస్థ తీరు పట్ల ప్రయాణీకుల్లో ఆగ్రహం వ్యక్తమవుతోందన్నారు. ఏడు దశాబ్దాలుగా ప్రభుత్వ ఆధీనంలో ఉన్న ఎయిరిండియా గతేడాది జనవరిలో టాటా గ్రూప్ ఆధీనంలోకి వెళ్లింది.

ఇటీవల ఆ సంస్థ 470 విమానాల కొనుగోలుకు ఎయిర్‌బస్, బోయింగ్ సంస్థలకు ఆర్డర్ ఇచ్చింది.

## పాక్ ఏదో ఒకరోజు తాలిబన్ల చేతికి

### బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమానస్రీన్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** తాలిబన్ల చేతికి పాకిస్థాన్ ఏదో ఒకరోజు వెళ్తుందని బంగ్లాదేశ్‌కు చెందిన ప్రముఖ రచయిత్రి తస్లీమా నస్రీన్ అన్నారు. కరాచీలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్‌పై శుక్రవారం జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటనలో పలువురు భద్రతా సిబ్బందితోపాటు తెహ్రీక్ ఇ తాలిబన్‌కు చెందిన ఐదుగురు ఉగ్రవాదులు చనిపోయారు. ఈ ఘటనపై తస్లీమా తన అభిప్రాయాలను ట్వీట్ చేస్తూ..పాకిస్థాన్‌ను ఉగ్రవాద దేశంగా మార్చేందుకు ఐఎస్ఐఎస్ అవసరం లేదని, పాకిస్థానీ తాలిబన్లు ఆ పని చేయగలరని పేర్కొన్నారు. ఏదో ఒకరోజు పాకిస్థాన్‌ను తాలిబన్లు స్వాధీనం చేసుకున్నా తాను ఆశ్చర్యపోనని ట్వీట్ చేశారు. ఇస్లాం మతంలోని ఛాందసవాదాన్ని వ్యతిరేకించే తస్లీమాకు పలు మతోన్మాత సంస్థల నుంచి బెదిరింపులున్నాయి. దాంతో, ఆమె 1994లో బంగ్లాదేశ్‌ను వీడి ప్రవాస జీవితం గడుపుతున్నారు. తెహ్రీక్ ఇ తాలిబన్ పాకిస్థాన్ సంస్థను పాక్ తాలిబన్ సంస్థగా వ్యవహరిస్తారు. అటు అఫ్ఘానిస్థాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఇటు పాక్‌లో ఈ సంస్థ దాడులు ఉధృతమయ్యాయి. దాంతో, అఫ్ఘాన్‌లోని తాలిబన్ ప్రభుత్వంతో పాక్ తాలిబన్లకు లింకులున్నట్లు భావిస్తున్నారు. ఈ యేడాది జనవరి 30న ఇదే సంస్థకు చెందిన ఆత్మాహుతి దళసభ్యుడు ఒకరు పెషావర్‌లోని పోలీస్ హెడ్‌క్వార్టర్స్ ప్రాంగణంలో ఉన్న మసీదులో తనను తాను పేల్చుకోవడంతో 80మంది చనిపోయారు. మధ్యాహ్నం ప్రార్థనల సమయంలో ఈ ఆత్మాహుతి దాడి జరిగింది. మృతుల్లో అధికభాగం పోలీస్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.



# కపిలేశ్వర ఆలయంలో వేడుకగా భోగితేరు

## వేకువజామున శాస్త్రోక్తంగా లింగోద్భవ అభిషేకం



**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని ప్రముఖ శైవాలయం కపిలేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో శనివారం ఉదయం వేడుకగా "భోగితేరు"జరిగింది. ఉదయం మహాశివరాత్రి ప్రత్యేక పూజలుఅందుకున్న కపిలేశ్వరస్వామి ఉత్సవమూర్తిసోమస్కంధమూర్తిని విశేష ఆభరణాలతోఅలంకరించి భోగితేరుపై అధిరోహింపజేశారు. ఆలయం వద్ద నుండి పురవీధుల్లో భోగితేరు భక్తుల శివనామస్మరణల మధ్య సాగింది. తేరుముందు భజనమండళ్ల కోలాటలు, భజనలు, మంగళవాయిద్యాలు నడిచాయి. ఆత్మరథికుడు, శరీరమే రథం. బుద్ది సారధి, మనస్సు పగ్గం.ఇంద్రియాలే గుర్రాలు.విషయాలే వీధులు. ఈ రీతిలో శరీరాన్ని రథంతో పోల్చడంతో స్థూల శరీరం వేరని, సూక్ష్మ శరీరం వేరని, అందుకు భిన్నమైన ఆత్మానాత్మ వివేకం కలుగుతుంది. -రాత్రి వేడుకగా అధికారనందివాహనం: మహాశివరాత్రి పర్వదినం వేడుకల్లో భాగంగా శనివారం రాత్రి సోమస్కందమూర్తి తన అధికారనందిని వాహనంగా చేసుకుని ఊరేగారు. శివుడికి నంది వాహనం. నంది మెడలో గంటలు ధరించి,కాళ్ళకు గజ్జలతో గలగల మంటూ సవ్వడిచేస్తూ స్వామివారికి వీనులవిందు చేస్తూ ఊరేగారు. ఈ కార్యక్రమాల్లో ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, ఏఇఓ పార్థసారధి, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, భక్తులు పాల్గొన్నారు. -తెల్లవారుజామున శాస్త్రోక్తంగా లింగోద్భవఅభిషేకం: తిరుపతి కపిలేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పర్వదినం వేడుక అనంతరం ఆదివారం వేకువజామున 12గంటల నుంచి 4గంటల వరకు లింగోద్భవకాల అభిషేకం నిర్వహించారు. ఈ లింగోద్భవ అభిషేకం విశిష్టత ఉంది. టిటిడి జెఇఓ సదాభార్గవి, వీరబ్రహ్మం, ఆలయ అధికారులు పాల్గొన్నారు.మహాశివరాత్రి పర్వదినాన శనివారం వేకువజామున ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులకు సర్వదర్శనం ప్రశాంతంగా చేయించారు. ఆలయంలో ప్రత్యేకంగా క్యూలైన్లు, చలువపందిళ్ళు, పార్కింగ్ ప్రదేశాలు ఏర్పాటు చేయడంతో భక్తులు కపిలేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

# హర హర మహాదేవ శంభో శంకర

# శ్రీకాళహస్తీశ్వరుని సన్నిధిలో శివనామస్మరణ



క్యూలైన్లలో నిరీక్షిస్తున్న భక్త జనం

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తిలో వెలసిన స్వయంభువు వాయులింగేశ్వరునికి శనివారం మహాశివరాత్రి పర్వదినాన లక్షలాది మంది భక్తులు దర్శించుకున్నారు. వేకువ జాము 2గంటల నుంచే ఆలయంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరుతారక శ్రీనివాసులు, ఇఓ వికె సాగర్‌బాబు వారి సిబ్బంది తిష్టవేసి భక్తులకు సుదర్శనం కోసం ప్రయత్నించారు. గతానుభవాలతో ఈ ఏడాది క్యూలైన్లను సంస్కరించారు. అంతేకాక గేట్లు తగ్గించారు. క్యూలైన్లలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రూపకల్పన చేసారు. ఇక నాల్గవ గేటుకు తాళాలు తగిలించి బీగాలను సిఐ అంజూయాదవ్ వద్ద పెట్టుకున్నారు. ఇక శ్రీకాళహస్తి డివైయస్‌పి విశ్వనాథం, ఇక్కడ గతంలో పని చేసిన పోలీసు అధికారులు బాలయ్య, ధర్మారెడ్డిలను కంచుగడప వద్ద నియమించటంతో వివాదాలకు అతీతంగా భక్తులు దర్శనానికి వెళ్ళారు. కలెక్టర్ పర్యవేక్షణ.. మహాశివరాత్రి పర్వదినాన జిల్లా కలెక్టర్ వెంకటరమణరెడ్డి సాదాసీదాగా ఓ సామాన్య భక్తుని వలె దర్శించుకున్నారు. శాసనసభ్యుడు బియ్యపు మదుసూధనరెడ్డితో సమీక్షించారు. ఇఓ వికె సాగర్‌బాబుకు పలు సూచనలు చేసారు.వారితో పాటు ధర్మకర్తల మండలి సభ్యులు, భక్తుల సేవలో తరించారు.చక్కటి క్యూలైన్లు మహా లఘుదర్శనంతో భక్తులు తరించారు.స్వామి గర్భగుడి వద్ద ప్రధానార్చకులతో పాటు శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి కూర్చొని వచ్చిన భక్తులు ఎంతో చక్కగా దర్శనం శివరాత్రి వేళ స్వయంభువును దరి ్శంచుకున్నారు.అయితే నెల రోజులుగా శాసనసభ్యుడు మధుసూధనరెడ్డి,చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ఇఓ వికె సాగర్‌బాబు ఎంతో పకడ్బందిగా ప్రణాళికలు రూపొందించారు. కానీ ఆచణలో కొన్ని సమస్యలు ఎదుర్కోక తప్పలేదు. వేరు వేరు టిక్కెట్లు కోసం వేర్వేరుగా దారులు ఏర్పాటు చేసినా భక్తులకు అవకాశం అవగాహన లేకుండా దక్షిణ గోపురం నుంచే ప్రవేశించుటకు ప్రయత్నించటం కంట్రోల్ చేయలేక పోవటంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది. ప్రణాళికలు రూపొందిస్తున్నారు కానీ ఆచరణలో ఎందుకో పూర్తి స్థాయిలో సక్సస్ కాలేకపోతున్నారు. శాసనసభ్యుడు స్వామి గర్భగుడి వద్ద కూర్చొని భక్తులకు రుద్రాక్షలు,పూలు, పండ్లు పంపిణీ చేసారు. కైలాసనాథ కరుణించవయ్యా: పంచభూతలింగాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి మహాశివరాత్రి పర్వదినాన ఉదయం నుంచి ఆలయంలో స్థానిక భక్తులు కదలి వచ్చి సుదర్శనం చేసుకున్నారు. మధ్యాహ్నం నుంచి భక్తులు కదలితరంగాల్లా కదలి వచ్చారు. నింగి, నేల, చిన్నా, పెద్ద, పేద, ధనిక, కొండకోన హర హర మహాదేవ..శంభో శంకర..అంటూ శివనామస్మరణతో మైమరిచాయి. భక్తజనం వేకువజామున సువర్ణముఖి నదిలో పవిత్ర స్నానమాచరించి కొమ్ముగోపురం ద్వారా భక్తజన కోటి "కైలాసనాథ కరుణించవయ్యా అంటూ" స్వయంభువుని దర్శించుకున్నారు. ఉదయం రెండు గంటల నుంచే భక్తులు దర్శనానికి హాజరయ్యారు.ఆలయ సంప్రదాయం ప్రకారం. మొదట గంటకొట్టి గోపురాల నిర్వహించారు. అనంతరం స్ట్రాంగ్‌రూంలో భ ద్రపరచిన వజ్రకిరీటం శాస్త్రోక్తంగా తెచ్చి అమ్మవారికి అలంకరించారు. అప్పటి నుంచి భక్తులకు దర్శనాన్ని అనుమతించారు. ఈఏడాది అధికారులు క్యూలైన్ల ఏర్పాట్లలో తీసుకున్న ముందుజాగ్రత్తచర్యలు సత్ఫలితాలను ఇచ్చాయి. గతంలో ఆలయానికి రావడం, వెళ్లడం ఒకేమార్గం ఉండడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ఈఏడాది గతానుభవాలతో క్యూలైన్లను సిఐ అంజూయాదవ్‌తో కలిసి ఇంజనీరింగ్ విభాగం పటిష్టంచేశారు. స్వామి అమ్మవార్ల గర్భగుడి వద్ద ఎవరైనా ఎంతటి పలుకుబడికల్గిన వారైనా లఘుదర్శనమే అని ఇఓ,ధర్మకర్తల మండలి కలసి తీసుకున్న నిర్ణయం "సుదర్శనం-సత్వర దర్శనానికి' ఉదయం పదిగంటల వరకు దోహద పడింది. దాంతో ఉదయం పదిగంటలకే వేలాది మంది స్థానిక భక్తులు దర్శనం చేసుకున్నట్లు అంచనా. అప్పటినుంచి ఎడతెరపిలేకుండా భక్తులు క్యూలైన్లలో నిరీక్షిస్తున్నారు.ఆలయంలో పూల ముస్తాబులు భక్తులు ఎంతో ఆకట్టుకున్నాయి. గతంలో మహాశివరాత్రి సందర్భంగా కొందరు గేట్ల వద్ద తమ ప్రతాపం చూపేవారు.ఈఏడాది ఈసాంప్రదాయానికి ఇఓ ఫుల్‌స్టాఫ్ పెట్టడంతో సామాన్యభక్తులు కూడా సుదర్శనం చేసుకున్నామని అభిప్రాయపడ్డారు. అయితే కొందరు స్థానికులు అడ్డదారుల్లో దర్శనం కోసం ప్రయత్నించి కొంత గందరగోళానికి అవకాశం కల్పించారు.

అంతేకాక విఐపిలకోసం దక్షిణామూర్తి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన గేటుతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. ఉదయం స్థానిక భక్తులు దర్శనంచేసుకోగా మద్యాహ్నం నుంచి చుట్టపక్కల గ్రామాలకు చెందిన వారు తమిళనాడు, కర్నాటక, కేరళల నుంచి వచ్చిన భక్తులతో ఆలయం కిటకిటలాడింది. ప్రధానగేట్ల వద్ద ఇబ్బంది లేకుండా ఇఓ వికె సాగర్‌బాబు గురుదక్షిణామూర్తి ఆలయం వద్దనే నిల్చుని విధి నిర్వహించారు, సామాన్య భక్తులకు చక్కటి దర్శనం, అధికారులు సిబ్బందికి మంచిపేరు వచ్చింది. అందరిని సంతృప్తి పరచాలన్నదే లక్ష్యం: శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన దర్శనాలకు సంబంధించి ఇఓ వికె సాగర్‌బాబు ప్రభాతవార్తతో మాట్లాడుతూ వచ్చివిఐపిలతో పాటు సామాన్య భక్తులకు సుదర్శనం, అతిధులకు సంతృప్తికరదర్శనం కోసం తాము క్యూలైన్లను ఇఇ మురళీధర్,సిఐ అంజూ యాదవ్‌తో కలసి ప్రణాళిక రూపొందించామన్నారు.ఈ నేపథ్యంలో నూటికి నూరు పాళ్ళు విజయవంతం అని చెప్పలేను కాని వచ్చిన అతిథులు, సామాన్యభక్తులకు సంతప్తికర దర్శనం లభించిందని భావిస్తున్నానన్నారు.

## వైకుంఠం క్యూలైన్‌లో రద్దీ ఇబ్బందులకు గురవుతున్న భక్తులు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగ ప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తుల రద్దీ అనహ్యంగా పెరిగితే ఆలయంలోనికి చేరుకునేలోపు భక్తులు ఒకింత ఇబ్బందులు పడుతున్నారు. ఇదెక్కడో కాదు...వైకుంఠమ్-1 క్యూకాంప్లెక్స్ క్యూలైన్లలోంచి ఆలయంలోనికి చేరుకునే ముందు కదిలేవంతెన సమీపంలో ఎదురవుతున్న సమస్య. ఇక్కడ సర్వదర్శనం భక్తుల లైన్‌తోబాటు 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులు, సుపథం మార్గంలో వచ్చే భక్తుల లైన్లన్నీ కలసి ముందుకు కదలాల్సి వస్తుండటంతో భక్తుల రద్దీ పెరిగితే కదిలేవంతెనపైనగాక క్రింద సెల్లార్‌లో అనంతాళ్వార్‌తోట ప్రాంతంలో క్రిందలైన్లలో భక్తులను వదలిపెడుతున్నారు. ఇలా రావడం వల్ల ఆలయానికి దక్షిణవైపు ఉన్న అదనపు క్యూలైన్లోకి చేరుకోవడానికి భక్తులు ఎండకు కొంత జడుసుకునే పరిస్థితులు కనిపిస్తున్నాయి. వర్షమొచ్చినా తడుస్తూ ఆలయంలోనికి ఎలిఫెంట్ గేట్ క్యూలైన్‌కు పక్కనే అదనపు లైన్లో ఆలయంలోనికి పాత తనిఖీకేంద్రం వరకు తోచుకుంటే రావడం కనిపిస్తోంది. ఈ సమస్య తరచూ వారాంతం శుక్ర,శని,ఆదివారాల్లో మరీ ఎక్కువగా ఉంటుంది. మిగిలిన రోజుల్లోనూ భక్తుల రద్దీ ఉంటుండటంతో కదిలేవంతెనకు ముందు భక్తులను అదనపు క్యూలైన్లో అనుమతిస్తుండటంతో గుంపుగా తోచుకుంటూ వస్తుండటంతో వృద్ధులు, చంటిపిల్లల తల్లి దండ్రులు ఇబ్బందిపడుతున్నారు. ఇక్కడ అనం తాళ్వార్ తోట ప్రాంతం నుంచి ఈ అదనపు క్యూలైన్లోకి చేరుకునే వరకు ఎండ తగలకుండా గుడ్డపట్టలు గానీ, రూఫింగ్ షీట్లు గానీ అమర్చితే కొంతవరకు ఇబ్బంది ఉండదనేది పలువురు భక్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. రోజువారీగా సరాసరి 80వేలమంది వరకు భక్తులు వెంకన్నను దర్శించుకుంటున్నారు. విఐపి బ్రేక్ సమయంలో, ఆ తరువాత మధ్యాహ్నం ఒంటిగంటనుంచి సాయంత్రం 3గంటల వరకు ఈ అదనపు క్యూలో భక్తులను క్రింద నుండి అనుమతిస్తున్నారు. ఆ సమయంలో ఆలయ దక్షిణమాఢ వీధిలోకి ప్రవేశించే భక్తులను అటూఇటూ ఐదునుంచి పదినిమిషాలు పాటు నిలిపివేస్తున్నారు. టిటిడి అధికారులు ఈ అదనపు క్యూలైన్ వద్ద పరిస్థితిని అధ్యయనం చేసి తగిన సౌకర్యాలు కల్పించాలనేది భక్తుల కోరిక.

## ఏడుకొండల్లో శివోహం.. శివోహం!

## గోగర్భంవద్ద క్షేత్రపాలకుడు రుద్రుడికి విశేషఅభిషేకం

**తిరుమల,ఫిబ్రవరి 18ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలగిరుల్లో శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా క్షేత్రపాలకుడు కొలువైన గో గర్భండ్యామ్ ప్రాంతంలో శివోహం...శివోహం"నామస్మరణలు మారుమోగాయి.



సాధారణంగా ఏడాదంతా కొండపై "ఏడుకొండలవాడా గోవిందా.. గోవింద" అంటూ లక్షలాది మంది భక్తులు నామ స్మరణ చేయడం జరుగుతుంది. అయితే ఏడాది లో ఒకరోజు మాత్రమే ఏడుకొండలకు క్షేత్రపాలకుడు "రుద్రుడు"గా మహాశివుడు పాండవతీర్థం వద్ద కొలువై ఉండటంతో మహాశివరాత్రికి విశేషఅభిషేకాలు నిర్వహిస్తారు. శనివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా గోగర్భం సమీపంలో రుద్రుని రూపంలో కొలువైన శివుడు పూజలందుకున్నాడు. మధ్యాహ్నం తిరుమలక్షేత్రంలో వేంకటేశ్వరస్వామి ఆలయం నుంఇ ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు క్షేత్రపాలకుడి శిలవద్దకు చేరుకున్నారు. ఇక్కడ వేదమంత్రోచ్చరణల నడుమ పాలు,పెరుగు, తేనె,చందనం, విభూది, పన్నీరు, కొబ్బరిజలం ద్రవ్యాలతో అభిషేకం చేశారు. అనంతరం అలంకరించి ధూపదీపనైవేద్యాలు సమర్పించారు. తిరుమల స్థానికులతోబాటు భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## దర్శనభాగ్యం పొడిగించిన శ్రీ మల్లేశ్వరుడు



**ఇంద్రకీలాద్రి, ఫిబ్రవరి 18, ప్రభాతువార్త:** ఇంద్రకీలాద్రి, శ్రీ దుర్గామల్లేశ్వర దేవస్థానంలో శివాలయ పునరుద్దరణ సందర్భంగా ఆలయ పనులు జరుగుతున్నందున ఆలయంలో పూజలు మాత్రమే అందుకుంటూ దర్శనభాగ్యం కరువైన భక్తులకు మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ గంగా పార్వతీ సమేత శ్రీ మల్లేశ్వర స్వామి వారి దివ్య లీలా కళ్యాణోత్సవము లింగోద్భవ కాలంలో 12 గంటలకు నిర్వహించారు. అలాగే రాత్రి 9.30 గంటలకు అభిషేకములు నిర్వహించారు. ఘాట్లలో భక్తులు పవిత్ర జల్లు స్నానమాచరించి శ్రీ స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. రాజగోపురం ఎదురుగా ఉన్న ధర్మపదం వేదికపై విజయవాడకు చెందిన వైఎస్‌విఎస్ అనురాధ బృందం కూచిపూడి నృత్యంతో భక్తులను అలరించారు.

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో కనువిందు చేస్తున్న ఫల,పుష్ప విలాసం

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాయంలో శివారాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు ఏ ఏడాది కా ఏడాది నభూతో నభవిష్యత్తు అన్నట్లుగా నిర్వహించాలన్నది శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,కార్యనిర్వహణాధికారి వి కె సాగర్‌బాబు లక్ష్యం నెరవేరింది. శివరాత్రికి సంబంధించి బెంగుళూరుకు చెందిన కళాకారులు శాసనసభ్యుడు పరుగులు తీయించి పూల వ్యాపారుల్ని ఒప్పించారు. అలంకరణలతో జనాన్ని మెప్పించారు. అహో, అదరహో పూల సొబగులు అనిపించారు. ఈ మేరకు ఆయన బెంగుళూరు నుంచి రప్పించిన పూల కాంట్రాక్టర్‌తో చరి ్చంచి ఆలయంలోపలకు అడుగుపెట్టిన భక్తుని కన్నులకింపుగా తీర్చి దిద్దాలన్నది తన లక్ష్యంగా వివరించారు.ఈ మేరకు బాధ్యతలు ఇఇ మురళీధర్‌రెడ్డి, ఎఇఇ రాజేశ్వరికి బాధ్యతలు అప్పగించారు. వారు రాత్రంతా దగ్గరుండి అలంకారాల్ని నిర్వహించారు. అలయాన్ని సర్వాంగ సుంద రంగా పూలతో అలంకరించారు.ప్రతి ఏటా




కలియుగ దైవం తిరుమలేశుని సన్నిధిల్లో పూలతో అలంకరించి కనువిందు చేసే బెంగుళూరుకు చెందిన ప్రత్యేక నిపుణలను రప్పించారు. అలయంలో ఏటు చూసినా పూల సోయగాలు కనువిందు చేశాయి.అలయంలో అడుగుపెట్టి ప్రతి భక్తుడు తాను అలయానికి వచ్చానా? లేక ఏదైనా నందనవంనంలోకి అడుగుపెట్టానా ? అనే అనుభూతి కల్గిటట్టు ఏర్పాటు చేశారు.ప్రతి గోపురాన్ని అందమైన పూలతలతె తీర్చి దిద్దారు. శోభాయమానంగా తీర్చిదిద్దారు.స్వామి గర్భగుడికి వెళ్ళు ముందుబాగంలో చక్కగా తోరణాల్ని ఏర్పాటు చేశారు. అలయంలో ఏ స్తంభాన్ని చూసినా పూలతో ముస్తాబు చేశారు.అలయంలోని స్వామిఅమ్మవార్లు గర్భగుడిలో పూలతో ముస్తాబు చేయడంలో ప్రత్యేక నిపుణుల చాతుర్యం ఎంతో అద్భుతంగా ఉంది. ఆలయంలోని ప్రధాన ద్వారం వద్ద ఉన్న విజయస్థంభం నుంచి ఆలయం లోపల ప్రతి స్థంభానికి ప్రతి పరివార దేవతల వద్ద బెంగుళూరు పూల శోభ కనబడింది.ఈ శోభను తిలకించిన భక్తులు అభినందించారు.విఐపిలు నాయకులు కూడా పూల శోభను చూసి ప్రశంసిస్తున్నారు.ఈ వ్యాపారాలు ఒక రోజు కూడా ఉండని పూలను పదిరోజుల పాటు వాడకుండా అధునిక సాంకేతిక పరిజ్ఞాన్ని ఉపయోగించారు.శివరా త్రి భక్తితో ముక్కంటీశుని మానసిక అహ్లాదానికి కనువిందు చేస్తున్న పూల సొగసులను చూడటానికైనా ఒకసారి శ్రీకాళహస్తీశ్వరాలయాన్ని సందర్శించాల్సిందే. శ్రీకాళహస్తి నియోజకవర్గ శాసనసభ్యుడుగా బియ్యపు మధుసూధనరెడ్డి అలంకారాల్లో పూలతో పాటు పండ్లతో అలంకారాలు చేయాలని పట్టుబట్టారు. ఆయన అభిరుచి మేరకు కళాకారులతో స్వామి,అమ్మవార్ల ఆలయ గర్భగుడి ముందు అత్యద్భుతంగా అలంకారాలు జరిపించి జనం మెప్పు పొందారు శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఏర్పాట్లు, పూల అలంకరణను చూసినా భక్తులు ఈ ఏడాది ఏర్పాట్లు శ్రీకాళహస్తి మహాశివరాత్రి నిర్వహణ చరిత్రలో 'సువర్ణాక్షరాలతో లిఃంచదగినదని' వ్యాఖ్యానించటం గమనించదగ్గ విషయం. స్వామి అమ్మవార్ల గర్భగుడిలోని స్థంభాలకు గతంలో కూడా పలుమార్లు అలంకారాలు చేశారు. కానీ ఈ ఏడాది తోరణాలు పందిళ్ళుగా మారాయి. అంతేకాక క్యూలైన్లలో ప్రశాంత దర్శనం ఏర్పాటు చేయటంతో భక్తులు ఎంతో సంబరపడ్డారు. తాము ఇలాంటి దర్శనమే కోరుకున్నదని పలువురు వ్యాఖ్యానించారు.

## రాష్ట్ర న్యాయశాఖ మాజీ కార్యదర్శి మనోహార్‌రెడ్డి ఆకస్మిక మృతి



**గుంటూరు లీగల్, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శిగా పనిచేసి ప్రస్తుతం జిల్లా జడ్జి హోదాలో సస్పెన్షన్‌లో ఉన్న జి.మనోహార్‌రెడ్డి(53) శనివారం వేకువజామున గుండె పోటుతో నిద్రలోనే మృతి చెందారు.ఏలూరు సీఆర్ రెడ్డి కళాశాలలో న్యాయవిద్య పూర్తిచేసి 1994నుండి గుంటూరు జిల్లా కోర్టుల్లో మనోహార్‌రెడ్డి ప్రాక్టీసు చేపట్టారు.ఎంతో తెలివైన చురుకైన న్యాయవాదిగా పేరుపొందారు.తొలుత జ్యుడిషియరీ ఇంటరు వ్యూల్లో ఉత్తమ ప్రదర్శన ప్రదరి ్శంచి ఏపిపిగా నియమితులైయ్యారు.అనంతరం నేరుగా జిల్లా జడ్జిగా ఎంపికై పొద్దుటూరు,ఒంగోలు తదితర ప్రాంతాల్లో పనిచేశారు.ప్రస్తుత వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన అనంతరం ఒంగోలులో ఫ్యామీలీ కోర్టు జడ్జిగా కొనసాగుతున్న మనోహార్‌రెడ్డిని న్యాయశాఖ కార్యదర్శిగా నియమించింది.ఏడాది అనంతరం కాకినాడలో అదనపు జిల్లా జడ్జిగా కొనసాగుతుండగా ఆరోపణలు రావడంతో ప్రస్తుతం ఆయన సస్పెన్షన్‌లో ఉన్నారు. ఆయన భార్య జి.శ్రీదేవి ఒంగోలు జిల్లా వినియోగదారుల ఫోరం అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు.ఆయన కుమార్తె, కుమారుడు ఇరువురు న్యాయశాస్త్ర విద్యను అభ్యసిస్తున్నారు. స్థానిక అమరావతి రోడ్డులో నివశిస్తున్న మనోహార్‌రెడ్డికి రాత్రి ఆలస్యంగా నిద్రపోయి ఉదయం కూడా 9గంటల ప్రాంతంలో లేచే అలవాటుంది.శనివారం ఉదయం ఆయన కుమార్తె నిద్రలేపేందుకు ప్రయత్నించగా అప్పటికే మృతిచెందినట్లు తెలిసింది.శనివారం సాయంత్రం మనోహార్‌రెడ్డి మృతదేహాన్ని రెంటచింతల మండలం,రెంటాల గ్రామానికి తరలించారు.ఆదివారం ఉదయం అంత్యక్రియలు జరుగుతాయని ఆయన కుటుంబసభ్యులు వెల్లడించారు.ఆయన మృతివిషయం తెలిసిన అనంతరం శనివారం మధ్యాహ్నం గుంటూరులో మనోహార్‌రెడ్డి భౌతికకాయాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పార్థసారధి,రాష్ట్ర బార్ కౌన్సిల్ సభ్యులు సోమసాని బ్రహ్మానందరెడ్డి,వట్టిజొన్నల బ్రహ్మారెడ్డి,గుంటూరు బార్ అధ్యక్షులు పాలడుగు వెంకటేశ్వర్లు,పలువురు న్యాయమూర్తులు, న్యాయవాదులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు సందర్శించి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరుడు దివ్యదర్శనం



పురవీధుల్లో ఇంద్రవిమానం, సప్పరంపై దర్శనం ఇస్తున్న స్వామిఅమ్మవార్లు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** మహాశివరాత్రి పర్వదినాన విశిష్ట వాహనమైన ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరుడు భక్తజనానికి దర్శనం ఇచ్చారు.12 సంవత్సరాలకొక మారు శనివారం త్రయోదశి మాస శివరాత్రి,మహాశివరాత్రి వస్తుందని నమ్మకం ఆ రోజు ఈ ఏడాది వచ్చింది. భక్తజనకోటిని అనుగ్రహిస్తూ ఇంద్రవిమానంపై సర్వేశ్వరుడు విహరించారు. మహాశివరాత్రి పర్వదినాన్నిపురస్కరించుకుని దేవతల రాజు ఇంద్రుడు సకలలోకానికి రక్షకుడైన పరమేశ్వరుని సేవకు వాహనుడుగా మారి ఇంద్రవిమానంలో సర్వలోకాలను విహరింపజేసినట్లు పురాణాలు పేర్కొంటున్నాయి. ఇంద్ర విమానంపై మహాశివరాత్రి నాడు సర్వేశ్వరుని దర్శించుకుంటే కోటి జన్మల పుణ్యఫలమని ఇతిహాసాలు చెబు తున్నాయి. ఈనేపథ్యంలో ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరున్ని అంగరంగవైభవంగా ఊరేగింపు నిర్వహించారు.శనివారం ఉదయం స్వామిఅమ్మవార్లను అలంకారమండపంలో విశిష్ట అలంకారం చేసి మంగళవాయిద్యాలు, మేళతాళాల మధ్య తీసుకువచ్చిస్వామివారిని ఇంద్రవిమానంపై, అమ్మవారిని సప్పరంపై కొలువుదీర్చి పట్టణపురవీధుల్లో అంగరంగవైభవంగా గ్రామోత్సవాన్ని కన్నులపండువగా నిర్వహించారు. మోక్ష ప్రధాత విశిష్టమైన ఇంద్రవిమానంపై విహరిస్తూ భక్తజనానికి తన కరుణాకటాక్షాలను అనుగ్రహించారు. ఇంద్రవిమానంపై శ్రీకాళహస్తీశ్వరుని దర్శించుకుని తమ జన్మధన్యమైందని భక్తజనాలు కర్పూరహారతులిచ్చి మొక్కులు తీర్చుకున్నారు. భక్తజన శివనామస్మరణలతో నాలుగుమాడావీధులు మారుమ్రోగాయి. ఉత్సవం కోలాటాలు, చెక్కభజనలు, లంబాడీ నృత్యాలు, కేరళ పంచవాయిద్యాలు, బెంగుళూరు కళాకారుల డ్రమ్స్, గెరిగెనృత్యాలు, పెంటయ్యబ్యాండుమేళాలు, నవదుర్గావిన్యాలు, ప్రత్యేకంగా రూపొందించిన అంబారీలు, నందీశ్వరుడిపై శివయ్య చిత్రాలు అలరించాయి. కార్యక్రమంలో ఆలయాధికారులు లోకేష్‌రెడ్డి, హరియాదవ్ పాల్గొన్నారు.

## క్యూలైన్ల ఏర్పాట్లు బాగున్నా బయటకు వెళ్లే దారిలేక ఇబ్బందులు పడుతున్న భక్తులు, మండుటెండలో తిప్పలు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆలయ ఇంజనీరింగ్ విభాగం,పోలీసులు చక్కగా క్యూలైన్లు ఏర్పాటు చేసారు.శనివారం జరిగిన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రతి ఒక్కరు సుదర్శనం చేసుకోవటానికి చక్కటి క్యూలైన్లు రూపకల్పన చేసారు.గత అనుభవాలను రంగరించుకొని అర్బన్ సిఐ అంజూ యాదవ్, ఇఇ మురళీధర్‌రెడ్డిలు చక్కటి క్యూలైన్లు ఏర్పాటు చేసారు. గతంలో స్థపద మండపం నుంచి వచ్చే వారు పోయే వారితో గందరగోళంగా మారేది. అయితే ఈ సారి ఈ ఇబ్బంది లేకుండా జాగ్రత్త పడ్డారు.అయితే ఎంత అనుభవంతో రూపకల్పన చేసినా ఎక్కడో ఒక చోట పొరబాటు జరుగుతుందనేది జగమెరిగిన సత్యమే.శనివారం అర్బన్ సిఐ అంజూ యాదవ్ ఎవరేమనుకున్నా నాకేంటి. నా విధి నిర్వహణే లక్ష్యంగా ఆమె నిర్ణయాలు తీసుకుంది.ఇందులో భాగమే నాల్గవ గేట్‌కు తాళాలు తగిలించి రచ్చకు తెరదించారు. విఐపిల వాహనాలకు జ్ఞాన ప్రసూనాంబ అతిధి గృహాల దగ్గర నుంచి దారి ఏర్పాటు చేయించారు. చక్కటి క్యూలైన్లు: శనివారం శివరాత్రి సందర్భంగా అధికారులుచక్కటి క్యూలైన్లను రూపకల్పన చేసారు. అయితే ప్రచారం లేనందువల్ల సత్ఫలితాలు ఇవ్వలేదు.రూ.500ల టిక్కెట్లు కొనుగోలు చేసిన వారికి విఐపిలకు,అలాగే స్థానికులకు సన్నిధివీధిలోని పార్కింగ్ స్థలం నుంచి ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేసారు. విఐపిలు, వివిఐపిలకు ఒక క్యూలైన్ ఏర్పాటు చేసారు.అయితే విఐపిలు,వివిఐపిలకు ఏర్పాటు చేసిన క్యూలైన్ దక్షిణ గోపురం పక్కననుంచి ఏర్పాటు చేసారు. అక్కడకు చేరుకునేది ఎట్లా అనే ప్రశ్న చోటు చేసుకుంది.ఇక వివిపిలు ఎవరు? అనేది మరో ప్రశ్నగా మారింది.ఇక వివిఐపిల క్యూలైన్ దక్షిణామూర్తి ఆలయం నుంచి ఖాళీగా ఉన్నా సాధారణ క్యూలైన్లలో భక్త జనం తిప్పలు పడుతున్నా ఖాళీ లైన్‌లో వదలిపెట్టలేని స్థితి చోటు చేసుకుంది. ఇక అమ్మవారి ఆలయం వద్ద విఐపిల ను సరాసరి అమ్మవారి గర్భగుడి వద్దకు తీసుకెళ్ళి వదలిపెట్టారు.అయితే సాధారణ భక్తుల క్యూలైన్ తిరుక్కొని వచ్చే సరికి విఐపిల దర్శనాలకు కొంత ఇబ్బంది ఏర్పడింది. బయటకు వెళ్ళటానికి తిప్పలు:



శ్రీకాళహస్తీశ్వరాలయంలో మహాశివరాత్రి పర్వదినాన స్వామి అమ్మవార్లను ప్రశాంతంగా దర్శనం చేసుకున్న భక్తులు బయటకు వెళ్ళటానికి తిప్పలు పడ్డారు.దక్షిణగోపురం నుంచి బయటకు వచ్చిన వారు సరాసరి భక్తకన్నప్ప కొండ అంచునుంచి బిక్షాలగాలిగోపురం వద్దకు దిగే విధంగా రూపొందించారు.అయితే నాల్గవగేటు, మూడవ గేటు వద్ద నుంచి దర్శనానికి పాదరక్షలు లగేజి వదలిపెట్టి వెళ్ళిన వారు వాటి కోసం మండుటెండల్లో ముచ్చెమటలు పట్టించుకుంటూ బయటకు రావాల్సి వచ్చింది. ఇక కన్నప్ప కొండ అంచున సిమెంటు రోడ్డు ఎండకు కాళ్ళు కాలుతుంటే వారి బాధలు వర్ణనాతీతంగా మారింది.ఇలాంటి సమస్యలు అధికారులకు తెలియనిది కాదు.ఇలాంటి తప్పిదాలతో కొంత అసంతృప్తి చోటు చేసుకుంది.

## తెలుగు రాష్ట్రాల మీదుగా తిరిగే మరో రెండు జతల రైళ్లు - మే వరకు పొడిగింపు

**గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త** ఉభయ తెలుగు రాష్ట్రాల మీదుగా రైల్వే శాఖ వివిధ ప్రాంతాల మధ్య నడుపుతున్న పలు వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను రానున్న వేసవి సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని మే నెల ఆఖరు వరకు పొడిగించినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ప్రతి మంగళవారం తిరుపతి నుంచి జాల్నా వెళ్లే నెంబర్ 07413 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలును మార్చి 07 నుంచి మే 30 వరకు పొడిగించగా, జాల్నా నుంచి తిరుపతి వెళ్లే నెంబర్ 07414 వీక్లీ ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 12 నుంచి జూన్ 4 వరకు పొడిగించారు. అలాగే, ప్రతి బుధవారం జాల్నా నుంచి ఛాప్రా వెళ్లే నెంబర్ 07651 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 08 నుంచి మే 31 వరకు,
తిరుగు ప్రయాణంలో ప్రతి శుక్రవారం ఛాప్రా నుంచి జాల్నా వెళ్లే నెంబర్ 07652 ప్రత్యేక వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను మార్చి 10 నుంచి జూన్ 02 వరకు పొడిగించామన్నారు.

# అక్రమంగా వ్యాన్‌లో తరలిస్తున్న ఐదువేల కిలోల రేషన్ బియ్యాన్ని పట్టుకున్న రెవెన్యూ అధికారులు



ఎ.వణకరాయి గ్రామం వద్ద బియ్యంతో పట్టుబడ్డ వ్యక్తితో తహశీల్దారు, డిప్యూటీ తహశీల్దారు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం అమీనాబాద్ పంచాయతీ ఎ.వణకరాయి గ్రామసమీపంలో వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న ఐదువేల కిలోలు రేషన్ బియ్యాన్ని రాజవొమ్మంగి తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, ఇన్‌చార్జి విఆర్వో సీతారపు నానాజీ బృందం శనివారం సాయంత్రం పట్టుకున్నారు. మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. శనివారం రాజవొమ్మంగి మండల తహశీల్దారు సమాచారం రావడంతో ఆప్రాంతంలో ఉన్న వ్యాన్ మండల తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి ప్రశ్నించగా వ్యాన్‌లో ఉన్న వ్యక్తి తను రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల నుండి కొనుగోలు చేసి అధిక ధరకు తరలిస్తానని, వ్యాన్ కూడా తనదేనని అంగీకరించినట్లు తహశీల్దారు ప్రభాతవార్తకు తెలిపారు. పట్టుబడ్డ వ్యాన్‌ను జెడ్డంగి పోలీస్‌స్టేషన్‌కు అప్పగించామని, బియ్యాన్ని జెడ్డంగి మండల లెవిల్‌స్టాక్ పాయింట్‌లో భద్రపర్చామన్నారు. సంబందిత పట్టుబడ్డ వ్యక్తిపై 6 ఏ క్రింద కేసు నమోదు చేయడం జరుగుతుందని తహశీల్దారు అన్నారు. రేషన్‌బియ్యంను కొనుగోలు చేసి మిల్లులకు తరలిస్తే కఠినచర్యలు తప్పవని తహశీల్దారు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో తహశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి, డిప్యూటీ తహశీల్దారు అల్లు సత్యనారాయణ, ఇన్‌చార్జి విఆర్వో సీతారపు నానాజీ పాల్గొన్నారు.

# నేచర్ ఇండెక్స్‌లో ఏపి ఎస్ఆర్ఎం ప్రతిభ

## దేశంలోని ప్రైవేటు వర్సిటీల్లో 3వ స్థానం

## ప్రతిష్టాత్మక నేచర్ ఇండెక్స్‌లో 45వ ర్యాంక్

**మంగళగిరి, ఫిబ్రవరి 18,ప్రభాతవార్త :** ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి అంతర్జాతయ స్థాయిలో పేరున్న నేచర్ ఇండెక్స్ ర్యాంకింగ్స్‌లో 45వ స్థానం లభించింది. ఇండియాలో పేరున్న పలు విశ్వవిద్యాలయాలు, ఐఐటీలు, ఎన్ఎస్ఐటిలు, జాతీయ పరిశోధన సంస్థల నుండి ప్రఖ్యాత జర్నల్స్‌లో ప్రచురితమైన పరిశోధనా పత్రాలను పరిగణనలోనికి తీసుకొని నేచర్ ఇండెక్స్ తాజాగా ర్యాంకులను ప్రకటించింది. ఇందులో ఓవర్‌ఆల్ గా 45వ ర్యాంకును దక్కించుకున్న ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రవైటు యూనివర్సిటీల ర్యాంకింగ్స్‌లో 4.16వాటాతో 3వ స్థానాన్ని దక్కించుకుంది. ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీలో ప్రొఫెసర్లుగా పనిచేస్తున్న ప్రొఫెసర్ రంజిత్ థాపా (ఫిజిక్స్), డాక్టర్ షోజీ, డాక్టర్ మహేష్ రవ్వా(కెమిస్ట్రీ), డాక్టర్ అమిత్ చక్రవర్తి(ఫిజిక్స్), డాక్టర్ పంకజ్ భల్లా(ఫిజిక్స్) డాక్టర్ నిమైమిశ్రా(కెమిస్ట్రీ) లకు చెందిన 11 పరిశోధనా పత్రాలు ప్రపంచ ప్రాముఖ్యత సంతరించుకున్న జర్నల్స్ ప్రచురితం అయ్యాయి. ఈ పరిశోధనా పత్రాలన్నీ లైఫ్ సైన్స్, ఫిజికల్ సైన్స్, కెమికల్, ఎర్త్ సైన్స్‌లకు సంబంధించినవి మొత్తం 82జర్నల్స్‌ను క్రోడీకరించి అందులో విశిష్టమైన పరిశోధనా పత్రాలను ఎంపికచేశారు. అమెరికా కేంద్రంగా వివిధ యూనివర్సిటీల పరిశోధనలు ప్రొఫెసర్లు పరిశోధనా పత్రాలు, వాటిలోని సైంటిఫిక్ విలువలను గుర్తించి ఏటా నేచర్ ఇండెక్స్ ర్యాంకులను కేటాయిస్తుంది. పలు దేశాల్లోని వివిధ యూనివర్సిటీలు, పరిశోధనా సంస్థలుఈ ర్యాంకులను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయి. ఈ నేపథ్యంలో ఈసారి ఏపి ఎస్ఆర్ఎం యూనివర్సిటీకి ఇండియాలోని ప్రైవేటు వర్సిటీల్లో 3వస్థానం లభించడం విశేషం, ఇండియాలోని గుర్తింపు కలిగిన పలు యూనివర్సిటీలు, ఐఐటీలకు సైతం లభించని ఉత్తమ ర్యాంకులు ఏపి ఎస్ఆర్ఎంకు లభించడం అభినందనీయమని యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ చాన్సలర్ ఆచార్య డి.నారాయణరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పరిశోధనా పత్రాలను పంపిన ప్రొఫెసర్లు రీసెర్చ్ స్కాలర్లకు ఏపి ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయం ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్, వైస్ చాన్సలర్ ఆచార్య మనోజ్‌కుమార్ ఆరోరాలు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇది ఏపి ఎస్ఆర్ఎంకు దక్కిన అరుదైన గౌరవమని అభి ప్రాయపడ్డారు. రానున్న రోజుల్లో ఏపి ఎస్ఆర్ఎం వర్సిటీ మొదటిస్థానంలో ఉండేలా కృషిచేయాలని ప్రెసిడెంట్ డాక్టర్ సత్యనారాయణన్ కోరారు.

# దళిత గిరిజనుల నిధులను వారికే కేటాయించాలి!

## - డిహెచ్‌పిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం తాను ప్రవేశపెట్టే వార్షిక బడ్జెట్‌లో దళిత గిరిజనులకు కేటాయించే నిధులను వారికే ఖర్చు చేయాలి తప్పర



త్నాల పేరుతో వేరే పథకాలకు వెచ్చించడం తగదని "దళిత హక్కుల పోరాట సమితి"(డిపిహెచ్ఎస్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరవది సుబ్బారావు అన్నారు. శనివారం స్థానిక బైరాగిపట్టెడలోని గంధమనేని శివయ్యభవన్ నందు తిరుపతి జిల్లా డిపిహెచ్ఎస్, ఆఫీసు బేరర్స్ సమావేశం బి.నాగభూషణం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సుబ్బారావు మాట్లాడుతూ జిల్లాలో దళిత గిరిజన జడ్పీటీసీ, ఎంపిటిసిలు, సర్పంచ్‌లకు అవమానాలు ఎదురవుతున్నాయన్నారు. దీనికి ఉదాహరణ తాజాగా గూడూరు నియోజకవర్గం, చిలుకూరు మండలం జడ్పీటిసి మన్నెం శీనయ్య కుర్చీపై అగ్రవర్ణాలకు చెందిన నాయకులు మూత్రం పోయడమేనని మండిపడ్డారు. అలాగే రాష్ట్రంలోని దళిత గిరిజనులకు సంబంధించి.. రిజర్వేషన్లలో గెలిచిన ప్రజా ప్రతినిధులకు చెప్పుకోలేని విధంగా అవమానాలు ఎదురవుతున్నాయని వాపోయారు. దళిత గిరిజనుల అభివృద్ధి కోసం రాజ్యాంగబద్ధంగా సాదించుకున్న 27 సంక్షేమ పథకాలను రద్దుచేసి, ఆ నిధులను పక్కదారి మళ్లించడం ప్రభుత్వానికి తగదన్నారు. వీటిని పునరుద్ధరించడానికి ప్రజలను చైతన్యవంతం చేసి ప్రభుత్వంపై ఉద్యమాలు చేయడానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. అనంతరం డిహెచ్‌పిఎస్ జిల్లా గౌరవాధ్యక్షుడు జోరేపల్లి రామచంద్రయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాళయ్యలు మాట్లాడుతూ తిరుపతి జిల్లాలో దళితుల అభ్యున్నతి కోసం కృషి చేస్తామని చెప్పిన రాజకీయ నాయకులు, అధికారులు మాటలకే పరిమితమయ్యారని, వారి మాటలు నీటి మూటలుగానే మిగిలిపోయాయని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో డిహెచ్‌పిఎస్ నాయకులు ఆర్.బలరాం, జగన్నాథం, ఎం.తిరుమల, వరగంటి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణలో మొదలైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం

**హైదరాబాద్, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్-రంగారెడ్డి- హైదరాబాద్ నియో జకవర్గ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. వాస్తవానికి గత ఏడాది నవంబర్ నుంచే కొందరు అభ్యర్థులు తమ ప్రచారాన్ని ప్రారంభించినప్పటికీ.. ఈ నెల 9న ఎన్నికల షెడ్యూల్ రావడంతో ప్రచార హడావుడి పెరిగింది. పోటీ చేయాలనుకున్న ప్రతీ అభ్యర్థి ప్రచారంలోకి దిగారు. గురువారం (ఫిబ్రవరి 16) నుంచే నామినేషన్ల ప్రక్రియ ప్రారం భం కావడంతో.. అప్పటి నుంచే అభ్యర్థులు నామినేషన్లను దాఖలు చేయడం ప్రారంభిం చారు. శుక్రవారం సాయంత్రం వరకు 6 నామినేషన్లు దాఖలైనట్టు ఎన్నికల అధికారులు ప్రకటించారు. నామినేషన్లు దాఖలు చేసిన వారిలో పీఆర్‌టీయూ టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డి, టీపీసీసీ అధికారికంగా మద్ధతు ప్రకటించిన పీఆర్‌టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు జి హర్షవర్ధన్‌రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు. టీయూటీఎఫ్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసి రిటైర్ అయిన దేవన్నగారి మల్లారెడ్డి కూడా నామినేషన్ దాఖలు చేశారు. అయితే ప్రధాన సంఘాలైన టీఎస్ యూటీఎఫ్, ఎస్‌టీయూ టీఎస్ అభ్యర్థులు సోమ, మంగళవారాల్లో తమ నామినేషన్లను దాఖలు చేయనున్నారు. నామినేషన్లు దాఖలు చేయడానికి ఈ నెల 23 తుది గడువు. 24న స్క్రూటినీ చేపడతారు. విత్‌డ్రా చేసుకోవడానికి ఈ నెల 27 తుది గడువు. వచ్చే నెల(మార్చి) 13న పోలింగ్ నిర్వహిస్తారు. ప్రస్తుతం ఈ నియోజకవర్గం నుంచి కాటేపల్లి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్సీగా కొనసాగుతున్నారు. కాటేపల్లి రెండవసారి ఎమ్మెల్సీగా ఎన్నికయ్యారు. ఆయన పదవీ కాలం మార్చి 29తో ముగియనుంది. రెండుసార్లు కూడా ఆయన పీఆర్‌టీయూ టీఎస్ తరపున పోటీ చేసి గెలుపొందారు. అయితే ఈసారి పీఆర్‌టీయూ టీఎస్ కాటేపల్లి మద్ధతు ఇవ్వలేదు అధికార బీఆర్ఎస్ కూడా తమ మద్ధతు ప్రకటించలేదు. ఉపాధ్యాయుల్లో పెద్ద సంఘంగా చెప్పబడే పీఆర్‌టీయూ టీఎస్ తమ అభ్యర్థిగా మాజీ రాష్ట్ర కార్యదర్శి జి చెన్నకేశవరెడ్డిని ప్రకటించింది.

ఆయన ప్రచార బాధ్యతలను పీఆర్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు శ్రీపాల్‌రెడ్డి, బీరెల్లి కమలాకర్‌రావులు తమ భుజాలపై వేసుకొని విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇక ఉపాధ్యాయ సంఘాల్లో మరొక ప్రధాన సంఘం టీఎస్ యూటీఎఫ్. ఈ సంఘం గత రెండు ఎన్నికల్లో తమ అభ్యర్థిని పోటీలో పెట్టింది. ఈసారి కూడా సంఘం ఉమ్మడి రంగారెడ్డి జిల్ల అధ్యక్షులుగా పనిచేసిన పి మాణిక్‌రెడ్డిని అభ్యర్థిగా ప్రకటించింది. వీరు కూడా ఇప్పటికే ప్రచారంలో ముందున్నారు. మాణిక్‌రెడ్డి సోమవారం ర్యాలీ నిర్వహించి అనంతరం నామినేషన్ వేయనున్నారు. ఉపాధ్యాయ సంఘాల్లో మొదటగా ఏర్పడిన సంఘంగా పేరున్న ఎస్‌టీయూ టీఎస్ కూడా అమ అభ్యర్థిని ప్రకటించింది. ఎస్‌టీయూ టీఎస్ రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేసిన భుజంగరావును పోటీ చేయించాలని నిర్ణయించింది. ఇప్పటికే ప్రచారం సైతం నిర్వహిస్తున్నారు. గత ఎన్నికల్లో ఎస్‌టీయూ టీఎస్ దిల్‌సుఖ్‌నగర్ పబ్లిక్ స్కూల్ యజమాని ఏవీఎన్ రెడ్డికి మద్ధతు ప్రకటించింది. కానీ ఈసారి ఎన్నికల్లో తమ అభ్యర్థిని నిలబెట్టింది. భుజంగరావు మంగళవారం తమ నామినేషన్‌ను దాఖలు చేయనున్నారు. ఉపాధ్యాయ సంఘాల నుంచి కాకుండా తెలంగాణ స్కూల్ టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్‌టీసీఈఏ) అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా కొనసాగుతున్న అయినేని సంతోష్ కూడా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయనున్నారు.

గత కొన్ని సంవత్సరాలుగా ప్రైవేటు స్కూల్స్‌తోపాటు.. ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లోని ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది హక్కుల కోసం పోరాటం చేస్తున్న తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్టు ప్రకటించారు.

గవర్నమెంట్ టీచర్స్ అసోసియేషన్(జీటీఏ) నుంచి ఎమ్మెల్సీ అభ్యర్థిగా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాసం ప్రభాకర్‌ను ప్రకటించింది. టీపీటీఎఫ్ అభ్యర్థిగా డాక్టర్ వినయ్ బాబును ప్రకటించింది. బహుజన క్లాస్ టీచర్స్ అసోసియేషన్(బీసీటీఏ) తరపున విజయ్ కుమార్‌ను అభ్యర్థిగా ప్రకటించింది. బహుజన టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) రాష్ట్ర అధ్యక్షులు కల్వదర్శి చైతన్య పోటీ చేయనున్నట్టు ప్రకటించారు. లోకల్ క్యాడర్ ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం(ఎస్‌సీజీటీఏ) తరపున ఎస్ రవీందర్‌ను అభ్యర్థిగా ప్రకటించారు.

# ప్రభోత్సవంలో ఊరేగిన స్వామి

## నందివాహనసేవలో ఆలయ ఉత్సవం

## పాగాలంకరణతో భ్రమరాంబాదేవిని మనువాడిన మల్లన్న

## వేదమంత్రాల నడుమ నేత్రానందంగా కల్యాణోత్సవం

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి18,ప్రభాతవార్త** పరమేశుడు మల్లికార్జుననిగా...పరాశక్తి భ్రమరాంబగా కొలువైయున్న దివ్యక్షేత్రం...శ్రీశైలం ఈ మహాక్షేత్రం శివశక్తిమయం, సృష్టికి ఆదియైన ఆ పరంజ్యోతే... మల్లికార్జునుడు. ఆ దివ్యజ్యోతి ప్రథమస్పందనమైన నాదమే... భ్రమరాంబ. ఆ యిరువురి ఏకరూపానికి ప్రతి రూపమే... శివశక్త్యాత్మమైన ఈ దివ్యస్థలం. మనసుకీ, మాటకీ అందని పరతత్వానికి ఈక్షేత్రం...ప్రతీక. కాగా నాదమే సర్వమంత్రాలకు మూలం. అటువంటి నాదస్వరూపిణే భ్రమరాంబ. అందుకే ఈ అమ్మవారు సర్వమంత్ర స్వరూపిణిగా కీర్తింపబడుతున్నారు. ఆ జగన్మాత కరుణ అనంతం...ఆ వాత్సల్యం అపారం...అమ్మ అనుగ్రహం అమేయం.



ఆదిదంపతుల నడుమ శివనామస్మరణం మారుమ్రోగుతుంది. శివశివ ఓ శ్రీశైల మల్లయ్య నిన్ను కన్నులారా చూసేందుకు మొము తరలివచ్చాము. ఓంనమ:శివయాఅంటూ శ్రీశైలం గిరులు మారుమ్రోగుతున్నాయి. భ్రమరాంబా సమేత మల్లికార్జునస్వామి దర్శన బాగ్యం కోరకు క్యూలైన్లు కిటకిటలాడుతున్నాయి. శ్రీగిరిక్షేత్రం జనసంద్రమైయింది. అష్టదశ శక్తిపీఠం జోతిర్లింగ స్వరూపుడైన భ్రమరాంబా సమేత మల్లికార్జునుడి మహాశివరాత్రి బ్రహ్మోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. మహాశివరాత్రిని పురస్కరించుకోని నవాహ్నిక దీక్షతో పదుకొండు రోజుల పాటు నిర్వహింపబడే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ఏనిమిదోవ రోజైన శనివారంనాడు శ్రీస్వామి అమ్మవార్లకు విశేష పూజలు జరిపించబడ్డాయి. తరువాత యాగశాల యందు శ్రీ చండీశ్వరస్వామికి ప్రత్యేక పూజాదికాలు జరిపించబడ్డాయి. అనంతరం లోక కల్యాణ కోసం జపాలు, పారయణలు చేయబడ్డాయి. అనంతరం మండపారాధనలు, పంచావరణార్చనలు, శివపంచాక్షరి, నిత్యవాహనాలు, రుద్రహోమం, చండీహోమం, కార్యక్రమాలు ఆగమ శాస్త్రం ప్రకారంగా జరిపించబడ్డాయి. అదే విధంగా ఈ సాయంకాలం ప్రదోష కాల పూజలు, జపానుష్టానాలు, రుద్రపారాయణలు, హోమాలు జరపించబడుతున్నాయి. పండుగ నాడు ప్రభోత్సవం:-మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా పండుగనాడు సాయంత్రం శ్రీస్వామిఅమ్మవార్ల ప్రభోత్సవం భక్తజనసందోహం నడుమ వైభవంగా నిర్వహించబడింది. రథోత్సవంలో రధానికి చేసినట్లుగానే ప్రభోత్సవంలో కూడా ప్రభకు పలు రకాల పుష్పాలతో పుష్పాలంకణ చేయడం జరిగింది. తరువాత శ్రీశైలక్షేత్ర ప్రదాన వీదుల్లో గ్రామోత్సవం నిర్వహించడం జరిగింది. శ్రీస్వామిఅమ్మవార్ల గ్రామోత్సవంలో కోలాటం, చెక్కభజన, రాజబటుల వేషాలు, జాంజ్‌పథక్, జానపద పగటి వేషాలు, గోరవనృత్యం, బుట్టబొమ్మలు, తప్పేటచిందు బీరప్పడోలు, నందికోలసేవ, ఢమరుకం, చిడతలు, శంఖం, పిల్లన్నగ్రోవి తదితర కళారూపాలను గ్రామోత్సవంలో ఏర్పాటు చేయబడ్డాయి. ఆలయ ఉత్సవంలో నందివాహనాదీశులైన ఉత్సవమూర్తులు:-వాహనసేవలలో బాగంగా పండుగనాడు శ్రీస్వామిఅమ్మవార్లు నందివవాహనాదీశులై భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఉత్సవం వైభవంగా నిర్వహించడం జరిగింది. లింగోధ్భవకాల మహారుద్రాభిషేకం:-మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని రాత్రి గం.10.00ల నుండి శ్రీస్వామివారికి లింగోధ్భవకాల మహారుద్రబిషేకం జరిపించబడింది. రుద్రమంత్రాలను పఠిస్తుండగా, దాదాపు 4 గంటలకు పైగా జ్యోతిర్లింగ స్వరూపుడైన శ్రీస్వామివారికి అబిషేకం జరిపించబడింది. ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికాగుండంలోని జలంతోనూ, పంచామృతాలతోనూ, పలు ఫలోదకాలతోనూ ఈ అబిషేకం నిర్వహించబడింది. పాగాలంకరణతో పెండ్లి కుమారుడైన మల్లన్న:-బ్రహ్మోత్సవాలలో జరిగే పాగాలంకరణకు ఎంతో ప్రత్యేకత ఉంది. మన వివాహాలలో పెండ్లి కుమారునికి తల పాగా చుట్టడం ఒక సంప్రదాయం, ఈ అచారమే శ్రీశైల ఆలయంలో పాగాలంకరణ పేరుతో ఆనవాయితీగా కొనసాగుతుంది. ఈపాగా స్వామివారి గర్భాలయ విమాన శిఖరం నుండి ముఖమండపంపై ఉండే నందులను అనుసంధానం చేస్తూ అలంకరించబడుతుంది. పాగాలంకరణ విశిష్టత:-పాగాలను సమర్పించే భక్తులు నియమంతో భక్తిని మేళవించి రోజుకు ఒకమూర చొప్పున సంవత్సరంలో 365 మూరల పొడవుతో ఈ పాగాను నేస్తారు. ఈ పాగాలను అలంకరించే వ్యక్తి దిగంబరుడై పాగాను అలంకరిస్తాడు. దిగంబరుడై అలంకరించవలసి ఉన్నందున పాగాలంకరణ సమయంలో ఆలయంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తారు. చిమ్మచీకటిలో పాగాలంకరణ చేయడం ఎంతో నేర్పుతో కూడుకోన్న పని. యధావిదిగా రాత్రి గం.10.00ల నుండి ప్రకాశం జిల్లా, చీరాల మండలం, హస్తినాపుర గ్రామానికి చెందిన పృధ్వీ వేంకటేశ్వర్లు తాను స్వయంగా తెచ్చిన పాగాతో పాటు ఇతర భక్తులు సమర్పించిన పాగాలను కూడా స్వామివారికి అలంకరిస్తాడు. ప్రత్యేక వేదికపై కల్యాణోత్సవం:-పండుగ నాడు రాత్రి గం.12.00లకు స్వామి అమ్మవార్లకు కల్యాణోత్సవం వైభవంగా జరిపించబడింది. ఈ కల్యాణోత్సవంలో స్వామివారు పట్టువస్త్రాన్ని ధరించి, తలపై ఒకవైపు గంగమ్మను, మరోవైపు నెలవంకను, మెడలో రుద్రాక్షమాలను, నుదుట విభూతి రేఖలను, పట్టువస్త్రాలను ధరించి పెండ్లి కుమారుడుగా ముస్తాబు అయ్యారు. కాగా అమ్మవారు కూడా పట్టువస్త్రాలను ధరించి, నుదుట కల్యాణ తిలకాన్ని, బుగ్గన చుక్కను, సర్వాభరణాలను ధరించి పెండ్లి కుమార్తె అయి స్వామికి సరిజోడనిపించారు. మంగళతూర్యనాదాలతో, వేదమంత్రాల నడుమ నేత్రానందంగా ఈ కల్యాణోత్సవం జరిపించబడింది. అంతకు ముందు ఈ లీలా కల్యాణానికి కంకణాలను స్వామిఅమ్మవారి అభరణాలను, యజ్ఞోపవీతాన్ని, భాషికాలను ఊరేగింపుగా కల్యాణ వేదిక వద్దకు తీసుకోని వచ్చారు. ఈ కల్యాణోత్సవంలో లోకకల్యాణాన్నికాంక్షిస్తూ ముందుగా అర్చకస్వాములు కల్యాణోత్సవ సంకల్పాన్ని పఠించారు. తరువాత కల్యాణోత్సవం నిర్విఘ్నంగా జరగాలని గణపతి పూజ జరిపించబడింది. ఆ తరువాత వృద్ది అభ్యుదయాల కోసం పుణ్యాహవచనం చేసారు. స్వామిఅమ్మవార్ల మధ్య తెర సెల్లను ఏర్పరచి మహాసంకల్పం పఠనం చేయబడింది. అనంతరం సుముహుర్తం సమయంలో స్వామిఅమ్మవార్లకు జీలకర్ర, బెల్లం సమర్పించారు. ఆ తరువాత మాంగల్యపూజను జరిపించి అమ్మవారికి మాంగల్యధారణ జరిపించబడింది. తరువాత తలంబ్రాలు, బ్రహ్మముడి కార్యక్రమాలను జరిపి భక్తులకు ఆశీర్వచనాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీశైలం నియేజకవర్గం ఏమెమ్మెల్యే శిల్పాచక్రపాణిరెడ్డి, ఆలయ కార్యనిర్వహణాదికారి ఎస్.లవన్న, మండలి చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి, జిల్లా, దేవస్థానం అదికారులు, అర్చకస్వాములు, వేదపండింతులు, భక్తులు పాల్గోన్నారు.

# భక్తజన సంద్రమైన ముక్త్యాల శ్రీభవానీ ముక్త్యేశ్వరక్షేత్రం

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త :** నదుల్లో పుణ్యస్నానాలు ఆచరించటం, శివాలయాలను సందర్శించి స్వామివారిని కొలుచుకోవటంలో సుప్రసిద్ధమైన మహాశివరాత్రి పండుగ వేడుకలు పోటెత్తిన భక్తజన సందోహంతో కళకళలాడాయి. హిందువులు పరమ పవిత్రంగా ఆరాధించే మహాశివరాత్రి పండుగకు ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతంలోని శైవక్షేత్రాలు భక్తజన సందోహంతో శనివారం కిటకిటలాడాయి. జగ్గయ్యపేట మండలంలోని ముక్త్యాల శ్రీభవానీ ముక్తేశ్వరస్వామి క్షేత్రం భక్తులతో పోటెక్కింది. మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆశేషజనవాహిని తెల్లవారుఝామునుండే తరలిరావటంతో ముక్త్యాల గ్రామం భక్తజన సంద్రమైంది. పవిత్ర కృష్ణానదిలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి స్వామివారిని దర్శించుకుని తరించారు. కృష్ణా, సూర్యాపేట, గుంటూరు మూడు జిల్లాల సంగమ కేంద్రం ముక్త్యాల కావటంతో ఈజిల్లాల మారుమూల ప్రాంతాలనుండి కూడా భక్తులు ట్రాక్టర్లు, ఆటోలు, ద్విచక్రవాహనాలు, ఆర్‌టిసి ప్రత్యేక బస్సుల్లో క్షేత్రానికి భారీగా తరలి వచ్చారు. తెల్లవారు ఝామునుండే భక్తులకు స్వామివారి దర్శనం కలిగించారు. గ్రామీణప్రాంత ప్రజలు ఇంటిల్లపాది నదిలో స్నానాలు ఆచరించి చెన్నకేశవస్వామివారిని, భవానీ ముక్తేశ్వరుని దర్శించుకున్నారు. ఆలయప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. సిఐ అడపా నాగమురళి ఆధ్వర్యంలో చిల్లకల్లు ఎస్ఐ దుర్గాప్రసాదు నదిలో స్నానఘట్టాలవద్ద గజ ఈతగాళ్ళను ఏర్పాటుచేశారు. నదీ ప్రాంతమంతా బురదమయం కావటంతో భక్తులు పుణ్యస్నానాలకు ఇబ్బందులు పడ్డారు. కొందరు పితృదేవులకు పిండప్రధానంచేశారు. అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా సర్కిల్ పోలీసు సిబ్బంది ప్రధాన పాత్రపోషించారు. ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించటంలో మల్లగుల్లాలుపడ్డారు. ముక్త్యాల రహదారి వందలాది వాహనాలతో నిండిపోయింది. ముక్త్యాల కృష్ణా నదిలో స్నానమాచరించిన వారు సమీపంలోని కోటిలింగ మహాశివ క్షేత్రాన్ని దర్శించుకున్నారు. పంచముఖ అమృతలింగేశ్వరుని దర్శించుకుని భక్తులు అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని పట్టణంలోని పాలేటి ఒడ్డునగల శ్రీఅన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశరస్వామి దేవాలయం (మఠం శివాలయం)లో పంచామృతాభిషేకాలు, అన్నాభిషేక కార్యక్రమాలు ప్రారంభించారు. అలాగే శ్రీచంద్రమౌళీశ్వరాలయం (పెద్దశివాలయం), పాలేటి ఒడ్డునగల మఠం కాశీవిశ్వేశ్వరాలయం, బంగారుపేటలోని శ్రీయోగేశ్వరాలయం, ఎర్రయ్యగారి వీధిలోని శ్రీమార్కండేశ్వరాలయం, సత్యనారాయణపురంలోని శ్రీక్షేమేశ్వరాలయం, శ్రీభమరాంబ సహితనాగలింగేశ్వరస్వామి ఆలయం, అగ్రహారం సమీపంలోని శ్రీఓంకారేశ్వరాలయంలలో శివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు.



కోటి లింగ హరిహర మహాక్షేత్రంలో పంచముఖ అమృతలింగేశ్వరస్వామివారికి అభిషేకం.

# శివనామస్మరణతో మార్మోగిన కీసరగుట్ట.. పోటెత్తిన భక్తజనం

**కీసర/మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 18, ప్రభాతవార్త:** మహాశివరాత్రి పండుగ పర్వదినాన్ని పురస్కరించుకుని కీసరగుట్ట శివనామస్మరణతో మారుమోగింది. కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి ఆలయం శనివారం భక్తులతో కిటకిటలాడింది. శనివారం మేడ్చల్ జిల్లా కీసర మండల పరిధిలోని కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈ నెల 16నుంచి 21వ తేదీ వరకు కొనసాగుతున్నాయి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగ భక్తులు లక్షలాదిగ పెద్ద సంఖ్యలో విచ్చేసి శ్రీభవాని రామ లింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగ శుక్రవారం రాత్రి మంత్రి మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కలెక్టర్ ఆమోయ్ కుమార్‌లు పట్టువస్త్రాలు, తలంబ్రాలతో విచ్చేసి కల్యాణోత్సవ కార్యక్రమం లోనూ పాల్గొన్నారు. ఆ తరువాత శ్రీభవాని రామలింగేశ్వర స్వామిని దర్శిం చుకున్నారు. శనివారం కీసరగుట్టకు భారీ సంఖ్యలో భక్తులు విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ జాతర బ్రహ్మోత్సవాల సందర్భంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ అభిషేక్ ఆగస్త్యులు కీసరగుట్టలో ఉండి ఏర్పాట్లను పర్యవేక్షించారు. దీనిలో ఆయనతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యదర్శి స్మితసబర్వాల్, ప్రత్యేక కార్యదర్శి రాజ శేఖర్‌రెడ్డిలు సందర్శించి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. కేంద్రమంత్రి జి.కిషన్‌రెడ్డి సతీమణి కావేరి విచ్చేసి శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం.శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్సీ వాణిదేవి, ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్‌రెడ్డి, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే ఎం.సుధీర్‌రెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, కీసర ఆర్డీఓ రవి, ఆలయ చైర్మన్ టి.రమేశ్ శర్మతోపాటు పలువురు జిల్లాకు, మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉన్నతాధికారులు, భక్తులు పాల్గొన్నారు.



కీసరగుట్టలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామికి పూజలు చేస్తున్న సిఎం కార్యదర్శి స్మితాసబర్వాల్

# జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు ఎల్‌హెచ్‌బి బోగీలు

గుంతకల్లు రైల్వే, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త ఉభయ తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల ప్రజల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని విశాఖపట్నం-లింగంపల్లి-విశాఖపట్నంల మధ్య తిరుగుతున్న జన్మభూమి రోజువారి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను, జర్మనీ దేశపు అత్యాధునిక యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన లింక్ హాఫ్ మెన్ భుష్ (ఎల్‌హెచ్‌బి) బోగీలతో నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. విశాఖపట్నం నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12805 రోజువారి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్ రైలుకు ఈనెల 23 గురువారం నుంచి, లింగంపల్లి నుంచి విశాఖపట్నం వెళ్లే నెంబర్ 12806 జన్మభూమి సూపర్‌ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్‌కు ఈ నెల 24 శుక్రవారం నుంచి (ఎల్‌హెచ్‌బి) బోగీలతో నడుపుతున్నామన్నారు. ప్రయాణికుల భద్రతా, సౌకర్యార్థం రాబోయే రోజుల్లో విశాఖ నుంచి బయల్దేరే వివిధ రైళ్లకు 20 జతలమేరా ఎల్‌హెచ్‌బి బోగీలతో నడుపుతున్నామన్నారు.




# కన్నుల పండువగా కళ్యాణ వెంకన్న రధోత్సవం

**చంద్రగిరి, ఫిబ్రవరి 18 ప్రభాతవార్త:** కళ్యాణ వెంకటేశ్వరస్వామి వారి రధోత్సవం కన్నుల పండువగా సాగింది. శ్రీనివాస మంగాపురంలో వెలసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం స్వామివారిని వేకువజామున సుప్రభాత సేవతో మేల్కొలిపి తోమాల అర్చనాధి నిత్యకైంకర్యాలను ఆగమోక్తంగా నిర్వహించారు. తదుపరి ఉదయం 7 గంటలకు స్వామివారి ఉత్సవమూర్తులను మండపానికి తీసుకువచ్చారు. సర్వాలంకారశోభితుడైన శ్రీనివాసుడు 8వ రోజు ఉదయం 7.30 గంటల నుండి 8.30 గంటల వరకు ఉభయదేవేరులతో రధాన్ని అధిష్టించి తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ రధోత్సవంలో స్వామివారిని దర్శించుకున్న వారికి జన్మాధి దుఃఖాలు నశించి మోక్షం లభిస్తుంది. ఈ కార్యక్రమంలో ఆలయ స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ ఈఓ వరలక్ష్మి, ఏఈఓ గురుమూర్తి, సూపరింటెండెంట్స్ మునిచెంగ్రాయులు, వెంకటస్వామి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ కిరణ్‌కుమార్ రెడ్డి, ఆర్జితం ఇన్‌స్పెక్టర్ ధనశేఖర్, ప్రధాన అర్చకులు పార్ధసారధి, అర్చకులు నారాయణాచార్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రవితేజ 'రావణాసుర' సెకండ్ సింగిల్



మాస్ మహారాజా రవితేజ, క్రియేటివ్ డైరెక్టర్ సుధీర్ వర్మల హైఇంటెన్స్ యాక్షన్ థ్రిల్లర్ రావణాసుర.. విడుదలకు సిద్ధమవుతోంది.. అభిషేక్ పిక్చర్స్, అర్‌టి టీమ్ వర్క్స్ పతాకాలపై రూపొందుతున్న ఈచిత్రానికి అభిషేక్ నామా, రవితేజ నిర్మాతలు. హర్షవర్ధన్ రామేశ్వర్, భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈచిత్రం ప్రమో షన్స్ జోరుగా సాగుతు న్నాయి.. మొదటి పాట ఇప్పటికే సంచలనం సృష్టించింది..శనివారం మహాశివ రాత్రి సందర్భంగా రెండో సింగిల్ ప్యార్‌లోన పాగల్.. లిరి కల్ వీడియోను విడుదల చేశారు. హర్షవర్ధన్ రామే శ్వర్ ఈ పాటను ఆకట్టుకునేలా కంపోజ్ ఏశారు. ఈ బ్రేక్‌అప్ సాంగ్ డైనమిక్‌గా ఉంది. రవి తేజ కూడ ఈ పాటను డైనమిక్‌గా ఆలపించారు. కాసర్ల శ్యామ్ అందించిన లిరిక్స్ రవితేజ హావభా వాలను చక్కగా ఆవిష్క రించింది. రవితేజ, ఫరియా అబ్దుల్లా , శ్రీరామ్ మధ్య నడిచే సీన్‌ను కలర్‌ఫుల్‌గా అద్భుతమైన విజువల్స్‌తో చూపించారు. సుశాంత్ కీలకపాత్రలో నటిసు న్నారు. ఈఏడాది ఏప్రిల్ 7న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.




# 'మిస్టర్ కింగ్' ట్రైలర్ లాంచ్

దివంగత దర్శకురాలు విజయనిర్మల మనుమడు శరణ్‌కుమార్ హీరోగా నటిస్తున్న చిత్రం మిస్టర్ కింగ్.. శశిధర్ చావలి దర్శకత్వం వహిస్తున్నారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా ఈచిత్రం రూపొందుతోంది. హన్విక క్రియేషన్ బ్యానర్‌పై బిఎన్‌రావునిర్మించారు. యశ్విక నిష్కల,




ఊర్వీసింగ్ హీరోయిన్లుగా నటించారు. మణిశర్మ సంగీతం అందిస్తున్నారు. ఈనెల24న ఈచిత్రం విడుదల కానుంది ఈసందర్బంగా యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. ముఖ్య అతిథులుగా సీనియర్‌నటుడు నరేష్, నిర్మాత ఎమ్మెస్ రాజు తదితరులు హాజరయ్యారు. నరేష్ మాట్లాడుతూ ఈచిత్రం ట్రైలర్ చాలా ప్రామిసింగ్‌గా ఉందన్నారు. యూత్‌ఫుల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌తో పాటు సైన్స్ ఫిక్షన్ కూడ కన్పిస్తుందన్నారు. చాలా ఇంటెన్స్‌గా ఉందన్నారు. చాలా క్యూరియాసిటీ పెంచిందన్నారు. తనకు చాలా నచ్చిందన్నారు. ఈచిత్రంతో మా అల్లుడు హీరోగా పరిచయం అవుతున్నాడని మాకుటుంబం నుంచి 8వ హీరో అన్నారు. కార్యక్రమంలో శరణ్, నిర్మాత బిఎన్‌రావు, రాజ్‌కుమార్, శశిధర్, ఊర్వీసింగ్, యశ్విక తదితరులు మాట్లాడారు.




# మహాశివరాత్రి స్పెషల్ పోస్టర్

మెగాస్టార్ చిరంజీవి, స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ మెహర్ రమేష్ మెగా మాసివ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ భోళాశంకర్.. రామబ్రహ్మం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం ప్రస్తుతం హైదరాబాద్‌లో శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. ప్రధాన తారాగణం అంతా పాల్గొంటున్నారు.. మహాశివరాత్రి సందర్భంగా మేకర్స్ మోషన్ పోస్టర్‌ను విడుదల చేశారు. పోస్టర్‌లో చిరంజీవి ఫెరోషియస్‌గా కన్పించారు. చేతిలో డమరుని పట్టుకుని నటరాజ నాట్యంచేస్తున్నట్టు కన్పించారు.. శివుడు శివతాండవం చేస్తున్నట్టుగా కన్పిస్తోంది. మహతి స్వరసాగర్ సంగీతం ఆకట్టుకుంది.. ఈ సినిమాలో తమన్నా హీరోయిన్ గానటిస్తోంది. కీర్తిసురేష్ చిరంజీవికి చెల్లెలు పాత్రలో నటిస్తోంది. క్రియేటివ్ కమర్షియల్స్‌తో కలిసి అనిల్ సుంకర ఏకెఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రానిన నిర్మిస్తోంది. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు.

# వచ్చే ఏడాదిలో ప్రభాస్ ప్రాజెక్టు-కె



రెబల్‌స్టార్ ప్రభాస్ క్రియేటివ్ డైరెక్టర్ నాగ్‌అశ్విన్ కాంబినేషన్‌లో రాబోతున్న చిత్రం ప్రాజెక్టు-కె.. ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్స్ ప్రకటించారు.. ప్రాజెక్టు కె జనవరి 12 2024న సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది.. యుద్ధ సన్నివేశంలో విడుదల చేసిన అద్భుతమైన రిలీజ్ పోస్టర్ ప్రేక్షకులను కట్టిపడేసింది.. ముగ్గురు వ్యయక్తులు భారీ చేతికి తుపాకిని గురిపెట్టి చూస్తున్నారు. బ్యాక్‌డ్రాప్‌లో మైదానంలో ఆయుధాలతో యుద్ధవాతావరణం కన్పిస్తోంది.. ప్రపంచం ఎదురుచూస్తోంది. అని పోస్టర్‌పై రాసి ఉంది.. ఇండియాలో అత్యంత ఖరీదైన చిత్రంగా నిలిచిన ఈ అద్భుతమైన సినిమా విడుదల కోసం ప్రపంచం మొత్తం ఎదురుచూస్తోంది. దర్శకుడు నాగ్‌అశ్విన్ స్క్రిప్టుపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ప్రపంచస్థాయి నిర్మాణ ప్రమాణాలతో చిత్రాన్ని రూపొందిస్తున్నారు.. టెక్నికల్‌గా ఈసినిమా మరో లెవల్‌గా ఉండబోతోంది.. విజయవంతంగా 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తిచేసుకుంటున్న ప్రముఖ నిర్మాణ సంస్థ వైజయంతీ మూవీస్ నిర్మాణంలో ఈ గోల్డెన్ జూబ్లీ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి అశ్వనీదత్ నిర్మాత. బాలీవుడ్ నటి దీపికా పడుకొనే హీరోయిన్‌గా నటిస్తోంది. బిగ్‌బి అమితాబ్ బచ్చన్ కీలకపాత్రలో కన్పించనున్నారు. ఈచిత్రానికి సంబంధించి ప్రమోషన్స్‌ను భారీగా నిర్వహించనున్నారు.

# మనసున్న ప్రతి మనిషికి నచ్చే 'సార్': వెంకీ అట్లూరి



ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ . ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్ సంయుక్తంగా తెలుగు, తమిళ భాషల్లో నిర్మించిన చిత్రం 'సార్' (తెలుగు), వాతి(తమిళం) , శ్రీకర స్టూడియోస్ సమర్పిస్తున్న ఈచిత్రానికి సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మాతలు.. స్టార్ యాక్టర్ ధనుష్, సంయుక్త మీనన్ జంటగా నటించారు. ఈచిత్రానికి వెంకీ అట్లూరి దర్శకత్వం వహించారు. ఈచిత్రం శుక్రవారం విడుదలైన సూపర్‌హిట్ టాక్ అందుకుంది.. ఈసందర్భంగా దర్శకుడు వెంకీ అట్లూరి మీడియాతో మాట్లాడారు.

**ఇది 1990-2000 నాటి కథ కదా.. ఇప్పటి యువతకు నచ్చుతుందా అనే సందేహం కలగలేదా?**

ఏ కథైనా చక్కగా చెబితే ఎవరైనా వింటారు. ఇది విద్య నేపథ్యంలో తెరకెక్కిన సినిమా.. అప్పటికీ, ఇప్పటికీ పరిస్థితులు మెరుగుపడలేదు.. 90ల కథ అయిన్పటికీ ఇప్పటకీ కూడ సరిగ్గా సరిపోయే కథ., ఎంట్రెన్స్ ఎగ్జామ్స్‌లు, ఒత్తిడులు, ఇపుడూ న్నాయి.. చదువు అనేది నిత్యావసరం.. అందుకే ఈ కథ ఎపుడూ కనెక్ట్ అవుతుంది.

**ఈకథలో ధనుష్ కంటే ముందు ఎవరినైనా అనుకున్నారా?**

లేదండీ. ధనుష్ గారిచే అనుకున్నాం.. లాక్‌డౌన్‌లో ఈ కథ రాసుకున్నాను ఆ సమయంలో ధనుష్‌గారికి కథ చెప్పాలి అనుకున్నాను.. ఆయనకు కథ చెప్పే అవకాశం వచ్చింది.. లాక్‌డౌన్ సమయంలో ఓటిటి వల్ల భాషతో సంబంధం లేకుండా ఫహద్ ఫాజిల్, ధనుష్, పృధ్వీరాజ్ నటులు మనకు మరింత చేరువయ్యారు. ఓటిటిల వల్ల నేను ధనుష్‌గారిని ఇంకా ఎక్కడ అర్ధంచేసుకోవటం , ఇంకా ఎక్కువ ఇష్టపడటం చేశాను. ఆయనతో సినిమాతో చేయాలనే కోరిక పెరిగింది. మా నిర్మాతలు ధనుష్‌గారికి కథ చెప్పారా? అనగానే చాలా సంతోషించాను. కథ చెప్పగానే ఆయన క్లాప్స్ కొట్టి డేట్స్ ఎపుడు కావాలి అనటంతో ఆనందం కలిగింది.

**త్రివిక్రమ్‌గారు ఏమైనా సలహాలు, సూచనలు ఇచ్చారా?**

నిర్మాణంలో భాగస్వామిగా ఉన్నారు కాబట్టి. ఒక ప్రొడ్యూసర్‌కి, డైరెక్టర్‌కి మధ్య కథాపరంగా ఎలాంటి చర్చలు జరుగుతాయో అలాంటి చర్చలు జరిగాయి.. ఏదైనా సీన్ నచ్చితే వెంటనే బాగుందని మెచ్చుకొనేవాళ్లు.. కొన్నికొన్ని సీన్లు ఇలా చేస్తే బాగుంటుందని సలహాలు ఇచ్చారు. ఇందులో తండ్రీకొడుకుల మధ్య మంచి సన్నివేశం ఉంటుంది.. అది త్రివిక్రమ్‌గారితో జరిపిన సంభాషణల నుంచే పుట్టింది.

**తమిళంలో ఎలాంటి స్పందన ఉంది?**

నేను చెన్నైలో ప్రేక్షకులతో కలిసి షో చూశాను.. వాళ్లు సినిమా చూస్తూ చప్పట్లు కొడుతూనే ఉన్నారు. అది చాలు అక్కడ స్పందన ఎలా ఉందో చెప్పటానికి.. తెలుగులో కూడ ప్రీమియర్ షోల నుంచే సినిమా బాగుందంటూ చాలా ఫోన్లు వస్తున్నాయి.. కొందరైతే హిందీలో కూడ విడుదల చేయాల్సింది అన్నారు అది యూనివర్సల్ సబ్జెక్టు. అన్నిభాషల ప్రేక్షకులను మెప్పిస్తుంది.

**మీ తదుపరి చిత్రం సితార బ్యానర్‌లో ఉంటుందా?**

సితార నాకు హోం బ్యానర్ లాంటిది.. నిర్మాత వంశీగారు నాకు చాలా మంచి స్నేహితుడు. త్రివిక్రమ్ గారంటే ప్రతేయక అభిమానం ఉంటుంది. వారితో కలిసి పనిచేయటం నాకెపుడూ సంతోషాన్ని ఇస్తుంది.. అయితే తదుపరి చిత్రం గురించి ఇపుడే చెప్పలేను.. నేను సార్ అనే ఒక మంచి సినిమా తీశాను.. అది ఎక్కుడ మందికి చేరువ అవ్వాలి అనుకుంటున్నాను. ఆ తర్వాతే కొత్త సినిమా గురించి ఆలోచిస్తాను.

**ఇక నుంచి కమర్షియల్ సినిమాల వైపు అడుగులు వేస్తారా?**

ఇది పూర్తి కమర్షియల్ సినిమా అనను.. కమర్షియల్ ఎలిమెంట్స్‌తో కూడిన సందేశాత్మకచిత్రం.. ఇక నుంచిసినిమా సినిమాకి వైవిధ్యం చూపించాలని అనుకుంటున్నాను.

# 'ప్రొడ్యూసర్ గిల్డ్' మాఫియాగా మారింది: సి.కల్యాణ్



ప్రముఖ సినీ నిర్మాత సి.కల్యాణ్ తాజాగా మీడియాతో మాట్లాడారు ప్రొడ్యూసర్స్ గిల్డ్‌పై ఆసక్తి కర కామెంట్లు చేశారు. ప్రొడ్యూసర్ గిల్డ్ మాఫియాగా మారిందని ఆరోపించారు. దీని వల్ల సినీ ఇండస్ట్రీ నాశనం అవుతుందని విమర్శించారు. నిర్మాతల మండలిలో 1200 మంది సభ్యులుం టే గిల్డ్ 27 మంది సభ్యులున్నారని తెలిపారు. ఇక గుత్తాధిపత్యం వల్ల పరిశ్రమ నాశనం అవు తోందని అన్నారు. రేపు జరగబోయే ఎలక్షన్స్ అందరినీ ఆహ్వానిస్తూ తన అభిప్రాయాన్ని పంచు కున్నారు. 2019 నుంచి 2023 ఫిబ్రవరి వరకు ప్రెసిడెంట్ కౌన్సిల్ ప్రెసిడెంట్‌గా రెండోసారి ఎన్నుకోబడ్డానని అన్నారు. ఇది నాకు ఇష్టం లేకపోయినా ఎవరో వచ్చి కూర్చునే బదులు నువ్వు ఉంటే బావుంటుందని అందరూ చెప్పటంతో నేను ఈ బాధ్యతను తీసుకోవటం జరిగిందన్నారు. మీ అందరికీ తెలుసునని, ఎలక్షన్‌కు పోటీలో ఉండే పేర్లు చూస్తే ఎవరు సంస్థకు న్యాయం చేస్తారు. ఎవరు కమిషన్లు తీసుకోరు. ఎవరు సంస్థను లీడ్ చేస్తారు అనేది మీ అందరికీ తెలుసు అని అన్నారు. కల్యాణ్ లీడ్ చేస్తే మంచి జరుగుతుంది అనే నమ్మకం మీకు కలిగితే మీరందరూ వచ్చి మా ప్యానల్‌కు వచ్చి ఓటేయ్యండని అన్నారు. ఈ ఆర్గనైజేషన్‌ను కాపాడండి అని అన్నారు. చాలా మంది గిల్డ్ ఏంటి కౌన్సిల్ ఏంటి రెండింటినీ కలిపేయొచ్చు కదా అని అన్నాని, అలా కలపటానికి పుట్టిందే మా ప్యానల్ అన్నారు. దీన్ని విఫలయత్నం చేయాలని కొందరు దుండగులు అనుకుంటున్నారని అన్నారు. వారు ఆ సీటు మీద ఉండే వ్యామోహంతో చేయటమే కాకుండా దిల్‌రాజుగారిని నన్ను పోలుస్తూ కామెంట్స్ చేస్తున్నారని అన్నారు.

# అఖిల్ అక్కినేని 'ఏజెంట్'

యంగ్ అండ్ డైనమిక్ హీరో అఖిల్ అక్కినేని, స్టైలిష్ ఫిల్మ్‌మేకర్ సురేందర్‌రెడ్డి, మోస్ట్ అవైటెడ్ పాన్‌ఇండియా ప్రాజెక్టు ఏజెంట్... ఇప్పటికే విడుదలైన ఏజెంట్ ప్రమోషనల్ కంటెంట్‌కు మంచి స్పందన వచ్చింది.. ఈ సినిమా ప్రమోషనల్ కంటెంట్ నేషనల్ వైడ్‌గా ట్రెండ్ అవుతోంది.. ఇటీవల విడుదల చేసిన రిలీజ్ డేట్ వైల్డ్‌యాక్షన్ గ్లింప్స్ కూడ క్యూరియాసిటీని పెంచింది.. మహాశివరాత్రి సందర్భంగా శనివారం శుభాకాంక్షలు తెలుపుతూ త్వరలోనే ఏజెంట్ మ్యూజికల్ ప్రమోషన్స్ స్టార్ట్ చేయబోతున్నట్టు మేకర్స్ తెలిపారు.. చార్ట్‌బస్టర్ కంపోజర్స్ హిప్ హాప్ తమిళ సంగీతం అందించిన ఏజెంట్ ఎక్స్‌ట్రార్డినరీ సాంగ్స్‌ను గ్రాండ్‌గా విడుదల చేయబోతున్నారు. ఈసందర్భంగా విడుదల చేసిన న్యూపోస్టర్‌లో అఖిల్ టెర్రిఫిక్‌గా కన్పించారు.. ఈసినిమా కోసం అఖిల్ స్టైలిష్‌గా మేకోవర్ అయ్యారు. సురేందర్‌రెడ్డి ఈచిత్రాన్ని థ్రిల్లర్‌గా రూపొందించారు. సాక్షి వైద్య అఖిల్‌కు జోడీగా నటిస్తోంది.. మమ్ముట్టి కీలకపాత్రలో నటిస్తున్నారు. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మం సుంకర నిర్మిస్తున్నారు. అజయ్ సుంకర, దీపక్షరెడ్డి సహ నిర్మాతలుగా వ్యవహ రిస్తున్నారు. తెలుగు, హిందీ, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో ఏప్రిల్ 28న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.



# 'మాధవే మదుసూధనా' ఫస్ట్‌లుక్

బొమ్మదేవర శ్రీదేవి సమర్పణలో సాయిరత్న క్రియేషన్స్ పతాకంపై తేజ బొమ్మదేవర, రిషిక లోక్రే జంటగా బొమ్మదేవర రామచంద్రరావు దర్శక, నిర్మాణ సారధ్యంలో తెరకెక్కుతున్న ప్రొడక్షన్ నెం2 చిత్రం హైదరాబాద్‌లో అన్నపూర్ణ స్టూడియోస్‌లో సినీ ప్రముఖుల మధ్య వైభవంగా





ప్రారంభమైన సంగతి తెలిసిందే. అయితే పిఉడు ఈ మూవీ ప్రమోషన్స్ కార్యక్రమాలు పెంచేశారు. ఈ మూవీ నుంచి ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను మేకర్స్ రిలీజ్ చేశారు.. కింగ్ అక్కినేని నాగార్జున చేతులమీదుగా ఈ ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ చేయించారు. అనంతరం నాగార్జున మాట్లాడుతూ, ఫస్ట్‌లుక్ మోషన్ పోస్టర్ బాగుందని, అందరినీ మెప్పించేలా ఉందని ప్రశంసించారు. యూనిట్‌కు ఆల్‌దిబెస్ట్ తెలిపారు. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని వివరాలను త్వరలో తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు

# 'మాఊరి పొలిమేర'

శ్రీకృష్ణ క్రియేషన్స్ బ్యానర్‌పై గౌరు గణబాబు సమర్పణలో గౌరికృష్ణ నిర్మాతగా మా ఊరి పొలిమేర.కు సీక్వెల్‌కు తెరకెక్కుతోంది.. డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ దర్శకుడు.. సత్యం రాజేష్ డాక్టర్ కామాక్షి భాస్కర్ల , గెటప్ శ్రీను, బాలాదిత్య, రవివర్మ, చిత్రం శ్రీను, అక్షత శ్రీనివాస్







ముఖ్యపాత్రల్లో నటిస్తున్నారు. ఉత్తరాఖండ్, కేరళ, ఎపి, ఖమ్మం, హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఇప్పటికే షూటింగ్ పూర్తిచేసుకుంది.. ప్రస్తుతం ఈచిత్రానికి సంబంధించిన పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి.. త్వరలో ఈచిత్రానికి సంబందించిన పూర్తివివరాలను వెల్లడించనున్నారు.

# ఉపవాసంతో నీరసించకుండా..



ఉపవాసంతో శరీరం పూర్తిగా నీరసించిపోయే ప్రమాదం ఉంది. ఇలాకాకుండా ఉండాలంటే రోజు మధ్యలో పండ్లు, పండ్లరసాలు, సలాడ్లు, పాలతో చేసే పానీయాలు, నీటిలో నానబెట్టిన ఎండు ఖర్జూరం, ఎండుఫలాలు వంటివి తీసుకుంటే శక్తి కోల్పోకుండా ఉండొచ్చు అంటున్నారు నిపుణులు. అలాగే దీక్ష తర్వాత తీసుకోవాల్సిన ఆహారం గురించి కూడా సూచనలిస్తున్నారు.

**పాలతో...** పది బాదం పప్పులను నీటిలో నానబెట్టి తొక్క తీసి చిటికెడు యాలకుల పొడి, నాలుగైదు కుంకుమపువ్వు రేకలు, పావుచెంచా చక్కెర, పావుకప్పు పాలు కలిపి మిక్సీలో మెత్తని పేస్టులా చేయాలి. ఆ తర్వాత కప్పు పాలను మరగనిచ్చి, అందులో మెత్తగా నూరి ఉంచిన మిశ్రమాన్ని కలిపి మరో రెండు నిమిషాలుంచి దించి చల్లార్చాలి. ఈ బాదం పాలను రోజు మధ్యలో తీసుకుంటే శరీరానికి కావాల్సిన పోషకాలు అంది సాయంత్రం వరకు నీరసించిపోకుండా ఉండొచ్చు.



**సగ్గుబియ్యంతో..** నీటిలో నానబెట్టిన పావు కప్పు సగ్గుబియ్యాన్ని పావుగంట సేపు చిన్న మంటపై ఉడికించి రెండు కప్పుల పాలు కలపాలి. తర్వాత చిటికెడు యాలకుల పొడి, రెండు చెంచాల బెల్లంపొడి వేసి చిక్కగా అయ్యేంతవరకు ఉడికించి దించాలి. ఇందులో ముందుగానే నెయ్యిలో వేయించి ఉంచిన నాలుగైదు బాదంపప్పులు, ఎండుద్రాక్ష వేయాలి. ఇలా సిద్ధమైన సగ్గుబియ్యం ఖీర్‌ను చల్లార్చి తాగితే చాలు. ఇందులోని కార్బోహైడ్రేట్లు, విటమిన్లు, మెగ్నీషియం, ఐరన్, ఫాస్ఫరస్, జింక్ తదితర ఖనిజ లవణాలు శరీరానికి కావాల్సినవంత శక్తిని అందిస్తాయి. దీక్ష మధ్యలో దీన్ని తీసుకోవచ్చు.

**ఉపవాసం తర్వాత ..** కప్పు సగ్గుబియ్యాన్ని తీసుకొని శుభ్రపరిచి కొంచెం నీళ్లు చల్లి మధ్యాహ్నం నానబెడితే సాయంత్రానికల్లా కిచిడీ చేసుకోవడానికి సిద్ధమవుతాయి. దీక్ష ముగిసే సమయానికి ముందుగానే ఒక బంగాళాదుంపను చిన్న ముక్కలుగా కోసి ఉడికించి చల్లార్చుకోవాలి. పొయ్యిపై గిన్నె ఉంచి చెంచా నూనె వేసి వేడెక్కిన తర్వాత చెంచాడు ఆవాలు, జీలకర్ర, మినపప్పు మిశ్రమం, చెంచా వేరుశనగపప్పు వేసి వేగనివ్వాలి. ఆ తర్వాత కరివేపాకు ఉడికించి ఉంచిన బంగాళాదుంప ముక్కలు వేసి రెండు నిమిషాలు మగ్గనివ్వాలి. పావుచెంచా పసుపు, చిటికెడు రాళ్ల ఉప్పుతోపాటు ముందుగా నానబెట్టి ఉంచిన సగ్గుబియ్యాన్ని వేసి బాగా కలిపి మూతపెట్టి, అయిదు నిమిషాల తర్వాత దించేస్తే సగ్గుబియ్యం కిచిడీ సిద్ధమవుతుంది. ఉపవాసం తర్వాత దీన్ని తీసుకుంటే శరీరం తిరిగి శక్తిమంతమవుతుంది. ఇందులోని పోషకవిలువలు రక్తపోటును నియంత్రిస్తాయి. రక్తప్రసరణను మెరుగుపరుస్తాయి. ఎక్కువ గంటలు జీర్ణాశయం ఖాళీగా ఉండటంతో గ్యాస్ సమస్య. ఈ కిచిడీ సమస్యను దూరం చేస్తుంది. ఇందులోని కె విటమిన్ మెదడును తిరిగి ఉత్సాహపరుస్తుంది. ❑



# అవకాశాలు అందరికీ రావు..

**అందం, సేవ ఒక్క వేదికపై మెరిస్తే ఎలా ఉంటుంది? ఇదిగో ఇలా ఐశ్వర్య పాతపాటిలా తళుక్కుమంటుంది. పేదలకు సేవ చేయాలని తపించి డాక్టరైన ఐశ్వర్య.. తాజాగా మన దేశం తరపున 'టాప్ మోడల్ ఆఫ్ ది వరల్డ్ ఇండియా-2023' పోటీల్లో విజేతగా నిలిచింది. త్వరలో ప్రపంచ వేదికపై మెరవనున్న ఆమె మనసులోని మాటను పంచుకుందాం..**

అమ్మ అపర్ణ గృహిణి. నాన్న అప్పలరాజు వ్యాపారి. చెలి అనిమిష. స్కూల్లో లెక్కలంటే ప్రాణం పెట్టేదాన్ని. మార్కులూ అలానే వచ్చేవి. దాంతో అంతా నన్ను రామానుజం అంటూ సరదాగా పిలిచేవారు. మా అమ్మమ్మకు డయాబెటిస్ ఉండేది. ఆమెకు మాత్రలు నేనే ఇచ్చేదాన్ని. అలా ఇచ్చినప్పుడల్లా ఆమె నన్ను 'డాక్టరుగారూ..' అని నవ్వుతూ పిలిచేది. నువ్వు పెద్దయ్యాక డాక్టరై, పేదవాళ్లకు వైద్యం చేయాలి అని అనేది. మా అమ్మకూ నన్ను వైద్యురాలిగా చూడాలన్నదే కల. అలా నాకూ వైద్యవృత్తిపై ఆసక్తి పెరిగింది. డాక్టరై అమ్మమ్మను బాగా చూసుకోవాలనుకునేదాన్ని. ఆ కోరికతోనే ఇంటర్‌లో బైపిసిలో చేరాలనుకున్నప్పుడు నాన్న అభ్యంతరం చెబితే అమ్మ ఒప్పించింది. అలా ఎంబిబిఎస్ అయ్యాక న్యూట్రిషన్, డెర్మటాలజీ కోర్సులు పూర్తి చేశా. ప్రస్తుతం జనరల్ సర్జన్‌గా ఎమ్మెన్నార్ మెడికల్ కాలేజీలో విధులు నిర్వహిస్తున్నా. భవిష్యత్తులో కాస్మెటిక్ సర్జరీ కోర్సులు చేయాలన్నది నా కోరిక.

**మోడలింగ్‌తో.....** 'ఆడపిల్లకు మంచి చదువులో పాటు అందం, ఆరోగ్యం అవసరం. అవి ఆత్మవిశ్వాసాన్ని అందిస్తానేది అమ్మమ్మ. ఆమె మంచి అందగత్తె. నాక్కూడా అందాన్ని కాపాడుకోవడానికీ, మొటిమలు, మచ్చలు రాకుండా ఉండటానికి బోలెడు చిట్కాలు చెప్పేది. అమ్మమ్మ మాటలు నా మనసులో బాగా నాటుకున్నాయి. పెద్దైన తర్వాత అందాల పోటీల్లో పాల్గొనాలనుకునేదాన్ని. ఎంబిబిఎస్ తర్వాత ఇన్‌స్టాలో పొడవు జుట్టుతో నా ఫొటోలు చూసి ఒక యాడ్ ఏజెన్సీ మోడలింగ్ చేయమని అడిగింది. మోడలింగ్ అంటే ఇంట్లో ఒప్పుకొంటారో లేదోనని సందేహించాను. అందుకే ఎవరికీ చెప్పకుండా మోడలింగ్ చేశా. మిస్ ఇండియా ఫెమినా పోటీలకూ వెళ్లాను. కానీ తగినంత శిక్షణ లేకపోవడంతో వెనుదిరగాల్సి వచ్చింది. కానీ అవకాశాలు అందరికీ రావుగా అందుకే ఈ సారి నా కలని ఎలా అయినా నెరవేర్చుకోవాలనుకున్నా. శిక్షణ తీసుకొని.. గత డిసెంబరులో 'టాప్ మోడల్ ఆఫ్ ది వరల్డ్ ఇండియా-2023' పోటీలకు అప్లై చేశా. అనేక వడపోతలూ, ఇంటర్వ్యూల తర్వాత వివిధ రాష్ట్రాలకు చెందిన 30 మందిని ఎంపిక చేశారు. తుది జాబితాలో 12 మంది ఉన్నాం. జనవరిలో ఢిల్లీలో పలుదశల తర్వాత విజేతగా నన్ను ప్రకటించారు. ఇందులో గెలిచిన వారు మిస్ ఎర్త్, మిస్ గ్లోబ్ పోటీలకూ హాజరుకావొచ్చు. నాన్నకు ఎంతో నచ్చచెబితే ముంబయి వచ్చారు. అందాల కిరీటాన్ని అందుకోవడం చూసిన తర్వాత నాన్న ముఖ్యంలో సంతోషం చూశా. త్వరలో ఈజిప్టులో జరగనున్న 'టాప్ మోడల్ ఆఫ్ ది వరల్డ్' పోటీకి మన దేశం తరపున హాజరవుతన్నా. దీనిలో 60 దేశాల అందగత్తెలతో పోటీపడాల్సి ఉంటుంది.






**వైద్య సేవలో.....** మొదటిసారి ఆపరేషన్ థియేటర్‌లో లైపోమా సర్జరీ చేశా. ప్రాణాపాయంతో వచ్చిన ఓ వ్యక్తికి ఎనిమిదిగంటలపాటు నలుగురు వైద్యులం కలిసి ఒక అత్యవసర చికిత్స చేశాం. అతను నవ్వుతూ ఇంటికి తిరిగి వెళ్తున్నప్పుడు వైద్యురాలిని అయినందుకు సంతోషంగా, గర్వంగా అనిపించింది. కొన్నిసార్లు నిరంతరాయంగా 36 గంటలపాటు పని చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత రోగుల ముఖాల్లో కనిపించే నవ్వుతో ఆ కష్టమంతా మాయమైపోతుంది. కానీ నేను డాక్టరవ్వాలని కలలుకన్న అమ్మమ్మ నా చదువు పూర్తికాకుండానే చనిపోయినప్పుడు, కొవిడ్‌లో తాతయ్య చనిపోయినప్పుడూ చాలా బాధపడ్డా. భవిష్యత్తులో షూటింగ్ నేర్చుకోవాలని ఉంది. ❑

# కమ్మ కమ్మని పెరుగు కర్రీలు

వేసవి కాలం వేపుళ్లు తినాలంటే ముద్ద దిగడం కష్టమే. అది కాస్త జారుగా ఉంటే హాయిగా ఉంటుంది. అదీ పెరుగుతో చేస్తే ఆరోగ్యానికీ మంచిదే. అందుకే మరి చేసి చూడండి.

## ఆలూ-పెరుగు...

**కావలసినవి :** బంగాళాదుంపలు (ఉడికించినవి): నాలుగు, పెరుగు: 2 కప్పులు, టొమాటో: ఒకటి, ఉల్లిపాయ: ఒకటి, వెల్లుల్లి : రెండు, అల్లం : చిన్నముక్క, మజ్జిగ : 2 కప్పులు, ఉప్పు: తగినంత, జీలకర్ర: టీస్పూను, పసుపు: అరటీస్పూను, కొత్తిమీర తురుము: టేబుల్‌స్పూను, కారం: టీస్పూను, పచ్చిమిర్చి: నాలుగు, నూనె: 2 టీస్పూన్లు.



**తయారుచేసే విధానం :** బంగాళా దుంపలు ఉడికించి పొట్టు తీసి మెత్తగా మెదపాలి. అందులో, ఉప్పువేసికలిపి కాసేపు పక్కన ఉంచాలి.
● టొమాటో, ఉల్లిపాయ ముక్కలు, వెల్లుల్లి, అల్లం, పచ్చిమిర్చి అన్నీ కలిపి మెత్తగా రుబ్బాలి.
● బాణలిలో నూనె వేసి కాగాక జీలకర్ర వేసి వేగాక, టొమాటో మిశ్రమం కూడా వేసి వేయించాలి. తరువాత పసుపువేసి పెరుగు కలిపిన బంగాళా దుంప మిశ్రమం వేసి కలపాలి. ఇప్పుడు మజ్జిగ పోసి, కారం వేసి సీమ్‌లో కూర మొత్తం పగమయ్యేవరకూ సుమారు పది నిమిషాలు మరిగించాలి. చివరగా కొత్తిమీర తురుము చల్లి దించాలి.

## పెరుగు కడి



**కావలసినవి:** పెరుగు : 3 కప్పులు, నెయ్యి: 3 టేబుల్‌స్పూన్లు, కరివేపాకు: 10 రెబ్బలు, కొత్తిమీర తురుము : కొద్దిగా, జీలకర్ర 2 టేబుల్‌స్పూన్లు, పచ్చిమిర్చి, ఆరు, ఉప్పు: తగినంత, కొబ్బరి తురుము, 2 కప్పులు .

**తయారుచేసే విధానం..**
● మందపాటి బాణలిలో ఒకటిన్నర టేబుల్ స్పూన్ల జీలకర్ర వేసి వేయించి తీయాలి.
● మిక్సీలో కొబ్బరి తురుము, పచ్చిమిర్చి, వేయించిన జీలకర్ర వేసి మెత్తగా రుబ్బాలి.
● పెరుగులో కప్పు నీళ్లు పోసి గడ్డలేకుండా బాగా గిలకొట్టి మందపాటి బాణలిలో పోయాలి. అందులోనే కొబ్బరి మిశ్రమాన్ని వేసి మీడియం మంట మీద మధ్యమధ్యలో తిప్పుతూ అడుగంటకుండా చూస్తూ, మరుగువస్తుందనగా స్టవ్ కట్టేయాలి.
● వీడిగా బాణలిలో నెయ్యివేసి ఎండుమిర్చి మిగిలిన జీలకర్ర కరివేపాకులతో పోపు చేసి కడిలో కలిపి కొత్తిమీర తురుము చల్లాలి.

## బీట్‌రూట్ పెరుగు కర్రీ



**కావలసినవి :** బీట్‌రూట్ (మీడియం సైజువి): రెండు, పసుపు:అరటీస్పూను, పెరుగు: కప్పు, కొబ్బరి తురుము: అరకప్పు, ఆవాలు: అర టీస్పూను, జీలకర్ర: టీస్పూను, పచ్చిమిర్చి:నాలుగు, తాలింపుకోసం: ఆవాలు : అరటీస్పూను, **కరివేపాకు :** 2 రెబ్బలు,వెల్లుల్లి : రెండు రెబ్బలు, ఎండుమిర్చి : ఒకటి, ఉప్పు: రుచికి సరిపడా, నూనె: 2 టేబుల్‌స్పూన్లు .

**తయారు చేసే విధానం...** ●.బీట్‌రూట్ కడిగి తొక్కుతీసి సన్నగా తురమాలి. ●. తరవాత మిక్సీలో వేసి కొబ్బరితురుము, ఆవాలు, జీలకర్ర, పచ్చిమిర్చి వేసి కచ్చాపచ్చాగా రుబ్బాలి. ● ఇప్పుడు నాన్‌స్టిక్‌పాన్‌లో తురిమిన బీట్‌రూట్ వేసి ఉప్పు వేసి పది నిమిషాలు ఉడికించాలి. తరవాత రుబ్బిన కొబ్బరిమిశ్రమం కూడా వేసి మరో ఐదు నిమిషాలు ఉడికించి దించాక బాగా గిలకొట్టిన పెరుగు అందులో వేసి కలపాలి. ●. చిన్నబాణలిలో నూనెవేసి ఆవాలు, కరివేపాకు, వెల్లుల్లి, ఎండుమిర్చి వేసి పోపు పట్టి ఉడికించిన బీట్‌రూట్ కూరలో కలపాలి.

## పాలక్ పెరుగు కర్రీ

**కావలసినవి :** పాలకూర కట్ట (పెద్దది): ఒకటి, వేరుసెనగగుల్లు : 2 టేబుల్‌స్పూన్లు, పచ్చిమిర్చి: రెండు, పసుపు: అరటీస్పూను, అల్లం తురుము : టీస్పూను, వెల్లుల్లిరెబ్బలు : రెండు, కొబ్బరితురుము: అరకప్పు, జీలకర్ర: పావుటీస్పూను. పెరుగు: కప్పు, బియ్యప్పిండి. 2 టీస్పూన్లు, సెనగపిండి: టీస్పూను, పంచదార : అరటీస్పూను, ఉప్పు: కొద్దిగా, తాలింపుకోసం : ఆవాలు: టీస్పూను, మెంతులు : పావుటీస్పూను, ఎండుమిర్చి: ఒకటి, నూనె : టేబుల్‌స్పూను

**తయారుచేసే విధానం.**



● పల్లీలు ముందుగా నానబెట్టాలి. తరవాత వాటిని ఓ రెండు నిమిషాలు ఉడికించాలి.
● పాలకూర శుభ్రంగా కడిగా, వేడినీళ్లలో వేసి తీయాలి. తరవాత చల్లని నీళ్లతో కడిగి మిక్సీలో వేయాలి. అందులోనే ఉడి కించిన పల్లీలు కూడా వేసి కచ్చాప్పగా రుబ్బి నాన్‌స్టిక్ పాన్ వేయాలి.
● కొబ్బరి అల్లం, వెల్లుల్లి, జీలకర్ర పచ్చిమిర్చి వేసి మెత్తగా రుబ్బి, పాలకూర మిశ్రమంలో కలపాలి. సెనగపిండి బియ్యపిండి కూడా వేసి కొద్దిగా నీళ్లు పోసి కలపాలి ఉప్పు, పసుపు కూడా వేసి మిశ్రమాన్ని మరిగించాలి.
● అది బాగా ఉడికిన తరవాత సిమ్‌లో పెట్టి గిలకొట్టిన పెరుగు వేసి ఓ నిమిషం మరించాలి. విడిగా బాణలిలో తాలింపు చేసి కూరలోకలిపి దించితే సరి. ❑

# కంప్యూటర్ వర్కుతో కంటిచూపు జాగ్రత్త..

అమ్మాయిలు గంటల తరబడి కంప్యూటర్ ముందు కూర్చుని నిర్విరామంగా విధులు నిర్వహిస్తున్నారు కొంత మంది ఉద్యోగులకు ఉద్యోగంలో చేరిన రెండేళ్లకే కంటిచూపులో తేడా వచ్చింది. వెంటనే పరీక్షలు చేయించుకుంటే మందులతోపాటు కళ్లద్దాలూ తప్పవన్నారు. తగిన జాగ్రత్తలను పాటిస్తే.. కొంవతరకు ఈ సమస్యలకు దూరంగా ఉండొచ్చు అంటున్నారు నేత్రవైద్యులు.



**వైద్య పరీక్షలు..** ఏటా కంటి పరీక్ష చేయించుకోవాలి. ప్రాథమిక దశలోనే లోపాలను గుర్తించి, చికిత్స తీసుకోవడమో, కళ్లజోడు వాడటమో చేస్తే ఈ సమస్యలనుంచి కొంతవరకు తప్పించుకోవచ్చు. కంప్యూటర్‌పై విధులు నిర్వహించేటప్పుడు యాంటీ గ్లేర్ లేదా బ్లూకట్ కళ్లజోళ్లు రక్షణ నిస్తాయి.

**వెలుతురు...** కంప్యూటర్ తెర నుండి వచ్చే వెలుతురరు ప్రభావం కంటిపై పడుతుంది. కంప్యూటర్ తెరకు యాంటీ గ్లేర్ స్క్రీన్‌ను వేయించు కుంటే ఈ ప్రభా వాన్ని , నిరోధిం చొచ్చు. కంప్యూటర్‌కు ఎల్‌సిడి స్క్రీన్ ఉండేట్లు చూసుకోవాలి. డిస్‌ప్లేలో నీలివర్ణం కంటిని ఎక్కువ ఒత్తిడికి గురి చేస్తుంది. లేత వర్ణాలుండేలా జాగ్రత్త పడితే మంచిది. తెలుపు తెరపై నలుపు అక్షరాలు కనిపించేలా ఏర్పాటు చేసుకుంటేకంటిపై చెడు ప్రభావం తక్కువ.

**20.. 20..** తెరను తదేకంగా చూడటం, రెప్ప వేయడం మర్చిపోతే, కళ్లు పొడారి పోతాయి. దీన్ని అశ్రద్ధ చేస్తే చూపు దెబ్బతినే ప్రమాదం ఉంది. ప్రతి 20 నిమిషాలకు ఒకసారి కంప్యూటర్‌పై నుంచి దృష్టిని మళ్లించాలి. 20 సెకన్లు వేరే వస్తువులను చూడాలి. తర్వాత మళ్లీ పని ప్రారంభించొచ్చు. దీంతో కంటిపై తెర ప్రభావం తగ్గ తుంది. ఇది కంటికి మంచి వ్యాయా మం కూడా. గంటలు తరబడి కదల కుండా కంప్యూ టర్‌పై పనిచేస్తున్నట్లయితే గంటకోసారైనా చిన్న విరామం తప్పనిసరి.లేదంటే కంటిపై తీవ్ర ఒత్తిడి పడి, అలసిపోవడమే కాకుండా పలురకాల అనారోగ్యాలబారిన పడే ప్రమాదం ఉంది.❑

**చెలీ చిట్కా**



కొన్ని చుక్కల వెనిగర్‌ను పొడివస్త్రం పై తీసుకొని ముఖం, మెడ, చేతులకు రుద్దండి దుమ్ము, ధూళి తొలగి చర్మం మృదువుగా మారుతుంది.

# నిత్యం దేవుడితో అనుబంధం

**అంతర్వాణి**

'తెల్లవారకమునుపే మొఱ్ఱపెట్టితిని, నీ మాటలమీద నేను ఆశపెట్టుకొని యున్నాను. నీవిచ్చిన వాక్యమును నేను ధ్యానించుటకై నాకన్నులు రాత్రిజాములు కాకమునుపే తెరచుకొందును. నీ కృపనుబట్టి నా మొఱ్ఱ ఆలకింపుము, యెహోవా నీ వాక్యవిధులనుబట్టి నన్ను బ్రతికింపుము' (కీర్తన 119: 147, 149). వేకువజామున ప్రార్థన ఎంతో శ్రేష్ఠమైనదని గతవారం చెప్పుకున్నాం. ఉదయకాలమే ఏ పనులకు వెళ్లకముందు, ఎవరితోను మాట్లాడకముందు, సెల్‌ఫోన్లు, న్యూస్‌పేపర్లను చూడకముందే దేవుడి సన్నిధిలో మనం గడపడం ఉత్తమైనది. 'ఆదియందు దేవుడు భూమ్యాకాశములను సృజించెను' (ఆది 1:1). 'ఆది'యందు అంటే ఇంగ్లీష్‌లో 'ఇన్ ద బిగినింగ్' అని ఉంది. అంటే ఆరంభం. మన ఆరంభం ప్రభువుతో ఉండాలి. కొందరు లేచిన వెంటనే సెల్‌ఫోన్ల చూసుకుంటారు. లేదా వార్తాపత్రికలు, ఇతర వ్యవహారాలను చూసుకున్న తర్వాత ప్రార్థన చేసుకోవడం, లేదా బైబిల్ చదవడం చేస్తుంటారు. ఇది సరైంది కాదు. మనం మొదటగా దేవుడికే ప్రాధాన్యతనివ్వాలి. పసిబిడ్డలు ఉన్న తల్లిదండ్రులకు ఉదయమే దేవుడితో గడిపేందుకు వీలు కుదరకపోవచ్చు. దాని గురించి దేవుడు పట్టించుకోడు. ఎందుకంటే పసిబిడ్డలకు లేచినవెంటనే వారి అక్కర్లను తీర్చాల్సిన అవసరం ఉంటుంది. ఆ బాధ్యత తల్లిదండ్రులదే కాబట్టి వారు వేకువజామున దేవుడి సన్నిధిలో గడప లేకపోతే దాన్ని తప్పుగా దేవుడు ఎంచడు. అయితే ఇతరులు మాత్రం తప్పనిసరిగా దేవుడికే మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి. అలాగని దేవుడు ఎవరినీ బలవంతం చేయడు. మనం దేవుడిని ఘనపరిస్తే, దేవుడు మనల్ని ఘనపరుస్తాడు. దిన ఆరంభం దేవుడితోనే మన అనుబంధం ఉండాలి.



అలాగని వేకువజామున దేవుడితో గడిపి, ఇక రోజంతా ఏవిధంగా ప్రవర్తించినా పర్వాలేదు అనుకోవడం సరైంది కాదు. రోజులో మనకు ఎంత వీలైతే అంతగా దేవుడితో గడపడం మంచిది. సమయం ఉన్నప్పుడంతా దేవుడి వాక్యం చదవడం, ఆయన మాటల్ని వినడం, మన విన్నపాలను దేవుడితో చెప్పుకోవడం ఇలా మనం నిత్యంతో దేవుడితో ఉండడం గొప్ప అనుభూతి. ఒక మనం ఏ పనులు చేస్తున్నా దేవుడితో మన బంధం నిరంతరం కొనసాగిస్తూనే ఉండాలి. అప్పుడే విజయవంతమైన క్రైస్తవజీవితాన్ని పొందగలం.

-పి.వాణిపుష్ప

# ఫిట్‌గా ఉండేందుకు తేలికైన పద్ధతులు

దృఢంగా, చక్కని ఆకృతిలో ఉండే శరీరం సొంతం కావాలంటే డైటింగ్, వర్కవుట్స్.. ఈ రెండూ ప్రధానం అని భావిస్తాం. అయితే ఫిట్‌గా ఉండేందుకు, బరువు తగ్గేందుకు కొన్న తేలికైన పద్ధతులు ఉన్నాయి. ఉపవాసం, కష్టతరమైన వ్యాయామాలు చేయాల్సిన అవసరం లేకుండానే అద్భుత ఫలితాలు సాధించవచ్చు. అంటు న్నారు ఫిట్‌నెస్ నిపుణులు. వారు ఏంచెబుతున్నారంటే..

**ఆహారాన్ని బాగా నమలాలి :** బరువు తగ్గాలనే ఆలోచన ఉన్నవారు ఆహారాన్ని బాగా నమిలి తినాలి. ఆహారం బాగా నమలడానికి ఎక్కువ సమయం పడుతుంది. దాంతో మీరు నెమ్మదిగా తింటారు. అంతేకాదు కడుపారా తిన్న తృప్తి కలుగుతుంది. ఫలితంగా ఎక్కువగా తినరు.



**చిన్న ప్లేట్:** ఎంత తింటున్నారు అనేది చాలా ముఖ్యం. మీరు డైటింగ్ చేయకున్నా, చిన్న ప్లేట్‌లో తినడం వల్ల ఎక్కువగా తిన్నాము అన్న భావన కలుగుతుంది. మీరు తినే మోతాదు.నీళ్లు ఎక్కువగా ఆకలి వేసినప్పుడు ఏది కనిపిస్తే అది తినేస్తారు. అలాకాకుండా భోజనం చేయడానికి ముందు ఎక్కువగా నీళ్లు తాగాలి దీంతో మీరు తక్కువ తినగానే పొట్ట నిండుగా అనిపిస్తుంది.

**ఒత్తిడికి లోనవకూడదు. :** ఒత్తిడి, ఉద్వేగం సమయంలో ఎక్కువగా తినేస్తారు. కారణం ఒత్తిడికి లోనయినప్పుడు ఎక్కువగా విడుదలయ్యే కార్టిసాల్ హార్మోన్ ఆకలిని పెంచుతుంది. అందుచేత ఎప్పుడూ పాజిటివ్ ఆలోచనలతో ఉండాలి. అప్పుడే ఆకలిపై నియంత్రణ సాధిస్తారు.

**సరిపోనూ నిద్ర :** బరువు పెరగడానికి నిద్రలేమి కూడా ఒక కారణం. చాలినంత నిద్ర లేకపోవడం వల్ల హార్మోన్ల విడుదలలో అసమతౌల్యం ఏర్పడి ఉబకాయం సమస్య వస్తుంది. కాబట్టి కంటినిండా నిద్రపోవాలి. ❑

# 262 పరుగులకు భారత్ ఆలౌట్



## ఒక్కపరుగు లీడ్‌తో కొనసాగుతున్న ఆసీస్

**న్యూఢిల్లీ:** భారత్ ఆస్ట్రేలియా జట్లమధ్య అరుణ్‌జైట్లీ స్టేడియంలోజరుగుతున్న రెండో టెస్టులో శనివారం ఆట ముగిసేసమయానికి ఓవర్‌నైట్‌స్కోరు 29/0తో తొలి ఇన్నింగ్స్‌కొనసాగించిన భారత్ జట్టు 262 పరుగులకు చివరి సెషన్‌లో ఆలౌట్ అయింది. ఒక పరుగు లీడ్‌తో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఆస్ట్రేలియా టీమ్ ఈరోజు ఆటముగిసే సమయానికి 61/1తో నిలిచింది. క్రీజులో ఓపెనర్‌ట్రావిస్ హెడ్ 39 పరుగులుచేసాడు. 40 బంతుల్లో ఐదు ఫోర్లు, ఒక సిక్స్‌కూడా ఆయన ఖాతాలో ఉంది. మార్కస్ లబుషేన్ 16 పరుగులుచేసాడు. 19 బంతుల్లో మూడు ఫోర్లు కూడా ఆయనఖాతాలో పడ్డాయి. ఆస్ట్రేలియా ప్రస్తుతం 62 పరుగుల ఆధిక్యంలో కొనసాగుతోంది. రెండో ఇన్నింగ్స్ స్టార్ట్‌చేసిన ఆస్ట్రేలియా టీమ్‌కి ఆరంభంలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ ఉస్మాన్‌ఖవాజా ఆరుపరుగులు చేసాడు. 13 బంతుల్లో ఒకఫోర్ కూడా సాధించాడు. ఇన్నింగ్స్ ఆరో ఓవర్‌లోనే భారత స్పిన్నర్ రవీంద్రజడేజాకి వికెట్ ఇచ్చుకున్నాడు.

తొలి ఇన్నింగ్స్‌లో స్వీప్, రివర్స్ స్వీప్ ఆడి 81 పరుగులు చేసిన ఖవాజా రెండో ఇన్నింగ్స్‌లోనూ అదే ప్లాన్‌తో స్వీప్ ఆడి ఫీల్డర్‌శ్రేయస్ అయ్యర్‌చేతికి చిక్కాడు. ఫస్టర్లోనే వికెట్‌పడినా ట్రావిస్ హెడ్ వన్డే తరహాలో దూకుడుగా హిట్టింగ్‌చేసాడు. దాంతో భారత బౌలర్లుకూడా కొంత ఆత్మరక్షణలో పడ్డారు. ఆదివారం తొలిసెషన్‌లో ట్రావిస్ హెడ్ ఏమేరకు చెలరేగుతాడో చూడ్దామన్న ధీమాతో భారత్ బౌలరున్నారు. భారత్‌జట్టులో అక్షర్‌పటేల్ ఆట హైలైట్‌గా నిలిచింది. తొలి ఇన్నింగ్స్‌లో టీమిండియా 139/7తో నిలిచి ఆస్ట్రేలియాకి 100కి పైగానే ఆధిక్యం కట్టబెట్టేలా కనిపించింది. కానీ ఆస్టేజ్‌లో వీరోచితంగా అక్షర్‌పటేల్ బ్యాటింగ్ చేసాడు. 115 బంతులాడిన ఈ ఆల్‌రౌండర్ తొమ్మిది ఫోర్లు, మూడు సిక్స్‌లసాయంతో 74 పరుగులుచేసాడు.

అంతేకాకుండా అశ్విన్ 37తోకలిసి ఎనిమిదో వికెట్‌కి 114 పరుగులు భాగస్వామ్యం తెచ్చాడు. దాంతో ఆస్ట్రేలియాకి కేవలం ఒక్కపరుగుమాత్రమే తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం లభించింది. మరోమూడు రోజులు ఆట మిగిలి ఉండటంతో విజయావకాశాలు రెండుజట్లకు సమానంగా ఉన్నాయి. భారత్ జట్టులో అక్షర్‌ఫటేల్‌తోపాటు కోహ్లీ జడేజాలు కూడా భారత్ జట్టును ఆసాంతం ఆదుకున్నారు. ఎనిమిదవ వికెట్‌కు పటేల్; అశ్విన్‌లు కలిసి 114 పరుగుల తెచ్చారు. అయితే అశ్విన్ ఔట్ అయ్యాక అక్షర్‌పటేల్ ఎంతోసేపు నిలవలేదు. చివరి వికెట్‌గా షమీ క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. దాంతో భారత తొలి ఇన్నింగ్స్‌కు తెరపడింది.





## ఆర్సీబీ టీమ్‌కెప్టెన్‌గా స్మృతి మంధాన

**బెంగళూరు:** ఆర్సీబీ మహిళా టీమ్‌కి కెప్టెన్‌ని స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ శనివారంప్రకటించాడు. మార్చి నాలుగునుంచి మహిళా ప్రీమియర్‌లీగ్ 2023 మ్యాచ్‌లు ప్రారంభం కానుండగా టోర్నీలో ఆర్సీబీ మహిళా టీమ్‌ని స్టార్ ఓపెనర్ స్మృతి మంధాన కెప్టెన్‌గా నడిపించబోతున్నట్లు కోహ్లీ వెల్లడించాడు. సుదీర్ఘకాలం ఆర్సీబీ మెన్స్ టీమ్‌ని కెప్టెన్‌గా నడిపించిన కోహ్లీ 2021లో కెప్టెన్సీనుంచి వైదొలిగిన సంగతి తెలిసిందే. 2022లో ఆర్సీబీ జట్టుని దక్షిణాఫ్రికా మాజీ కెప్టెన్ డుప్లెసిస్ కెప్టెన్సీ తీసుకున్నాడు. శనివారం విడియో లింక్‌ద్వారా ఆర్సీబీ మహిళా కెప్టెన్ పేరును కోహ్లీప్రకటించగా అదే విడియోలో డుప్లెసిస్‌కూడా మద్దతిస్తున్నట్లు తెలిపాడు. అదేవిధంగా స్మృతికూడా స్పందించింది. ఇటీవలి వేలంలో మంధానాను రూ.3.4 కోట్లకు ఆర్సీబీ కొనుగోలుచేసింది. రూ.50 లక్షల కనీసధరతో వేలంలోకి వచ్చిన స్మృతికోసం ముంబయి ఇండియన్స్‌కూడా గట్టిపోటీ ఇచ్చింది కానీ వెనక్కి తగ్గని ఆర్సీబి ఎట్టకేలకు భారత మహిళాటీమ్ ఓపెనర్‌ను దక్కించుకుంది. తాజాగా ఆమెకే కెప్టెన్సీ కూడా ఇచ్చింది. ఉమన్‌ప్రీమియర్ లీగ్‌లో అత్యధిక ధరపలికిన క్రికెటర్‌గా మంధాన రికార్డు సృష్టించింది. 2008నుంచి ఐపిఎల్ జరుగుతుండగా ఇప్పటికే 15 సీజన్లు ముగిసాయి. కానీ కనీసం ఒక్కసారికూడా రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరుటీమ్ టైటిల్ విజేతగా నిలవలేకపోయింది. అయితేమూడుసార్లుమాత్రం ఫైనల్‌లో ఆడింది. ఈ ఏడాది ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు మార్చి 31నుంచి ప్రారంభం అవుతున్నాయి. మే 28న ఫైనల్‌జరుగుతుంది.

## వందో టెస్టులో పుజారా చెత్తరికార్డు



**న్యూఢిల్లీ:** తన కెరీర్‌లో 100వ టెస్టు ఆడుతున్న టీమిండియా నయావాల్ ఛతేశ్వర్‌పుజారా అభిమానులను నిరాశకు గురిచేసాడు. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీలో ఆసీస్‌తో జరిగిన రెండో టెస్ట్‌లో పుజారా డకౌట్‌గా వెనుదిరిగి చెత్తరికార్డు తెచ్చుకున్నాడు. ఏడు బంతుల వ్యవధిలోనే పుజారా రెండుసార్లు డకౌటవ్వడం విశేషం. అయితే అంపైర్, ఆస్ట్రేలియా తప్పిదంతో గట్టెక్కిన పుజారా ఆఛాన్స్ తిరిగి అందుకోలేకపోయాడు. కెఎల్‌రాహుల్ ఔట్ అయిన అనంతరం క్రీజులోకి వచ్చిన పుజారా ఎదుర్కొన్న తొలిబంతికే నాథన్ లయన్ వికెట్లముందు దొరికిపోయాడు. అయితే ఫీల్డ్ అంపైర్ తప్పిదంతోపాటు ఆసీస్ రివ్యూ తీసుకోకపోవడం పూజారాకు కలిసొచ్చింది అంపైర్ ఔటిచ్చినా ఆసీస్ రివ్యూ తీసుకున్నా పుజారా గోల్డెన్ డక్‌గా వెనుదిరిగేవాడు. అప్పటికే రెండు రివ్యూలు వేస్ట్‌చేసిన ఆసీస్ మరో సమీక్షకు సాహసించలేదు. దాంతో ఊపిరితీసుకున్న పుజారా లయన్‌వేసిన మరుసటి ఓవర్‌లోనే ఎల్బీగా వెనుదిరిగాడు. మరోసారి అంపైర్ ఔట్ ఇవ్వకపోగా ఈసారి ఆసీస్ కాన్ఫిడెన్స్‌తో రివ్యూకువెళ్లి ఫలితం సాధించింది. రిప్లేలో బంతిముందుగ ఆప్యాడ్‌ను తాకిన తర్వాత బ్యాట్ తాకినట్లు తేలడంతో పుజారా వెనుదిరగక తప్పలేదు. దాంతో 100వ టెస్ట్‌లో డకౌట్‌గా వెనుదిరిగి 8వ బ్యాటర్గఆ పుజారా అప్రతిష్టను మూటగట్టుకున్నాడు.

## ఐపిఎల్ తర్వాత ధోనీ కెరీర్ ఔట్!

### ఆసీస్ మాజీ ఓపెనర్ మాథ్యూ హెడెన్



**ముంబయి:** భారత మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీ కెరీర్ ఐపిఎల్ 2023తో ముగుస్తుందని ఆసీస్ మాజీ ఓపెనర్ మాత్యూ హెడెన్ జోస్యం చెప్పాడు. మార్చి 31నుంచి ఐపిఎల్ 2023 సీజన్‌మ్యాచ్‌లు ప్రారంభం అవుతుంటే మే 28న టోర్నీ ఫైనల్‌జరుగుతుంది. ఈసారి పదిజట్లు టోర్నీల్లో పోటీపడుతున్నాయి. మూడేళ్ల సుదీర్ఘ విరామం తర్వాత చెన్నై జట్టు మళ్లీ చెన్నైలోని చెపాక్‌స్టేడియంలోమ్యాచ్ ఆడబోతోంది. ఈనేపథ్యంలో చేపాక్‌లోనే ధోనీ తన ఐపిఎల్ కెరీర్‌కి గుడ్‌బై చెప్పేస్తాడని మాథ్యూ హెడెన్ అంచనావేసాడు. గత ఏడాది అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్‌ప్రకటించిన ధోనీ ఐపిఎల్ 2022 సీజన్‌తో కెరీరహుగించాలని భావించాడు. రవీంద్ర జడేజాని కెప్టెన్‌గాకూడా ఎంపికచేసారు.

చెన్నై టీమ్ వరుస ఓటములతో ఒత్తిడికి గురైన జడేజా సీజన్‌మధ్యలోనే కెప్టెన్సీనుంచి తప్పుకున్నాడు. దాంతో ధోనీచేతికి మళ్లీ చెన్నై టీమ్ పగ్గాలు వెళ్లాయి. ఈఏడాది కూడా ధోనీనే కెప్టెన్‌గా చెన్నై టీమ్‌ని నడిపించబోతున్నాడు. 41 ఏళ్లధోనీ ఇంకెంతో కాలం క్రికెట్ ఆడలేడని హెడెన్ చెపుతూ ఏడాదిలోరెండునెలలపాటు జరిగే ఐపిఎల్‌లో మాత్రమే ఆడుతూ బ్యాటింగ్ టచ్‌లో ఉండటం కష్టమని తేల్చేసాడు. భారత మాజీ క్రికెటర్ సంజయ్ మంజ్రేకర్‌కూడా అంగీకరిస్తూ ఐపిఎల్ 2023లో ధోనీ బ్యాటర్గఆకంటే కెప్టెన్‌గామాత్రమే జట్టుకి ఉపయోగం అని చెప్పాడు. ఓవరాల్‌గా హెడెన్‌ధోనీ ఐపిఎల్‌కెరీర్ ఐపిఎల్ 2023సీజన్‌తోముగుస్తుందని చెప్పాడు. 2008నుంచి ఐపిఎల్‌లో ఆడుతున్న ధోనీ ఇప్పటివకూ 234 మ్యాచ్‌లు ఆడి 135.2 స్ట్రైక్‌రేట్‌తో 4978 పరుగులుచేసాడు. అలాగే కెప్టెన్‌గాచెన్నై టీమ్‌ని 2010, 2011, 2018, 2021లో ఐపిఎల్ విజేతగా నిలిపాడు. ధోనీ తర్వాత చెన్నై కెప్టెన్ ఎవరు అనే ప్రశ్నకు ఇప్పటివరకూ ఫ్రాంచైజీవద్ద సమాధానం కూడా లేదు. అయితే చెన్నై యంగ్ ఓపెనర్ రుతురాజ్‌గైక్వాడ్‌పేరుమాత్రం వినిపిస్తోంది.

## టర్కీ భూకంపంలో ఘనా ఫుట్‌బాలర్‌మృతి



**అంకారా:** ఫుట్‌బాల్ రంగంలో ఘోరవిషాదం నెలకొంది. టర్కీలో సంభవించిన భూకంపంలో శిథిలాలకింద చిక్కుకున్న ఘనా ఫుట్‌బాలర్ క్రిస్టియన్ అట్సూ 11 రోజులు మృత్యువుతోపోరాడి శనివారం కన్నుమూసాడు. క్రిస్టియన్ అట్సూ మృతిని ఘనా ఫుట్‌బాల్ అధికారికంగా ప్రకటించింది. అట్సూ మృతిని జీర్ణించుకోలేకపోతున్నామని మృత్యువుతోపోరాడి అలిసిపోయిన క్రిస్టియన్ అట్సూ ఇవాళ శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయాడు. ఆతని కుటుంబసభ్యులకు ప్రగాఢసానుభూతి అంటూ నానాసెక్కెర్‌ట్వీట్‌చేసారు. ప్రస్తుతం అట్సూ టర్కీస్ సూపర్‌క్లబ్ హాట్సే పోర్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. భూకంపంరావడంతో క్రిస్టియన్ అట్సూ సదరన్‌ప్రావిన్స్ ఆఫ్ హాటే ప్రాంతంలో శిథిలాల కింద చిక్కుకున్నాడు. ఈనెల ఏడో తేదీ రెస్క్యూటీమ్ వచ్చి అట్సూను శిథిలానుంచి బయటికి తీసి ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్సపొందిన అట్సూకు ఊపిరి తీసుకోడం కష్టంగామారి చనిపోయినట్లు వైద్యులు తెలిపారు. అటు చెల్సియా ఫుట్‌బాల్ క్లబ్‌కు కూడా గతంలోప్రాతినిధ్యం వహించాడు. న్యూక్యాసిల్‌కు ఐదేళ్లపాటు ఆడినక్రిస్టియన్ 2021లో సౌదీ అరేబియా క్లబ్‌కుప్రాతినిధ్యం వహించాడు. ఇటీవలే టర్కీస్ ఫుట్‌బాల్‌క్లబ్‌కు మారాడు. ఇక ఘనా తరపున 65 మ్యాచ్‌లు ఆడిన అట్సూ తొమ్మిదిగోల్స్‌చేసాడు.

# వాణిజ్యం

## ఐఫోన్ యూజర్లకు అలర్ట్: ప్రభుత్వ హెచ్చరిక



**ముంబై, ఫిబ్రవరి 18:** ఆపిల్ ఐఫోన్లు ప్రపంచంలో అత్యంత ఆదరణ పొందిన స్మార్ట్‌ఫోన్లు. చాలా మందికి ఇవంటే మోజు. డిజైన్, ఇతరత్రా ఫీచర్ల కోసం వీటిని ఇష్టపడతారు. ప్రపంచ వ్యాప్తంగా కోట్ల మంది వినియోగిస్తున్న తమ ఫోన్ల భద్రత విషయంలో ఆపిల్ సంస్థ ఎప్పటికప్పుడు నూతన ఐఒఎస్ వెర్షన్లను విడుదల చేస్తూనే ఉంటుంది. వాటిని వెంటనే అప్‌డేట్ చేసుకోవాలని యూజర్లకు సూచిస్తూ ఉంటుంది. అయితే కొంతమంది కొత్త వెర్షన్లను అప్‌డేట్ చేయకుండా పాత వెర్షన్లనే వినియోగిస్తుంటారు. అలాంటి వారిని భారత ప్రభుత్వం హెచ్చరించింది. పాత వెర్షన్లు సురక్షితం కాదని, హ్యాకర్లు సులువుగా వాటిని హ్యాక్ చేస్తున్నారని గుర్తించిన మీదట ప్రభుత్వం ఈ హెచ్చరిక జారీచేసింది. ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖకు అందించిన నివేదిక ప్రకారం ఐఒఎస్‌లో హ్యాంకింగ్‌కు అనేక ఆస్కారాలు ఉన్నాయి. యూజర్ల సున్నితమైన సమాచారం చోరీకి గురయ్యే ప్రమాదం ఉంది. 16.3.1, అంతకు ముందటి వెర్షన్లతో ఉన్న ఐఫోన్8 లేదా ఆ తర్వాత వచ్చినవి, ఐపాడ్ ప్రో అన్ని మోడళ్లు, ఐపాడ్ ఎయిర్‌థర్డ్ జనరేషన్, ఆ తర్వాతవి, ఐపాడ్ ఎయిర్ ఫిఫ్త్ జనరేషన్, ఆ తర్వాతివి, ఐపాడ్ మినీ ఫిఫ్త్ జనరేషన్, ఆ తర్వాత వాటిపై హ్యాకర్ల ప్రభావం ఉంటుందని పేర్కొంది. అలాగే శాంసంగ్ గెలాక్సీ వినియోగదారులకు కూడా భారత ప్రభుత్వం హెచ్చరికలు జారీచేసింది. శాంసంగ్ కూడా తమ యూజర్లకు ఎప్పటికప్పుడు కొత్తవెర్షన్లను సూచిస్తూనే ఉంటుంది. అయితే పాత వెర్షన్లకు అలవాటుపడిన వినియోగదారులు వాటిని అలాగే కొనసాగిస్తుంటారు. ఈ స్మార్ట్‌ఫోన్‌లలో వచ్చే శాంసంగ్ గెలాక్సీ స్టోర్ యాప్‌లో హ్యాకింగ్ ప్రమాద ఆస్కారాన్ని గుర్తించినట్లు సెర్ట్-ఇన్ పేర్కొంది. 4.5.49.8కి ముందటి శాంసంగ్ గెలాక్సీ స్టోర్ యాప్ వెర్షన్‌తో ఫోన్లను ఇది ప్రభావితం చేస్తుంది. అదేవిధంగా మైక్రోసాఫ్ట్ ఎడ్జ్ బ్రౌజర్‌లలోనూ ఇండియన్ కంప్యూటర్ ఎమర్జెన్సీ రెస్పాన్స్ టీమ్ హ్యాకింగ్ ప్రమాదాన్ని గుర్తించింది. 109.0.1518.78కి ముందున్న ఎడ్జ్ బ్రౌజర్ వెర్షన్ వినియోగదారులకు హెచ్చరిక జారీచేసింది. ఇది టార్గెటెడ్ సిస్టమ్‌లో డినైల్ ఆఫ్ సర్వీస్ ఆప్షన్లను కూడా మార్చగలిగే అవకాశాన్ని హ్యాకర్‌కు ఇస్తుంది.

## తగ్గుముఖం పట్టిన బంగారం, వెండి ధరలు



**ముంబై, ఫిబ్రవరి 18:** బులియన్ మార్కెట్లో గత కొన్ని రోజుల నుంచి పరుగులు పెడుతున్న బంగారం ధరలకు బ్రేక్ పడుతోంది. వరుసగా నాలుగో రోజు కూడా పసిడి ధరలు తగ్గాయి. శనివారం 22 క్యారెట్ల తులం గోల్డ్‌పై రూ.200 తగ్గగా, 24 క్యారెట్లు 10 గ్రాముల బంగారం ధర రూ.220 తగ్గింది. మారిన ధరలతో ప్రస్తుతం దేశంలోని బులియన్ మార్కెట్లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.52వేలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర రూ.56,510గా ఉంది. ఇక వెండి ధరలు కూడా బంగారం బాటలోనే పయనిస్తున్నాయి. శనివారం కిలో వెండిపై రూ.400 తగ్గడం విశేషం. ప్రస్తుతం బులియన్ మార్కెట్లో కిలో వెండి ధర రూ.68,600లుగా ఉంది. హైదరాబాద్‌లో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.56,510గా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.51,800లుగా ఉండగా, 24 క్యారెట్ల 10 గ్రాముల ధర 56,510 రూపాయలుగా ఉంది. ముంబైలో 22 క్యారెట్ల బంగారం ధర 51,800 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్లు 56,510 రూపాయలుగా ఉంది. బెంగళూరులో 22 క్యారెట్ల బంగారం ధర 51,850 రూపాయలుగా ఉండగా, 24 క్యారెట్ల బంగారం ధర 56,560 రూపాయలుగా ఉంది. హైదరాబాద్‌లో వెండి కిలో 71,200 రూపాయలుగా ఉంది. ఇక ఢిల్లీలో వెండి ధర రూ.68,600 రూపాయలుగా కొనసాగుతోంది.

## రూ.1.28 లక్షల కోట్లకు ఎలక్ట్రానిక్స్ తయారీ



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 18:** వచ్చే ఆర్థిక సంవత్సరంలో దేశీయ ఎలక్ట్రానిక్స్ తయారీ రూ.1.28లక్షల కోట్లను దాటుతుందని అంచనా వేస్తున్నట్లు కేంద్ర ఐటి శాఖ వెల్లడించింది. ఓ ఇంటర్వ్యూలో మాట్లాడిన ఆయన, ప్రభుత్వ ఎలక్ట్రానిక్స్ తయారీని విస్తరించే చర్యలు తీసుకుంటోంది. ఐటి హార్డ్‌వేర్, పరికరాల తయారీ కంపెనీల కోసం ఉత్పత్తి అనుసంధాన ప్రోత్సాహక పథకాన్ని అమలు చేయబోతోంది. దీని ద్వారా మొత్తం ఎలక్ట్రానిక్స్ తయారీ వచ్చే యేడాది నాటికి కనీసం రూ.1.28 లక్షల కోట్లను అందుకోగలదని, అలాగే 2023-24లో మొబైల్‌ఫోన్‌ల ఉత్పత్తి రూ.లక్ష కోట్లను అధిగమిస్తుందని ఆయన తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎలక్ట్రానిక్స్ విభాగంలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న మొబైల్ ఫోన్ ఉత్పత్తిపై ప్రభుత్వం దృష్టిసారించడం ద్వారా అనుకున్న లక్ష్యం చేరుకోగలమని వెల్లడించారు. కాగా ఎలక్ట్రానిక్ భాగాల తయారీ రంగం సెమీకండక్టర్లు కాకుండా ఇతర ఎలక్ట్రానిక్ భాగాలు, కీలక మాడ్యూళ్ల తయారీకి వచ్చే ఎనిమిదేళ్లకు రూ.80 వేల కోట్లు కేటాయించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించింది.

## తగ్గుతున్న విదేశీ కరెన్సీ ఖజానా



**ముంబై, ఫిబ్రవరి 18:** ఒక దేశం ఆర్థిక స్థిరత్వానికి వారి దగ్గరున్న విదేశీ మారక ద్రవ్య నిల్వలే కొలమానాలుగా భావించవచ్చు. పొరుగునున్న శ్రీలంక, పాకిస్థాన్‌లో ఇవి అడుగంటటడం కారణంగానే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. విదేశాల నుంచి దిగుమతులు చేసుకోలేక సతమతమవుతున్నాయి. ఇప్పుడు భారత్‌లోని ఈ విదేశీ నిల్వలు దాదాపు యేడాది కనిష్టానికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఫిబ్రవరి 10 నాటికి భారత విదేశీ మారక నిల్వలు 8.3 శాతం మేర పడిపోయినట్లు రిజర్వ్‌బ్యాంకు ఆఫ్ ఇండియా తెలిపింది. 8.31 బిలియన్ డాలర్లు తగ్గి, ప్రస్తుతానికి 566.94 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్య నిల్వలు అందుబాటులో ఉన్నట్లు ప్రకటించింది. గత 11 నెలల్లో ఇదే అతిపెద్ద వారాంతపు క్షీణత కావడం కలవరపెడుతోంది. అంతకుముందు వారం ఫిబ్రవరి 3 నాటికి విదేశీ నిల్వలు 1.49 బిలియన్ డాలర్లు తగ్గి 575.27కు చేరాయి. అక్టోబరు 2021లో 645 బిలియన్ డాలర్లతో ఆల్‌టైం గరిష్టస్థాయికి వెళ్లాయి. అనంతరం ప్రపంచ పరిణామాల్లో ఏర్పడిన ఒత్తిళ్ల మధ్య రూపాయి విలువలో క్షీణత నమోదవుతూ వస్తోంది. దానిని రక్షించడానికి కేంద్ర బ్యాంకు చేస్తోన్న ప్రయత్నాలవల్ల ఈ తగ్గుదల ఏర్పడినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. భారత విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా 7.11 బిలియన్ డాలర్లు తగ్గి 500.59 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. బంగారం నిల్వల్లో కూడా 919 మిలియన్‌డాలర్ల మేర తగ్గుదల నమోదైంది. తద్వారా దాని విలువ 42.86 బిలియన్ డాలర్లకు చేరుకుంది. వరుసగా నాల్గవ వారం కూడా రూపాయి విలువ క్షీణించింది. అయితే నాన్-డెలివరబుల్ ఫార్వర్డ్ మార్కెట్‌లో ఆర్‌బిఐ జోక్యంతో కీలక దిగువ స్థాయికి బలహీనపడ లేదు. కానీ ఆసియాలోని ఇతర కరెన్సీలతో పోలిస్తే రూపాయి నష్టం తక్కువగానే ఉంది. దేశీయ విదేశీ నిల్వల పరిమాణం సౌకర్యవంతంగా ఉందని రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా గవర్నర్ ఇటీవల ప్రకటించారు. గతేడాది అక్టోబరు 21 నాటికి 524 బిలియన్ డాలర్ల విదేశీమారక ద్రవ్యం ఉండగా, జనవరి 13 నాటికి 572 బిలియన్ డాలర్లకు పెరిగినట్లు వెల్లడించారు. భారత రుణాలు కూడా అంతర్జాతీయ ప్రమాణాల కంటే తక్కువే ఉన్నట్లు చెప్పారు. మూలధన ప్రవాహాలను నియంత్రించడానికి, దేశీయ కరెన్సీని అంతర్జాతీయ స్థాయిలో ప్రమోట్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

## రెండు దశాబ్దాల బ్రాండ్లను విక్రయించిన హెచ్‌యుఎల్!



**ముంబై, ఫిబ్రవరి 18:** హిందుస్థాన్ యూనిలీవర్ లిమిటెడ్ దశాబ్దాల నాటి రెండు బ్రాండ్‌లు 'అన్నపూర్ణ' 'కెప్టెన్ కుక్'లను ఉపసంహారించుకోవాలని తీసుకున్న నిర్ణయించింది. అయితే ఈ నిర్ణయం దలాల్ స్ట్రీట్‌కు స్టాక్‌పై ఎలాంటి ప్రభావం చూపే అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే ఇది నాన్-కోర్ కేటగిరీల నుంచి నిష్క్రమించడానికి కంపెనీ వ్యూహానికి అనుగుణంగా ఉందన్నారు. ఎఫ్ఎంసిజి సింగపూర్‌కు చెందిన రీయాక్టివేట్ బ్రాండ్స్ ఇంటర్నేషనల్‌కు రెండు బ్రాండ్‌లను అన్నపూర్ణ అట్టా, కెప్టెన్ కుక్ ఉప్పు బ్రాండ్లను రూ.60.4 కోట్లకు విక్రయించడానికి ఒప్పందం కుదుర్చుకుంది. 'డ్రెసింగ్స్, స్క్రాచ్ కుకింగ్, సూప్‌ల ప్యాకేజ్డ్ ఫుడ్స్ బిజినెస్‌లో దాని వృద్ధి ఎజెండాను కొనసాగిస్తూనే, నాన్-కోర్ కేటగిరీల నుంచి నిష్క్రమించడాలనే ఉద్దేశంతో హెచ్‌యుఎల్ ఈ నిర్ణయం తీసుకుందని కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. రెండు దశాబ్దాల కంటే పాతది అయినప్పటికీ, 2022లో బ్రాండ్‌ల టర్నోవర్ రూ.127కోట్లు మాత్రమే. ఈబ్రాండ్ల ఆదాయం హెచ్‌యుఎల్ మొత్తం టర్నోవర్‌లో ఒకశాతం కంటే తక్కువగా ఉన్నాయి. ఈ ఒప్పందం 90 రోజులలోపు ముగియనుంది. ట్రేడ్‌మార్క్‌లు, కాపీరైట్‌లు, ఇతర మేధోపరమైన ఆస్తుల విక్రయం ఈ ఒప్పందంలో పూర్తి చేయాల్సి ఉంటుంది. సింగపూర్ కంపెనీకి అనుబంధంగా ఉన్న ఉమా గ్లోబల్ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఉమా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లకు ఈ రెండు బ్రాండ్‌లు మళ్లిస్తారు. రెండు దశాబ్దాల క్రితం హెచ్‌యుఎల్ యొక్క 'కెప్టెన్ కుక్' ఉప్పు బ్రాండ్ నేరుగా టాటా సాల్ట్‌తో పోటీపడింది. కానీ టాటా సాల్ట్ అప్పటికి వ్యవస్థీకృత ఉప్పు మార్కెట్‌లో తన స్థానాన్ని బలోపేతం చేసుకుంది. డిసెంబర్ త్రైమాసికంలో టాటా కన్స్యూమర్స్ సాల్ట్ సెగ్మెంట్ ధర తగ్గింపులు ఉన్నప్పటికీ ఆదాయంలో రెండంకెల వృద్ధిని నమోదు చేసింది. కంపెనీ మరింత మార్కెట్ వాటాను పొందింది. ఉప్పులాగే గోధుమ పిండి విభాగంలో కూడా పోటీ దూకుడుగా మారింది.

## యేడాదిలోగా 2,500 ఈవీ ఛార్జింగ్ స్టేషన్‌లు: ఏథర్ ఎనర్జీ!



**బెంగళూరు, ఫిబ్రవరి 18:** ప్రముఖ ఎలక్ట్రిక్ వాహన తయారీ సంస్థ ఏథర్ ఎనర్జీ దేశ వ్యాప్తంగా భారీ సంఖ్యలో మౌలికసదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. వినియోగదారులకు మరిన్ని సేవలందించేందుకు ఈ యేడాది చివరి నాటికి మొత్తం 2,500 ఛార్జింగ్ స్టేషన్లను ఇన్‌స్టాల్ చేయాలని భావిస్తున్నట్లు తెలిపింది. ప్రస్తుతానికి దేశంలోని 80 నగరాల్లో కంపెనీకి వెయ్యికిపైగా ఫాస్ట్ ఛార్జింగ్ స్టేషన్లు ఉన్నాయి. ఇప్పటి వరకు దేశంలో ద్విచక్ర ఈవీల కోసం అతిపెద్ద ఫాస్ట్ ఛార్జింగ్ నెట్‌వర్క్‌ను కలిగి ఉన్నామని, ముఖ్యంగా టైర్2, టైర్3 నగరాల్లో 60 శాతం ఛార్జింగ్ స్టేషన్లు ఇన్‌స్టాల్ చేశామని కంపెనీ వెల్లడించింది. ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం పెరిగేందుకు ఛార్జింగ్ సదుపాయాలను పెంచడం ఎంతో కీలకం. దేశీయంగా పటిష్టమైన ఈవీ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడంపై తాము దృష్టిసారించాం. ఇప్పటికే అతిపెద్ద పబ్లిక్ ఫాస్ట్ ఛార్జింగ్ నెట్‌వర్క్ కోసం భారీగా పెట్టుబడులు పెట్టామని ఏథర్ ఎనర్జీ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ తెలిపారు. కంపెనీ ఛార్జింగ్ సౌకర్యాలను మరింత వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రజలకు అందుబాటులోనే ఛార్జింగ్ సదుపాయాలు లభించేలా అపార్ట్‌మెంట్, ఆఫీస్, టెక్ పార్క్ ఉండే ప్రాంతాల్లో వీటి ఏర్పాటు ఉంటుందని అన్నారు. కాగా దిగ్గజ ఈవీ సంస్థ హీరోమోటోకార్ప్ మద్దతున్న ఏథర్ ఎనర్జీ గత నెలలో 12,419 యూనిట్లను డెలివరీ చేసింది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.